ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఇరవయ్యవ రోజు)
గురువారం, 16 మార్చి, 1989.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది.)
(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

గుంటూరులో క్రిమిసంహారకములు తయారుచేయు కంపెనీలు

181—

*9982-సర్వశ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్), ఎ. ధర్మారావు (దుగ్గిరాల), కె. వీరయ్య (వేమూరు) :— వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లాలో క్రిమిసంహారకములను తయారుచేయు కంపెనీలు ఎన్ని ఉన్నాయి;

(ఆ) ఈ కంపెనీలపై ఏమైనా దాడులు జరిపి నకిలీ క్రిమిసంహారకములను స్వాధీనం చేసుకున్నారా;

(ఇ) ఆ నకిలీ క్రిమిసంహారకముల విశ్లేషణను చేశారా;

(ఈ) అటులైచో, తప్పు చేసిన కంపెనీలపై తీసికొన్న చర్య ఏమి?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ బి. వీరారెడ్డి) :— (అ) గుంటూరు జిల్లాలో క్రిమిసంహారకాలు తయారుచేసే కంపెనీలు 34 ఉన్నాయి.

(ఆ) అవునండీ. ఈ కంపెనీలపై వ్యవసాయశాఖ సిబ్బంది, నిషా అమలు శాఖ సిబ్బంది కూడా పెక్కుదాడులు జరిపి, నాసిరకం క్రిమి సంహారకాలను స్వాధీనం చేసుకున్నారు.

(ఇ) అవునండీ. గుంటూరు జిల్లాలోని తయారీ యూనిట్ల నుంచి పై సిబ్బంది అనేక మచ్చులను సేకరించారు. వాటిని విశ్లేషణ చేయగా కొన్ని మచ్చులు నాసిరకంగా ఉన్నట్లు కనుగొన్నారు.

(ఈ) తప్పు చేసిన కంపెనీల లైసెన్సులను సస్పెండు చేయడం లేదా రద్దు చేయడం గురించి చర్య తీసుకోవడం జరిగింది. కొన్ని కేసులలో తప్పు చేసిన వర్తకులపై అభియోగం దాఖలు చేయడమయింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— నిఘా అమలు శాఖ సిబ్బంది పెక్కు దాడులు జరిపి, కొన్ని కంపెనీలు ఫాల్స్ పెస్టిసైడ్స్ తయారు చేస్తున్నట్లు కనుగొన్నారని మంత్రిగారు చెప్పారు. ఎంతమందిని ప్రాసిక్యూట్ చేశారు? ఎంత మంది కన్విక్ట్ అయ్యారు? ఎంతమంది అక్విటల్ అయ్యారు? కేవలం లైసెన్సులను రద్దు చేసినంత మాత్రాన అది పనిష్‌మెంట్ కాదు. ఒకసారి లైసెన్సు రద్దుచేస్తే అదే కుటుంబములో యింకొకరి పేరు మీద లైసెన్సులు తీసుకొంటారు. కనుక లైసెన్సు రద్దు చేయడం అనేది పనిష్‌మెంట్ కాదు. ఇది పూర్తిగా అరికట్టడానికి కొత్తగా ఏమి చర్యలు తీసుకొంటారు?

శ్రీ బి. వీరారెడ్డి :— 1987-88లో శిక్ష పడినవారు ఇద్దరు, 1988-89 లో ఒకరికి శిక్ష పడింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇంతవరకు ఎంత మందిని ప్రాసిక్యూట్ చేశారు? ఎందరు కన్విక్ట్ అయ్యారు? ఎందరు అక్విటల్ అయ్యారు?

శ్రీ బి. వీరారెడ్డి :— ఎనిమిది కంపెనీల లైసెన్సులను రద్దు చేశారు. 5 కంపెనీల లైసెన్సులను పూర్తిగా రద్దు చేశారు. దాదాపు 1987-88లో ఇద్దరికి శిక్షలు పడ్డాయి. 1988-89లో ఒకరికి శిక్ష పడింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— పట్టుబడిన వారి సంఖ్య చాలా ఎక్కువగా చెప్పారు. ముఖ్యంగా ఎందరిని ప్రాసిక్యూట్ చేశారు? 1986-87లో ముఖ్యంగా ఏ సంవత్సరం అయితే ప్రత్తి పంట దెబ్బతిన్నదో ఆ సంవత్సరము ఎంతమందిని ప్రాసిక్యూట్ చేశారు? చేస్తే, ఎంతమంది కన్విక్ట్ అయ్యారు? ఎంతమంది అక్విటల్ అయ్యారు? 1986-87, 1987-88కి సంబంధించి చెప్పండి.

శ్రీ బి. వీరారెడ్డి :— 1987-88లో 8 కంపెనీలపై చర్యలు తీసుకొన్నారు. అందులో తాత్కాలికంగా రద్దు చేసినవి కొన్ని వున్నాయి. 5 కంపెనీల లైసెన్సులు పూర్తిగా రద్దు చేయబడినవి. 1987-88లో ఇద్దరికి శిక్షలు, 1988-89లో ఒకరికి శిక్ష పడినది.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— ఎంతమందిపై కేసులు పెట్టారు?

శ్రీ బి. వీరారెడ్డి :— 13 మందిని ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. 1987-88, 1988-89లో ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. 1987-88లో ఇద్దరిని, 1988-89లో ఒకరిని శిక్షించడం జరిగింది.

డా॥ కె. వీరయ్య :— గుంటూరు పట్టణంలో పెద్ద కేంద్రాలుగా పెట్టుకొని నకిలీ మందులు తయారు చేస్తున్నారు. ఇది మీ దృష్టికి వచ్చిందా? ఇక్కడ నుండి ఇతర దేశాల వారికి సరఫరా చేస్తున్న మాట వాస్తవమేనా? తెనాలి పట్టణంలో గత రెండు సంవత్సరాలలో ఎన్ని షాపులపై దాడి చేశారు? క్రిమినల్ చర్యలు ఎందుకు తీసుకోలేదు? నకిలీ మందులు తయారుచేసే షాపు ఓనర్స్ రౌడీలను పెట్టుకొని, పౌరులెవరయినా సాక్ష్యము ఇవ్వడానికి వస్తే, వారిపై దాడిచేసి, వాళ్లను భయభ్రాంతులను చేయుచున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ బి. వీరారెడ్డి :— 1987-88లో 1890, 1988-89లో 1240 నమూనాలు తీసుకొని, దాడులు చేశారు.

శ్రీ ఎ. ధర్మారావు :— గత రెండు సంవత్సరాల క్రిందట ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకోడానికి. పురుగు మందులలో కల్తీ కలపడం రైతులను మోసం చేయడం ప్రధాన కారణం. సమస్య అంత సీరియస్‌గా వున్నప్పుడు, ఆ విషయం గురించి ఈ శాసనసభలోనే చర్చకు వచ్చింది. దాడులు చేయడం ఎలా వుందంటే అది ఎ. సి. బి. దాడుల్లాగా తయారైంది. చిత్తశుద్ధి లేకుండా, సిన్సియారిటీ లేకుండా, దాడులు చేయడం, వారి దగ్గర ఏదో తీసుకోవడం, వాళ్లను వదలి పెట్టడం, నామినల్‌గా కేసులు పెట్టి, తరువాత డ్రాప్ చేయడం, ఈ రకంగా విచ్చలవిడిగా సాగిస్తూనే వున్నారు. ఎడల్టరేటెడ్ మందులు, సబ్ స్టాండర్డ్ మందులు తయారు చేయడం దీనికి ప్రభుత్వ యంత్రాంగములో 'మెతక' వుండనేది కనిపిస్తున్నది. లేకపోతే 4 సంవత్సరాల నుండి వరుసగా సాగడానికి వీలులేదు. ప్రజలలో ఈ రకమైన అభిప్రాయం వుంది. కట్టుదిట్టము చేయడానికి యంత్రాంగంలో మార్పులు చేస్తారా?

ముఖ్యమంత్రి (శ్రీ యన్. టి. రామారావు) :— ఇపుడు యంత్రాంగం విషయంలో మార్పులు చేసుబట్టి, ఈనాడు ఉధృతంగా, కల్తీ మందులు తయారు చేయువారిపై కేసులు పెట్టడం ఇదివరకెప్పుడూ ఈ విధంగా చర్యలు తీసుకోలేదని, సవినయంగా మనవి చేస్తున్నాను. గుంటూరులో పెద్ద పెద్ద వారంతా ఇంతవరకు ఏదో రకంగా వారి పరపతి ఉపయోగించుకుంటూ, లేదా డబ్బుతో అన్ని విషయాలను సమర్థించుకుంటూ, ఈ పేద రైతులను ఇబ్బంది పెట్టడం అందరికీ తెలిసిన విషయమే. తెలుగుదేశం ప్రభుత్వము వచ్చింది కేవలం సమర్థించడానికి కాదు. ఎవరయితే తప్పు చేస్తున్నారో, నేరం చేస్తున్నారో, అక్రమమైన విధానాల్లో సంచరిస్తున్నారో, వారందరికి, తగిన విధంగా ప్రజాస్వామ్య విషయాలను తెలియజేయడానికి, ప్రభుత్వమనేది వుందని గుర్తు చేయడానికే. గుంటూరు జిల్లాకు సంబంధించి, 21 కంపెనీలు వున్నాయి. అందులో 13 కంపెనీల విషయంలో వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. అదే విధంగా 13 లైసెన్సులు రద్దు చేయడం ఒక చరిత్ర. 112 మందిని మొత్తంగా ప్రాసిక్యూట్ చేయగా, అందులో

100 మంది 1987-88లో 12 మంది, 1988-89లో ప్రాసిక్యూట్ చేయడం జరిగింది. ఈనాడు అక్రమము జరుగుతున్నప్పుడు, పేదవారు మోసగించ బడుతున్నప్పుడు, కేవలం వచ్చే సబ్సిడీనంతా వాళ్లే మెక్కుతున్నప్పుడు, వారిపైన పూర్తిగా చర్యలు తీసుకోడానికి ఈ విధమైన కొత్త మార్పులు ఈ ప్రభుత్వము తీసుకొచ్చింది, అమలుపరచగలుగుతున్నదని, సవినయంగా మనవి చేస్తున్నాను.

ఉ. 8-40 శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా! ఎడల్ట్రేషన్ అనేది గత నాలుగు సంవత్సరాల నుండి తప్ప అంతకు పూర్వం లేదు. ముఖ్యమంత్రి పూర్వ చరిత్ర చెబుతున్నారు. పూర్వం ఎడల్ట్రేషన్ లేదు. 4 సంవత్సరాల నుండి వచ్చింది. ఇంతవరకు అరికట్టలేదు. ఇకనైనా అరికడతారా?

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— అధ్యక్షా! క్రిమిసంహారక మందులను తయారుచేసే కంపెనీలు 21 అన్నారు. అవి లైసెన్సు యిచ్చిన కంపెనీలు అయివుంటాయి. లైసెన్సు లేకుండా ఇటువంటి మందులను తయారు చేయడానికి ఏర్పడిన కంపెనీలు వున్నాయని 1985-86లో అనేక ఫిర్యాదులు వచ్చిన మాట నిజమేనా? 8వ శాసనసభ సమావేశమైన తరువాత 4వ సారి సభలో చర్చకు వస్తున్నమాట నిజమా? ప్రత్యేకమైన చర్చలను సభలో జరుపుతామని తాము అనుమతి యిచ్చిన తరువాత, చర్చకు సమయం నిర్ణయించిన తరువాత గత సంవత్సరం బడ్జెట్ సమావేశంలో అది అనేక హడావిడులవల్ల వాయిదా పడిన మాట వాస్తవమా? గత 4 సంవత్సరాల కాలంలో పట్టుపడిన కేసులు ఎన్ని? ఈ కేసులలో ఋజువు అయిన కేసులు మూడేనా? దాడులు ఎన్ని దఫాలు చేశామని ఈ సభలో ఎన్నిసార్లు సమాధానాలు చెప్పారు. ఇది వరకు సమాధానం చెప్పిన దానికి, తాజాగా చెబుతున్న దానికి తేడా ఏమైనా ఉందా? నేను మనవి చేసేది ఏమంటే దొంగ మందులను తయారు చేయడానికి ఏర్పడిన దొంగ కంపెనీలను యింత కాలం ఎందుకు కనిపెట్టలేకుండా వున్నారు. కనిపెట్టలేకపోతే, ఇదివరకే వున్నాయని చెప్పిన వాటిని మూసివేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? మీ మెతకతనం వల్ల కదా కొనసాగుతున్నది?

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా! గౌరవనీయులైన సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఇది దురదృష్టం. కేవలం 47 సంవత్సరాల క్రితం మనకు స్వాతంత్ర్యం వచ్చిందే కాని అక్రమం, అవినీతి, దోపిడి విధానం మన సంస్కృతిగా, వారసత్వంగా మిగిలిపోయినటువంటి పద్ధతి మీకు మనవి చేస్తున్నాను. ప్రతి ఒక్కరికి ఒక్కొక్క నిఘా విభాగం పెట్టడం కష్టం. ఈ ప్రభుత్వం పేద ప్రజానీకానికి అంకితం అయింది కనుకనే ఈనాడు ఎసెన్షియల్ కమోడిటీస్ క్రింద ఎరువులను తీసుకురావడం జరిగింది. కొబట్టి ఈనాడు ఎంతో మంది పెద్దలు, పెద్ద మనుషులు కేవలం దగాకోరు విధానాలను క్యాష్ చేసుకుంటున్నారు. అటువంటి వాటిని అరికట్టడం జరుగుతున్నది. ఎవరికి వారే గౌరవనీయులైన సభ్యులు. ప్రజాస్వామ్య రక్షణకు ప్రజా ప్రతినిధులు

పూనుకోవాలి. మీ పరిధిలో జరిగినటువంటివి, వివరాలు నాకు అందిస్తే పూర్తిగా నిఘా విభాగం ద్వారా వారి అంతు చూడడం జరుగుతుందని సవినయముగా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా! ఇంతవరకు అందించిన వాటి విషయం ఏమి అయిందని అడుగుతున్నాను వ్యవసాయ మంత్రులు వెళ్లిపోయారు కానీ మా ప్రశ్నలకు జవాబులు మాత్రం రావడం లేదు.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా! దయచేసి ఏవయినా వుంటే నాకు పర్సనల్‌గా యివ్వమనండి, నేను పర్సనల్‌గా చూస్తాను. I am the humble servent of the people. Please give it to me personally. I will look to it.

శ్రీ పి. వెంకటపతి :— ఇటువంటి జవాబులవల్ల ప్రయోజనం ఏమీ లేదు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గద్వాల్) :— అధ్యక్షా! ఈ యొక్క డూప్లికేట్ మ్యాన్యుఫాక్చరర్స్, స్పూరియస్ మ్యాన్యుఫాక్చరర్స్ ఎవరెవరయితే వున్నారో, వారిలో ఎంతమంది మీద కేసులు పెట్టబడ్డాయి. స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. శాండజ్, ర్యాలీస్, ఐయిమల్. బేయర్, పిసమైడ్ ఎట్‌సెట్‌రా ఏవయితే రెప్యూటెడ్ కంపెనీస్ వున్నాయో, ఈ కంపెనీల పేర్లతో కూడా డూప్లికేట్ చేసినమాట వాస్తవమా? ఈ కంపెనీల విషయంలో ఎవరెవరు కంపెనీలు పెట్టుకున్నారు. The department has already started issuing fresh licences even to those dealers whose licences were already cancelled. ఆ విధంగా ఎంత మందికి యిచ్చారు? ఈనాడు గుంటూరు జిల్లాలో భాస్కర అగ్రో కెమికల్ యిండస్ట్రీస్, నాగార్జునసాగర్ అగ్రో అండ్ స్టీల్ కార్పొరేషన్, మెస్సర్స్ కిసాన్ యిన్‌సెక్టిసైడ్స్. Those companies, whatever they were producing were they found to be misbranded or not? If so, what action was taken?

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా! ఏదైనా సరే దృష్టికి వచ్చినప్పుడు వారి మీద చర్య తీసుకోవడం జరుగుతోంది. కాబట్టి ఈనాడు 13 మంది మీద చర్య తీసుకోవడం జరిగింది. గౌరవనీయులైన సభ్యులు రిపోర్టు యివ్వబట్టి ప్రభుత్వం తరపునవారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనాడు గౌరవనీయులైన సభ్యులు అడిగిన ప్రశ్నలో లాంచ్డ్ యిన్ ది కోర్ట్ అండ్ ప్రాసిక్యూటెడ్ 112, కన్‌విక్టెడ్ 3, యాక్విటెడ్ 8, పెండింగ్ యిన్ ది కోర్ట్ 101, ఈ వివరాలను తమ ద్వారా గౌరవనీయులైన సభ్యులకు అందజేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— స్పూరియస్, డూప్లికేట్ మ్యానుఫాక్చరర్స్ ఎవరయితే వున్నారో, ఆ కంపెనీలు ఎన్నింటి మీద కేసులు రిజిష్టర్ చేశారు? మిస్‌బ్రాండ్ చేసిన కంపెనీల పేర్లను స్పెసిఫిక్‌గా చెప్పాను. గుంటూరులో వున్న ఈ యొక్క మూడు కంపెనీల మీద కేసులు

వున్నమాట వాస్తవమా? వీరి మీద ఏమి చర్య తీసుకున్నారు? ఫ్రెష్ లైసెన్సులు క్యాన్సిల్ అయిన వారికి మరలా ఎంతమందికి లైసెన్సులు యిచ్చారు?

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా! అంతకంటే వివరంగా నేను చెప్పాను తమద్వారా గుంటూరు జిల్లాలో జయలక్ష్మి ఆగ్రో కెమికల్స్, నాగార్జున ఆగ్రో మరియు స్టీల్ కార్పొరేషన్, తాడేపల్లి ప్రాన్‌టెక్స్ యిండస్ట్రీస్, వెంకటేశ్వర యిండస్ట్రీస్, విజయలక్ష్మి ఫెర్టిలైజర్స్, జైసింగ్ ఆగ్రో కెమికల్స్, నాగార్జున ఎంటర్‌ప్రైజెస్, మధుమలై ఆగ్రో కెమికల్స్, విజయలక్ష్మి పల్వరైజింగ్స్, బెస్టోకం ఇండస్ట్రీస్, సీను ఆగ్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, సీతారామ పల్వరైజింగ్ మిల్స్, శ్రీదేవి పల్వరైజింగ్ మిల్స్, గోల్డెన్ ఆగ్రో కెమికల్స్, భాస్కర ఆగ్రో కెమికల్స్ యస్. వి. యస్. ఆగ్రో కెమికల్స్, శ్రీరామ ఆగ్రో కెమికల్స్, రామకృష్ణ ఫెర్టిలైజర్స్, ఫార్మర్స్ పెస్ట్ కంట్రోల్ ప్రైవేట్ లిమిటెడ్, సైంటిఫిక్ యిన్‌సెక్టిసైడ్స్ మరియు మంగళగిరి కంపెనీ ఇఐడి ప్యారి యిండియా లిమిటెడ్, తాడేపల్లి. ఇవి మొత్తం 21 కంపెనీలు అధ్యక్షా. వాటిలో శ్రీ వెంకటేశ్వర ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీస్, జయలక్ష్మి ఆగ్రో కెమికల్స్, వెంకటేశ్వర పల్వరైజర్స్, చైతన్య పల్వరైజర్స్, భవాని పల్వరైజర్స్, రాజేశ్వరి పల్వరైజర్స్, విజయ్ యిండస్ట్రీస్, సశ్య రక్షణ ఇండస్ట్రీస్, రామకృష్ణ ప్రసాద్ పెస్టిసైడ్స్, పద్మజ యిన్‌సెక్టిసైడ్స్, సెవెన్ హిల్స్ కెమికల్స్, మహాత్మా పెస్టిసైడ్స్ మరియు యిన్‌సెక్టిసైడ్స్, శ్రీనివాస ప్లాంట్ ప్రొడక్ట్ యిండస్ట్రీస్, కర్లపాలెం, వీరు మొత్తం 13 మందిని సస్పెండ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— సస్పెండు చేసిన వారిలో తిరిగి ఎవరికైనా ఫ్రెష్‌గా లైసెన్సులు యిచ్చారా?

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా! ఇప్పుడు ప్రత్యేకంగా ఏదీ లేదండి. కోర్టు స్టే తెచ్చుకుంటేనే యిచ్చాము. మా తరఫున, ప్రభుత్వం తరఫున యివ్వలేదు.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-1) :— గత 4 సంవత్సరాలుగా శాసన సభలో ఈ విషయాలు అడుగుతున్నాము. గుంటూరు టౌనును కేంద్రంగా తీసుకుని కల్తీ పురుగు మందులను తయారు చేయడం, దాని విషయం హౌస్‌లో స్పెసిఫిక్‌గా కంప్లయింట్స్ చేయడం జరిగింది. గత శాసనసభా సమావేశంలో స్పెసిఫిక్‌గా పెట్టిన కేసులను గురించి చెప్పడం, ఇక్కడి నుండి అధికారులను పంపించడం, పట్టుకోవడం రుజువుకూడా కావడం జరిగింది. ఇది పెద్ద రాకెట్ లాగా జరుగుతున్నది. రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆత్మహత్యలకు దారితీసే పరిస్థితులు వచ్చాయి. ప్రజలు పట్టించిన కేసులలో కూడా, పోలీసులు కేసులను నమోదు చేయడం జరిగింది. గుంటూరు లాలాపేట పోలీసు స్టేషనులో ప్రజలు పట్టుకుని పోలీసులకు అప్పచెబితే వాళ్లను అగ్రికల్చరల్ అధికారులు

1988లో వదిలి పెట్టిన విషయం వాస్తవమా? అలాంటి 3 పోలీసు కేసులు లాలాపేట పోలీసు స్టేషన్‌లో యిప్పటికీ నమోదు అయి వున్నాయి. వారి మీద ఏమి చర్య తీసుకున్నారు? ఎందుకని ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారు.

శ్రీ యన్. టి. రామారావు :— దయచేసి స్పెసిఫిక్‌గా యివ్వమనండి. యాక్షన్ తీసుకుంటాము.... So powerfully it has been done.

Sri Mohd. Jani :— Sir, there have been three cases in Lalapet Police Station.

Sri N. T. Rama Rao :—If the Hon'ble Member says there were three cases, please give me the details.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-2) :— గుంటూరు జిల్లాలో వున్నటువంటి పెస్టిసైడ్స్ హోల్‌సేల్ మాన్యుఫ్యాక్చరర్స్ విషయం మాట్లాడాము. రిటైలర్స్ విషయంలో కూడా స్టాండర్డ్ కంపెనీస్ అయిన సీబా గాయగీ, మొదలైన వారి మందులకు డూప్లికేట్ తయారు చేసి అమ్మడం జరుగుతున్నది. వీటి మీద కూడా చర్య తీసుకోవాలి. వీరిని పట్టుకోవడంలో క్వాలిటీ కంట్రోల్ యిన్‌స్పెక్టర్ ముఖ్యుడు. క్వాలిటీ కంట్రోలు యిన్‌స్పెక్టర్ ఒక వ్యాపారం లాగా ప్రతి షాపు దగ్గర, ప్రతి ఫ్యాక్టరీ దగ్గర డబ్బు వసూలు చేస్తున్నాడు. క్వాలిటీ వుండడం లేదు. ల్యాబరేటరీలలో కూడా మ్యానిపులేషన్ జరుగుతున్నది. శాంపుల్ యిక్కడికి పంపిన తరువాత, ఇక్కడున్న చీఫ్ ఆఫీసర్‌కు డబ్బు యిచ్చి శాంపుల్స్‌ను మార్చడం జరుగుతున్నది. క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థలో సమగ్రమైన మార్పులు తీసుకురానట్లయితే, ఎగ్రికల్చరల్ డిపార్ట్‌మెంటుకు చెడ్డ పేరు వస్తుంది. దయచేసి చర్యలు తీసుకుంటారా?

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా! దీని విషయంలో మనవి చేస్తున్నాను. ఇప్పుడు ప్రత్యేకంగా ఆగ్రో యిండస్ట్రీస్ ద్వారా, కోఆపరేటివ్స్ ద్వారా ఎక్కువగా ఎరువుల పంపకం జరుగుతోంది. ఈ యొక్క సూత్రధారులు, నాటకధారులు వ్యవహరించడం వల్లనే దేశానికి ఈ దౌర్భాగ్యం పట్టింది కాబట్టి మనం చర్యలు తీసుకోవాలి కాబట్టి పూర్తిగా ప్రభుత్వం అంకితమైన భావంతో కృషి చేస్తున్నదని మనవి చేస్తున్నాను. ఇదివరకు 35 మంది క్వాలిటీ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్లు వుండే వారు. ఇప్పుడు 1052 మందికి ప్రత్యేకమైన యిన్‌స్పెక్షన్ అధికారాలు కూడా యిచ్చాము. ఇంకా ఏవైనా వారికి తెలిసిన వివరాలను గౌరవనీయులైన సభ్యులు యిచ్చి, ప్రభుత్వంతో సహకరించ వలసిందిగా కోరుతున్నాను. వాటి విషయంలో తగిన విచారణ జరిపించడం, చర్య తీసుకోవడం కూడా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) :— ఈ కల్తీ క్రిమి సంహారక ఉ. 8-50
మందులకు సంబంధించిన కేసులలో ప్రభుత్వ యంత్రాంగం లోపం వల్ల జరుగుతున్నట్లు ఇంతకుముందు అగ్రికల్చర్ పద్దుపై ప్రభుత్వం యిచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. వేలలో శాంపుల్స్ తీయడం అందులో 100, 150 కేసులలో రుజువు అయినవి అనడము తరువాత ప్రాసిక్యూషన్ 50 25 మంది పెట్టడం అందులో కన్విక్షన్ 4, 3 అని చెప్పడం జరుగుతున్నది.

కాబట్టి యిందులో ప్రభుత్వ యంత్రాంగం లోపం ఉంది. ఈ లోపంవల్ల ప్రత్తి, మిర్చి యిటువంటి పంటలు వేసినపుడు పురుగుల మందులు కల్తీలవల్ల పురుగులు చావక రైతులు బాధలకు లోనై ఆత్మహత్యలు చేసుకున్నారు కాబట్టి ఈ ప్రభుత్వ యంత్రాంగాన్ని సరిదిద్దుతారా?

శ్రీ యన్. టి. రామారావు :— లోపాలు సవరించడానికి కృషి జరుగు తున్నది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— స్పూరియస్ మెడిషన్స్ అమ్ముతున్న కంపెనీలకు లైసెన్సు రద్దు చేశారు. మరల లైసెన్సులు రిలీజ్ చేసినారు. దానికి కారణం హైకోర్టు ఆదేశాలని ముఖ్యమంత్రి గారు అన్నారు. నాకు తెలిసినంతవరకూ ఏ హైకోర్టు స్పూరియస్ మెడిసిన్స్ ప్రొడ్యూస్ చేస్తున్నపుడు లైసెన్సు యివ్వాలని అనదు. వారు స్టే తెచ్చుకున్నా వారి లైసెన్సులను కాన్సిల్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఈ స్పూరియస్ మెడిసిన్స్ యితర దేశాలనుంచి, యితర రాష్ట్రాలనుంచి ఇంపోర్టు చేస్తున్నపుడు లక్షలాది రూపాయలు కుంభకోణం జరిగినట్లు పేపర్లలో వచ్చింది. కాబట్టి దీనిమీద అర్ధగంట చర్చకు అనుమతి యివ్వాలి. లేకపోతే శాసనసభ్యులతో ఒక సమావేశము ఏర్పాటు చేయండి.

Mr. Speaker :— You have made a request and I will consider it.

Sri Ch. Vidyasagar Rao :— Sir, the Honourable High Court never prohibits anybody from cancelling the licence...

Mr. Speaker :— The Government says that there is a stay. When the stay is there, no further question arises on that.

Sri Ch. Vidyasagar Rao :— The officials are misleading the Honourable Chief Minister. That is my accusation. No High Court on earth will give such orders.

Mr. Speaker :— We do not know in what context that stay has been given.

Sri Ch. Vidyasagar Rao :— Sir, I want a clarification.

Sri C. Ananda Rao :— Sir, it is defamatory to officers. సభ్యులు పేపరు స్టేటుమెంట్సు చూసి జనరల్‌గా యిక్కడ మాట్లాడడం సరికాదని మనవి చేస్తున్నాను. లోపాలు సరిదిద్దడానికి చట్టాలు యంత్రాంగం ఉంది.

శ్రీ పి. వెంకటపతి :— మీ చట్టాలు ఏమి చేస్తున్నాయి?

Mr. Speaker :— Unless the officials fail to perform their job nothing will come up. You have to control them and see that they perform their duties properly. How long will this continue. Government is not responsible. The officers are responsible. They must be properly told. They have a right to say about the officers. You cannot restrict that right.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— దీనికంతా కారణం స్థానికంగా వచ్చి ఉన్న అధికారులు, మందుల కంపెనీల యజమానులు కుమ్మక్కయి చేస్తున్నందువల్ల ఇట్లా సాగుతున్నది. అయితే ఆ అధికారులపై చర్యలు తీసుకునేందుకు రూల్సు లేవా? ప్రభుత్వానికి అధికారాలు లేవా? అధికారులను ప్రతి 6 నెలలకు ట్రాన్స్‌ఫర్ చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ చేస్తారా?

Mr. Speaker :— Again you are going into the details. You cannot just say...

Sri C Narsireddy :— I am not going into the details.

Mr. Speaker :— They will take necessary administrative steps on that.

Sri C Narsireddy :— I am asking a very specific question. Is the Government prepared to transfer all the officers who are there in Guntur?

శ్రీ ఎన్. టి. రామారావు : — గౌరవనీయులైన సభ్యులు ఆదర్శాలు చెబుతున్నారు. బ్రిటీష్ ప్రభుత్వంవారు పెట్టిన మన ఎడ్మినిస్ట్రేషన్ సిస్టమ్ మారాలి. వారు ఏర్పాటు చేసిన సిస్టమ్‌లోనే యింకా మనము అడుసు త్రొక్కుతున్నాము. ఈనాడు ప్రజాస్వామ్యము అంటే ఏమిటి? ప్రజాస్వామ్యానికి కావలసిన పరిపాలనా యంత్రాంగం ఏమిటి అనేది చూడాలి. ఒకరిని ఒకరు తిట్టుకుంటే యిది అమలు జరుగదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— మీరు యిమీడియట్‌గా అక్కడ ఉన్న ఆఫీసర్సును ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయరు? అట్లా అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయడానికి సిద్ధంగా లేనపుడు మీరు కూడా వారికి మద్దతు యిస్తున్నారని అనుమానం ఏర్పడుతుంది. కాబట్టి మీరు వెంటనే ఆఫీసర్సును ట్రాన్స్‌ఫర్ చేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఈ పొల్యూషన్ విషయంలో ఆలోచించే విజిలెన్సు అధికారులను వేసాము. అందువల్లనే యిన్ని గుట్లు బయటపడ్డాయి. ఇదివరకు అంతా అవి మూత పడినాయి. ఇదంతా ఒక తంతు అయిపోతే అది యిపుడు బయట పడింది. ఇందులో కొత్త విధానాన్ని చేపట్టడంవల్ల యీ మాత్రమైనా చేయగల్గుతున్నాము.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఎంత మంది ఆఫీసర్సుపైన యింతవరకూ చర్య తీసుకున్నారు? ఏటువంటి చర్య తీసుకున్నారు?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇద్దరు ఆఫీసర్సు పైన యాక్షను తీసుకొని ట్రాన్స్‌ఫర్ చేస్తే వారు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఈ ప్రభుత్వం ఎంత హెల్ప్‌లెస్‌గా ఉన్నదో దీనినిబట్టి తెలుస్తున్నది.

భూసేకరణపై నిషేధము

182—

*10083—శ్రీమతి ఎ. వి. లక్ష్మీదేవమ్మ, సర్వశ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి), ఎన్. ఆర్. జయదేవ్‌నాయుడు (చంద్రగిరి), కె. ఆదెన్న :— సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఇళ్ల స్థలాలకై పంపిణీ చేయుటకు భూసేకరణపై ప్రభుత్వం ఆంక్షలు విధించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ భూమి దొరకని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఐనచో, ఇళ్ల స్థలాలు లేని బలహీన వర్గాల వారి అవసరాలను ప్రభుత్వం ఏ విధంగా తీర్చగలదు?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (జి. అప్పల సూర్యనారాయణ) :— (అ) అవసరాన్నిబట్టి ఇళ్ళ స్థలాలకు భూమిని సేకరించడం జరుగుతుంది.

(ఆ) ఎనిమిది జిల్లాలలో మాత్రమే ప్రభుత్వ భూమి లభ్యంగా లేదు.

(ఇ) బలహీనవర్గాల వారికి ఇళ్ళ స్థలాల కేటాయింపుకు అవసరమయినపుడు ప్రైవేటు భూములను సేకరించడం జరుగుతున్నది.

శ్రీ ఎస్. ఆర్. జయదేవనాయుడు :—అధ్యక్షా! బీదవారు, హరిజనులకు కంపల్‌సరీగా లాండు ఎక్విజిషన్ చేయవలసి వచ్చినపుడు ఎక్విజిషన్ అయితే యిబ్బంది అవుతుందేమోగాని కొంతమంది హరిజనులకు మేము స్థలాలు యిస్తున్నామంటే కూడా హరిజనుల కోసం ఏమీ ఎక్విజిషన్ జరగడం లేదు. మంత్రిగారు యిటువంటి కేసులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురమ్మని అంటారు. పాకాల మండలం, చిత్తూరు జిల్లాలో హరిజనుల కోసము ఏమీ జరగడం లేదు. అక్కడ లాండు యిస్తామన్నా ఆర్. డి. ఓ. నుంచి సోషల్ వెల్‌ఫేర్‌కు, సోషల్ వెల్‌ఫేర్ నుంచి ఆర్.డి.ఓ.కు ఫైలు తిరుగుతున్నది తప్ప శాంక్షన్ చేయుడం జరగడం లేదు. ఈ లాండ్ ఎక్విజిషన్‌కు ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— లాండ్ ఎక్విజిషన్ విషయంలో జిల్లా కలెక్టరుకు స్పెసిఫిక్‌గా ఇనస్ట్రక్షన్స్ యిచ్చాము. ఎక్కడైనా అవసరం అయితే అక్కడ ఎక్వయిర్ చేయవచ్చునని చెప్పడం జరిగింది. సుమారు 13 లక్షల 76 వేల 117 హవుస్ సైట్స్ యింకా వేకెంటుగా ఉండడంవల్ల అన్ యుటిలైజ్డ్‌గా ఉండడంవల్ల ప్రభుత్వం ఈ వేకెంటు సైట్సులో యిళ్లు కడదామనే ఉద్దేశ్యంతో ఉండడంవల్ల ఈ విధంగా జరుగుతున్నది. అయినా ఈ రోజు ఎక్కడయినా ఎక్వయిర్ చేయడానికి పర్మిషన్ యిస్తున్నాము.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— మంత్రిగారు ప్రభుత్వ భూమి లభ్యంకాని జిల్లాలు 8 అని అన్నారు. ఆ జిల్లాలు ఏమిటి? రాష్ట్ర వ్యాప్తంగా యిళ్ల స్థలాలు సేకరించడానికి నష్టపరిహారం క్రింద యివ్వవలసిన మొత్తం డబ్బు ఎంత? ఒక్క ప్రకాశం జిల్లాలోనే కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉన్న విషయం వాస్తవము కాదా? 1988-89 సంవత్సరంలో ఈ లాండు ఎక్విజిషన్‌కు ఎంత కేటాయించారు?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— అధ్యక్షా! ప్రభుత్వ భూములులేని 8 జిల్లాల పేర్లు చెపుతాను. అవి శ్రీకాకుళం, విశాఖపట్టణం, వెస్ట్ గోదావరి, కృష్ణా, ప్రకాశం, నల్లగొండ, మెదక్, గుంటూరు. ఇకపోతే డిక్రీటల్ ఛార్జెస్ క్రింద రూ. 7 కోట్ల 71 లక్షల 78 వేలు ఇవ్వాలి. అదే విధంగా కేరీ ఆన్ ఇన్‌స్టాల్‌మెంట్స్ క్రింద రూ. 3 కోట్ల 24 లక్షల 25 వేలు, అడ్వాన్స్ పొజెషన్ తీసుకొన్న కేసులలో రూ. 3 కోట్ల 92 లక్షల 85 వేలు ఇవ్వాలి. అదేవిధంగా అడ్వర్‌టైజ్‌మెంట్ ఛార్జెస్ రూ. 28 లక్షల 35 వేలు. మొత్తం 15 కోట్ల 15 లక్షల 23 వేల రూపాయలు ప్రభుత్వపరంగా ఇవ్వవలసి వుందని మనవి చేస్తున్నాను. ఉ॥ 9.00

శ్రీ పి. వెంకటపతి :— ఈ సంవత్సరం ఎంత కేటాయించారు?

శ్రీ ఎన్. టి. రామారావు :— సుమారు 15 కోట్ల రూపాయల వరకు బాకీలు ఉన్నాయని చెప్పాము. ఆ బాకీల విషయంలో ప్రస్తుతం ప్రాధాన్యత ఇవ్వాలని కూడా చెప్పడం జరిగింది. ఇప్పుడు సుమారు 3 కోట్లు బడ్జెట్‌లో శాంక్షన్ చేశారు. అయినప్పటికీ అది చాలదు, ఉయ్ నో ఇట్. ఈ శాసనసభ అయిన తరువాత అన్ని డిమాండ్స్ దగ్గర పెట్టుకొని పునఃపరిశీలన చేసి తిరిగి కేటాయింపులు జరుగుతాయని మనవిచేస్తున్నాను. ఇళ్లులేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించడం చాలా ముఖ్యమైన విషయం కాబట్టి భూ సేకరణ సమస్య ముఖ్యమైంది. కాబట్టి దీని విషయంలో ప్రభుత్వం తిరిగి మరొకమారు చూసి న్యాయం చేకూరుస్తుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయము)

ఈనాడు ప్రతి ఊరిలోనూ ఎస్కలేషన్ వచ్చింది. ఇది వరకు వెయ్యి, రెండు వేల రూపాయలు ఉండే భూమి ధర ఈనాడు 50 వేలు, లక్షల రూపాయలకు కూడా పెరిగింది. ఈస్ట్ గోదావరి వంటి చోట్ల తీసుకోవాలంటే స్థలం లేకుండా పోయింది. ఎందుకంటే ఎకరం ధర రెండు లక్షల వరకు పెరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం పేదవారికి అంకితమైన భావంతో చేయగలిగినంతగా చేసి ఎక్కువ మొత్తాన్ని కేటాయించి ఏ విధంగా పేదవారికి సహాయం చేయగలమో చూడడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయము)

శ్రీ పి. వెంకటపతి :— రు. 16 కోట్లు బాకీ ఉంటే 3 కోట్లు కేటాయించారు.

శ్రీ ఎస్. వి. చిన అప్పల నాయుడు :— అధ్యక్షా! విజయనగరం జిల్లాలో పేద వాళ్లకు ఇళ్ల స్థలాలు కేటాయించడానికి గత రెండు సంవత్సరాలుగా డబ్బులేని విషయం వాస్తవమేనా? ఈ సంవత్సరం విజయనగరం జిల్లాకు ఎంత కేటాయించారో తెలియజేస్తారా?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— అధ్యక్షా! గత మూడు సంవత్సరాలుగా స్థలాలు ఎక్వయిర్ చేయలేదనడం కరెక్ట్ కాదు. 1986–87, 1987–88, 1988–89 సంవత్సరాలలో ఎంత ఎక్వయిర్ చేశారో తెలియజేస్తాను. మొత్తం రాష్ట్రంలో 1986–87లో 6,258 ఎకరాల 72 సెంట్లు, 1987–88లో 5,439 ఎకరాల 74 సెంట్లు, ఇక గత సంవత్సరం 454 ఎకరాల 83 సెంట్లు ఎక్వయిర్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— అధ్యక్షా! ప్రశ్న వేసినప్పుడు స్పెసిఫిక్‌గా ఆన్సర్ రావాలి కాని 1947 నుంచి పేద ప్రజలకు చేసిన సహాయం గురించి చెపితే పెద్ద లెక్చర్ అవుతుంది. మేము అడిగింది మొదటి ప్రశ్న సాంఘిక సంక్షేమ శాఖ ఎన్ని జిల్లాలలో ఎన్ని ఎకరాలు తీసుకొంది? రెండవది సేకరణ చేయడానికి ఎంత భూమి అవసరం ఉంది? సేకరించిన భూమికి ఎంత పేమెంట్ చేశారు అన్నది మూడవది. ఇంకా ఎంత డబ్బు పే చేయాలన్నది నాలుగవ ప్రశ్న. వీటికి సమాధానం చెప్పండి. అంతేకాని పేద వాళ్లకు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నామన్నది ఇందులో ఎందుకు? స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెపితే మీకు మాకు టైం వేస్ట్ కాదు. లేకపోతే డిమాండ్స్ గిలిటిన్ అయినట్లు క్వశ్చన్స్ కూడా అయిపోతాయి.

శ్రీ ఎన్. టి. రామారావు :— ప్రభుత్వపరంగా సుమారు రూ. 15 కోట్లు బాకీ వుండడం జరిగిందని, దానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పడం కూడా జరిగిందని తెలియజేశాను. ఈనాడు బడ్జెట్ ప్రజెంట్ చేయాలి కాబట్టి తాత్కాలికంగా మూడు కోట్లు మంజూరు చేయడం జరిగింది. కాని ఈనాడు నేను ప్రత్యేకంగా జిల్లాల వారీగా రెవ్యూ చేయడం జరుగుతుంది. దాని విషయంలో పునఃపరిశీలించి అవసరమైనట్లు చేస్తానని మనవి చేస్తున్నాను. ఇంతకు మించి వివరాలు ఏమిటో నాకు అర్థం కావడంలేదని మనవి చేస్తున్నాను.

(అంతరాయము)

శ్రీ పి. వెంకటపతి :— రూ. 17 కోట్లు బాకీ అవుతే కేటాయించింది 3 కోట్లు, రెవ్యూ చేసేది రూ. 14 కోట్లు అంటే ఏమిటి? ఎవరికైనా గౌరవం ఉంటుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్స్ ఉన్నాయి, వాటి గురించి ఏమి చెపుతారు? మన అవసరాలను బట్టి సాంక్షన్ చేస్తుంటాము, వీలునుబట్టి అంతో ఇంతో సర్దుకుంటుంటాము. ఈనాడు ప్రతిదీ మార్కెట్లో డబ్బు పెట్టుకొనే ప్రభుత్వం నిర్వహించాలంటే సంక్షేమ కార్యక్రమాలేమీ చేయడం సాధ్యపడదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :— ఏదీ డబ్బు లేకుండా కాదనేది కూడా నేను మనవి చేస్తున్నాను. మేము ప్రశ్న వేస్తే కొంచెమైనా తృప్తి కలగాలి కదా? ప్రశ్న వేస్తే కాస్త అటు, ఇటుగా సమాధానం రావాలి. రు. 17 కోట్ల అప్పు ఉంటే 3 కోట్లు ఇచ్చామంటే ఎప్పటికి అవుతుంది?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇస్తున్నామనే చెపుతున్నాను సార్. వీలునుబట్టి ఇస్తాము తప్ప నిలబెట్టి మార్వాడీ పడ్డీలాగా అడిగితే ఎట్లా?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— సభ్యులకు ఎంత ఆవేదన ఉందో వెంకటపతిగారు అందరి తరఫున చెప్పారు. దీనిలో వాస్తవం ఉంది. అయితే అన్నిటికంటే ముఖ్యమైన విషయం, ముఖ్యమంత్రిగారి జవాబు తరువాత ఎరైజ్ అయిన క్వశ్చన్ ఏమిటంటే ఈ సభ ఎందుకొరకు ఫంక్షన్ అవుతున్నది, ఈ సభయొక్క ఉద్దేశం ఏమిటి అని మీ ద్వారా అడగవలసి వస్తున్నది. మనం కానిస్టిట్యూషన్ క్రింద ఈ డిమాండ్స్ డిస్కస్ చేస్తున్నాం. ప్రతి డిమాండు గురించి డిటెయిల్డ్‌గా డిస్కస్‌చేసి దానిపై కట్‌మోషన్స్‌వస్తే రిజెక్ట్‌చేసి డిమాండ్స్ పాస్‌చేస్తే తరువాత ఇదంతా ఎమ్టీ ఫార్మాలిటీ అని ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేస్తాము అంటే ఈ సభ ఎందుకు?

Sri N. T. Rama Rao :— This is not a Demand. This is a question hour. I am sorry to say.

Sri D. K. Samarasimha Reddy :— When we are deliberating something here, we think there is some sanctity to our deliberation. When it is reviewed, why should the House discuss?

Sri N. T. Rama Rao :— I am very sorry. This is not Demand discussion; this is question hour.

Sri D. K. Samarasimha Reddy :— I am not discussing about the Demands. It is a fundamental question.

Mr. Speaker :— You have elucidated a fundamental question. Everybody has taken note of it. No constitutional obligation is denied to anybody. Let me complete the question hour.

(Interruption)

I have understood your point.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :— అధ్యక్షా! డిమాండ్స్ అయిపోయిన తరువాత గవర్నమెంట్‌కు రైట్ ఉంది, ఎప్పుడైనా రెవ్యూ చేయవచ్చు. దేనికి ఎలోకేషన్ తక్కువ అయినా రెవ్యూచేయడానికి ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయని మీ ద్వారా గౌరవ సభ్యులకు చెపుతున్నాను. డిమాండ్సును మనం చర్చించాక దేనికైనా అర్జంటుగా ఎలోకేషన్ కావాలంటే ముఖ్యమంత్రిగారికి అధికారం ఉంది.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా! గౌరవ ముఖ్యమంత్రిగారు ఏ ఉద్దేశంతో అన్నారో ఏమో కాని వారి స్టేట్‌మెంట్‌వల్ల ఈ సభయొక్క గౌరవానికి భంగం కలిగిందని మనవి చేస్తున్నాను. ఇలాంటప్పుడు ఇక్కడ 30 రోజులు కూర్చోవలసిన అవసరం ఏమి ఉంది? ఒక్కొక్క డిమాండును

వేరువేరుగా చర్చించవలసిన అవసరం ఏమి ఉంది? మంత్రులు ఈ డిమాండు క్రింద ఇంతకు పైసా మించకుండా సాంక్షన్ చేయుమని డిమాండ్ చేస్తున్నప్పుడు దానికి వాల్యూ ఉండాలి, ఇంపార్టెన్స్ ఉండాలి. దానికి గౌరవం లేకుండా తరువాత మేము ఏమైనా చేసుకొంటాము అనే ధోరణి, భావన వచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు చెపితే ఇంకా ఇక్కడ కూర్చోవడం ఎందుకు?

ఉ॥ 9.10 శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :— సంబంధిత శాఖామాత్యులు సి- ప్రశ్నకు జవాబు తీసుకుంటామన్నారు. హౌసు సైట్స్ ఇస్తాము, పరిశీలిస్తామన్నారు. ఎ- ప్రశ్నకు ఏమన్నారంటే- అవసరాన్నిబట్టి చేస్తున్నాము అన్నారు. ఎం. ఆర్ ఓ. ద్వారా అర్హత గలిగిన వారికి సోషల్ వెల్ఫేర్ ఆఫీసు వారు ఇస్తారా? దాదాపు కొన్ని వేల అప్లికేషన్స్ ఒక్కొక్క జిల్లాల్లో పెండింగులో ఉన్నాయి. అవసరం లేదని రిపోర్టు వచ్చింది ఏమో గాని' అవసరం బ్రహ్మాండంగా ఉన్నది. కాబట్టి ఇదే బడ్జెట్‌లో చెప్పాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్ సమావేశాలు ముగించిన తరువాత ఆలోచిస్తాము, పరిశీలిస్తామన్నారు. అలా అంటే కుదరదు. పరిష్కారం చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker :— Government has certain rights and prerogatives. Now the question of what Mr. D. K. Samarasimha Reddy has said I am not concerned with it. He will make a separate motion of it. గ్రాంట్సు ఏవి అయితే ఉన్నాయో వాటిని మీ ముందు పెట్టడం జరిగింది. డిమాండ్సు పాసు అయిన తరువాత గవర్నమెంటు ఆ ప్రకారంగా ఎక్స్‌పెండిచరు చేస్తుంది. కాబట్టి, రు. 15 కోట్లు 20 కోట్లు అని నిర్ణయించేవారు ఎవరు? They have to decide it. They have decided and they have come forward with the statement.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— గత బకాయీలు చాలా ఉన్నాయి. ఆ డిమాండులో మనం ఆ పద్దు క్రింద పాసు చేసిన తరువాత హౌసు సైట్స్‌కు చేయకుండా బడ్జెట్ పాసు అయినాక ఎట్లా చేయగలుగుతాము? బడ్జెట్‌లోపల వాగ్దానం ఇవ్వాలి?

Mr. Speaker :— Mr. Chowhan, you must be thankful to the Government for being generous in getting all pattas and land acquisitions for the poorer sections. దాన్ని ప్రోత్సహించి ఇంకా గవర్నమెంటు అదనంగా తీసుకోవాలి. You must try to see that.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— గవర్నమెంటు ఇచ్చిన వాటికి మేము అభ్యంతరం చెప్పడంలేదు. ఇంకా చాలా అవసరం ఉన్నదని మేము మొర పెట్టుకుంటున్నాము.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— అవసరాన్ని బట్టి తీసుకోవడం జరుగుతుంది. 13 లక్షల 76 వేల 113 వెకెంట్‌గా ఉన్నాయి. సైట్స్ అన్ యుటిలైజ్డ్‌గా ఉండడంవల్ల వాటి మీద బిల్డింగ్స్ కడితే బాగుంటుందని మా ఉద్దేశం తప్ప వేరే కాదు. అవసరాన్ని బట్టి ప్రయారిటీస్ ఫిక్సు చేస్తాము.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— యావత్ రాష్ట్రంలో దరఖాస్తులు ఎన్ని ఉన్నాయో కాస్తదయచేసి చెప్పుతారా?

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— ఇవాళ, సంవత్సరానికి లక్షా, రెండు లక్షలు కడుతున్నాము. అటువంటి పరిస్థితుల్లో 13 కోట్ల రూపాయలుకు సంబంధించి, ఇళ్ళు వెకెంట్‌గా ఉన్నాయి. సంవత్సరానికి రెండు లక్షల ఇళ్లు చొప్పున 6 సంవత్సరాల ప్రోగ్రామ్ ఉన్నది. ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే- వెకెంట్ సైట్స్‌కు ప్రయారిటీ ఇవ్వాలన్నారు. చర్యలు తీసుకోవడం జరిగింది. ఇన్‌వేటబుల్ కేసుల్లో కట్టవలసి వచ్చినప్పుడు లిమిటేషన్ ఆఫ్ ది బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుని చేయడం జరుగుతుంది.

(ఇంటరప్షన్)

ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో పేమెంటు జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— దరఖాస్తులు వచ్చిన వారందరికి ఇస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల) :— కంపెన్‌సేషన్ ఎట్ ఎ టైమ్ రైతులకు ఇవ్వవలసి ఉంది. లేక పోయినట్లయితే ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో ఇస్తారా? ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో 15 కోట్ల రూపాయలను ఇవ్వవలసి ఉంది అనేది అడుగుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :— ఇన్‌స్టాల్‌మెంటు క్రింద పేమెంటు చేసే పద్ధతి ఉన్నది అని సభ్యురాలికి తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటపతి :— ఎంత బకాయి ఉన్నది? ఎప్పటికి చెల్లించవలసి ఉన్నది?

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— హాఫ్ ఏన్ అవర్ డిస్కషన్ ఇవ్వండి?....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఎక్విజిషన్‌కు సంబంధించి గవర్నమెంటు రెస్ట్రిక్షన్స్ ఉన్నాయి. కాబట్టి లాండు ఎక్వయిర్ చేయలేక పోతున్నారు.... There are standing instructions to each Collector that they are supposed to acquire only in certain areas in view of the financial crisis.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఐదు ఏన్యుయల్ ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో పేమెంటు చేయవచ్చునని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అవార్డు ఇచ్చిన తరువాత కట్టాలంటే ఇంటరెస్టు పడుతుంది.

Sri Ch. Vidyasagara Rao :—Sir, I am speaking in the interest of the down-trodden.

Mr. Speaker :— Everybody talks about the down trodden.

Sri Ch. Vidyasagara Rao :—Government has imposed certain instructions not to acquire the land in any district. Let it be relaxed by the Honourable Chief Minister, Sir. Is it not an important question, Sir?

Mr. Speaker :—Suppose the District Collector takes up the acquisition proceedings and Government does not pay money. How to pay them? He has to obey the Government orders. The Collector must be guided by the Government policy.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—మంత్రిగారు అవసరం ఉన్నవరకే ఇస్తామని చెప్పారు.... వేలాది అప్లికేషన్స్ ఎం. ఆర్. వో. ఆఫీసులో ఉన్నాయి.

Mr. Speaker :—I am giving you the opportunity.

శ్రీ ఎం. బాగారెడ్డి :— సిక్ ప్రాబ్లెమ్స్ ఏమిటంటే, భూముల ధర ఎక్కువ అవుతుందని యీ కన్‌స్ట్రక్షన్ ప్రోగ్రామ్‌ను ఆపలేము. కొన్ని ప్రాజెక్టులలో కూడా చాలా వ్యయం పెరుగుతున్నదని డ్రాప్ చేయడం లేదు. ఇండ్ల స్కీము కంటిన్యూ అవుతున్నది. మీరు ఎక్కడెక్కడ అయితే ఇళ్ళను శాంక్షన్ చేశారో, పట్టా సర్టిఫికెట్ ఇచ్చారో, లాండు ఎక్వయిర్ చేశారో అక్కడ ఇళ్లు కట్టాలి. ఇళ్లు శాంక్షన్ చేశారు, పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు, నోటిఫికేషన్ అంతా పబ్లిష్ చేశారు 'డోంట్ ఎక్వయిర్' అంటే ఎట్లా? హరిజనులు, వెనుకబడినవారు డి. డి. డబ్బు కట్టారు. వీరందరు కట్టిన డబ్బు ఏమి కావాలి? మీరు ఇచ్చిన సర్టిఫికెట్‌ను కాలపెట్టాలా? ఉంచాలా? కాబట్టి మీరు ఎక్వయిర్ చేయడానికి ఆర్డర్స్ ఇవ్వాలి.

Mr. Speaker :—Once the Pattas are granted the acquisitions does not arise, already there are acquisitions. I am not going to give any chance to any body at this stage. You can discuss at the time of demands.

ప్రకాశం జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో నిధుల దుర్వినియోగం

183—

*10175-శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :—సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు క్రింది వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో దాదాపు 50 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిన విషయము వాస్తవమేనా;

(ఆ) ఐనచో, ఏఏ సంఘాలలో ఎంతెంత సొమ్ము దుర్వినియోగం జరిగింది ;

(ఇ) దుర్వినియోగంకు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్య ఏమి?

సహకార శాఖ మంత్రి :—

(అ) (ఆ) (ఇ) వివరణను సభా సమక్షంలో ఉంచడమైంది.

(అ) శ్రీకాకుళం జిల్లా, కేంద్ర సహకార బ్యాంకు క్రింద గల వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రూ. 13,89,391-60 పైసల మేరకు నిధులు దుర్వినియోగం జరిగింది. దీనికిగాను రూ. 1,45,581-00ల మొత్తాన్ని ఇంతవరకు వసూలు చేయడం జరిగింది. ఇంకా రూ. 12,43,810-60పైసలను వసూలు చేయవలసి ఉంది.

(ఆ) (ఇ) ఒక్కొక్క సంఘంలో దుర్వినియోగం అయిన మొత్తాలు, ఆ సంఘాల పేర్లు, బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

వరుస సంఖ్య	సంఘం పేరు	దుర్వినియోగం జరిపిన మొత్తం	బాధ్యులైన వ్యక్తులు, వారిపై తీసుకున్న చర్యల వివరాలు
(1)	(2)	(3)	(4)
1.	ప్రాథమిక వ్యవసాయ సహకా. సంఘం, గుండ్లపల్లి (లిక్విడేషన్‌లో ఉంది)	1,360-00	శ్రీ జి. వెంకయ్య, మాజీ అధ్యక్షుడు. కోర్టుచే దోషిగా నిర్ధారించడం జరిగింది.
2.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, బొట్లగూడూరు.	3,871-00	శ్రీ ఎస్. శ్రీహరి బ్యాంక్ ఇన్‌స్పెక్టరు, ఒక సంవత్సరం కాలం పాటు జైలు శిక్ష విధించడమయింది. ఇ. పి. అమలులో ఉంది.
3.	ప్రాథమిక వ్యవసాయ సహకా. సంఘం, వెంగవల్లి.	1,512-00	శ్రీ యస్. శ్రీహరి, బ్యాంకు ఇన్‌స్పెక్టరు, ఒక సంవత్సర కాలంపాటు జైలు శిక్ష విధించడమయింది. ఇ. పి. అమలులో ఉంది.
4.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, హనుమంతునిపాడు.	1,845-60	శ్రీ యస్. శ్రీహరి, బ్యాంకు ఇన్‌స్పెక్టరు, ఒక సంవత్సర కాలంపాటు జైలు శిక్ష విధించడమయింది. ఇ. పి. అమలులో ఉంది.

(1)	(2)	(3)	(4)
5.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, గన్నవరం.	15,357-00	సంఘం మాజీ అధ్యక్షుడు. ఇ. పి. ని. దాఖలు చేయడమయింది. ఇది కనిగిరి జిల్లా మున్సిఫ్ కోర్టులో పెండింగులో ఉంది.
6.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఓగూరు.	56,874-75	సంఘం మాజీ అధ్యక్షుడు ఆయనకు ఎటువంటి ఆస్థి లేనందున ఇ. పి. ని. కొట్టివేయడమయింది. పోలీసు దర్యాప్తు పెండింగులో ఉంది.
7.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, షుగచింతల.	34,750-00	సంఘం మాజీ అధ్యక్షుడు, 51వ సెక్షను క్రింద దర్యాప్తు పెండింగులో ఉంది.
8.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, గడికోట.	1,81,127-00	సంఘం మాజీ అధ్యక్షుడు. చట్టంలోని 60వ సెక్షను క్రింద జారీ అయిన సర్ ఛార్జి ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలు చేసిన అపీలు గిద్దలూరు జిల్లా మున్సిఫ్ కోర్టులో పెండింగులో వుంది.
9.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, చినవోబినేనిపల్లి.	24,960-00	సంఘం మాజీ అధ్యక్షుడు, మరో 6మంది పైన సర్ ఛార్జి ఉత్తర్వుల అమలు పెండింగులో ఉంది.
10.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మిట్టమీదపల్లి.	2,77,172-75	సంఘం మాజీ అధ్యక్షుడు సర్ ఛార్జి ఉత్తర్వులు మీద దాఖలు చేసిన అపీలు మార్కాపూర్ జిల్లా మున్సిఫ్ కోర్టులో పెండింగులో ఉంది.

(1)	(2)	(3)	(4)
11.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, తిప్పాయిపాలెం.	1,38,439-80	సంఘం మాజీ అధ్యక్షుడు, ఇ. పి. దాఖలు చేయవలసి ఉంది. క్రిమినల్ ఫిర్యాదు దర్యాప్తులో ఉంది.
12.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, గుర్రపూసల.	74,123-40	సంఘం మాజీ అధ్యక్షుడు, సర్ ఛార్జి ఉత్తర్వులపైన మార్కాపురం సబ్ జడ్జి కోర్టులో అపీలు పెండింగులో ఉంది.
13.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, బదినేనిపల్లి.	15,776-30	సంఘం మాజీ అధ్యక్షుడు ఇ. పి. దాఖలు చేయవలసి ఉంది.
14.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, పొదిలి కొండపల్లి.	1,35,222-00	సంఘం మాజీ అధ్యక్షుడు, షరతులతో ఆస్తిని జప్తు చేయడం జరిగింది. అప్పీలు గిద్దలూరులోని జిల్లా మున్సిఫ్ కోర్టులో పెండింగులో వుంది.
15.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కంభంపాడు.	1,23,000-00	సంఘం మాజీ అధ్యక్షుడు, ఆస్తులను షరతులపై జప్తు చేయడమయింది. వేలంలో ఆ ఆస్తులను కొనుగోలు చేయడానికి ఎవరు ముందుకు రాలేదు.
16.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మదన పుల్లల చెరువు.	37,000-00	సంఘం మాజీ అధ్యక్షుడు, 51వ సెక్షను క్రింద విచారణ జరపడ మవుతున్నది.
17.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కందులపురం.	66,000-00	చట్టంలోని 51వ సెక్షను క్రింద విచారణ పెండింగులో ఉంది.

(1)	(2)	(3)	(4)
18.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఒంగుట్ల.	27,000-00	సంఘం మాజీ అధ్యక్షుడు, ఇ. పి. పెండింగులో వుంది.
19.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, వెట్టకాయగుళ్ల.	28,000-00	సంఘం మాజీ అధ్యక్షుడు, ఇ. పి. పెండింగులో వుంది.
20.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కొమరవోలు.	42,000-00	సంఘం మాజీ అధ్యక్షుడు, ఆస్తులను షరతులపై జప్తు చేయడానికి పిటీషను దాఖలు చేయడమయింది.
21.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అక్కపల్లి.	35,000-00	సంఘం మాజీ అధ్యక్షుడు, ఆస్తులను షరతులపై జప్తు చేయడానికి పిటీషను దాఖలు చేయడమయింది. ఇ. పి. అమలులో వుంది.
22.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, బురుజుపల్లి.	35,000-00	చట్టంలోని 52వ సెక్షను క్రింద తనిఖీ పెండింగులో వుంది.
23.	ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ముతుకుల.	24,000-00	సంఘం మాజీ అధ్యక్షుడు, ఇ. పి. అమలులో వుంది.
		13,89,381-60	

Mr. Speaker : -I am giving you half-an-hour discussion.

శ్రీ కె. ఆదెన్న :—ప్రకాశం జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 13 లక్షల 89 వేల రూపాయలు దుర్వినియోగం అయినట్లు మంత్రిగారు ఒప్పుకున్నారు. 13 లక్షలు కాదు. దాదాపు 50 లక్షల రూపాయలకి పైగా దుర్వినియోగం జరిగింది. ఈ 13 లక్షల దుర్వినియోగం ఏ సంవత్సరాంతానికి సంబంధించింది చెప్పాలి. రెండవది-మిస్అప్రొప్రియేషన్ కాకుండా బినామీ ట్రాన్సాక్షన్స్ కూడా లక్షలాది, కోట్లాది రూపాయలు ఈ సహకార సంఘాలలో జరిగాయి. వీటన్నిటినీ సమగ్రంగా విచారించటానికి మంత్రిగారు ఒక సభాసంఘాన్ని వేస్తారా ?

Mr. Speaker :—We have already House Committees. Already this is done. No further House Committee on this.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :—అవసరమైతే వేస్తామన్నారు ...

శ్రీ కె. ఆదెన్న :—13 లక్షల 89 వేల రూపాయలు దుర్వినియోగం జరిగిందని ఒప్పుకున్నారు.

Mr. Speaker :—I am not taking up any further thing. Yesterday, I think, I said that by Monday, the Minister for Co-operation is going to reply in detail. If nesessary, if I find the necessity of appointing a House Committee I will do it.

శ్రీ జి. సూర్యారావు :—తమరు తెలియచేసిన ప్రకారంగా నిన్న మహబూబ్‌నగర్, రాయలసీమలో ఉన్న అనంతపూర్, కర్నూలు జిల్లాకు సంబంధించి ఉన్నది. ఇది ప్రకాశం జిల్లాకు సంబంధించిన విషయం. తమకు వివరాలను ఇస్తాను.

శ్రీ కె. ఆదెన్న :—అధ్యక్షా ! ఆ సభాసంఘంలో ప్రకాశం జిల్లానుకూడా కలుపుతారా ? ఎందుకంటే రూ. 50 లక్షలకు పైగా దుర్వినియోగం జరిగింది.

Mr. Speaker :—If I feel it necessary I will do it.

శ్రీ వి. శ్రీరాములు (పర్దన్నపేట) :—అధ్యక్షా ! అన్ని జిల్లాలలోను ఈ 9-20 ఇటువంటి అవకతవకలు వున్నాయి.

శ్రీ జి. సూర్యారావు :—అధ్యక్షా! రూ. 13 లక్షలు దుర్వినియోగం జరిగిన మాట వాస్తవం. 1970 నుండి అవకతవకలు జరిగాయి. విచారణ జరిపించి కొంత ఎమవుంట్ రికవరీ చేయడం, కొందరిపై కేసులు పెట్టడం, కొందరిని సస్పెండ్ చేయడం జరిగిందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—In the House Committee we will include it certainly. ప్రకాశం జిల్లా డిటెయిల్స్ యివ్వండి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం సత్యసాయిబాబా సంఘానికి భూమిని బదిలీ చేయుట

184—

*10074-సర్వశ్రీ పి. వెంకటపతి, బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్), ఎ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ) :—విద్యాశాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) మూడు కోట్ల రూపాయల విలువ గల నాలుగు ఎకరాల భూమిని ఉస్మానియా విశ్వవిద్యాలయం, సత్యసాయిబాబా సంఘానికి బదిలీ చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) విద్యాశాఖ వారి 27-3-1960 తేదీనాటి జీ.ఒ.ఎం.ఎస్. నెం. 1011 ప్రకారం పై బదిలీకి ప్రభుత్వ ఆమోదాన్ని ముందుగా తీసుకొన్నారా ;

(ఇ) లేనిచో, విలువైన విశ్వవిద్యాలయ భూమిని తిరిగి రాబట్టడానికి పై బదిలీకి బాధ్యులైన వారిపైన తీసుకొన్న చర్య ఏమి ?

విద్యాశాఖామంత్రి (శ్రీమతి వై. సీతాదేవి) :— (అ) నైవాసిక తరహా పాఠశాల నిర్మాణం కోసం శ్రీ సత్యసాయి ట్రస్టుకు ఎకరా ఒక్కింటికి లక్ష రూపాయాల రేటు చొప్పున అయిదు ఎకరాల భూమిని ఉస్మానియా విశ్వవిద్యాలయం కేటాయించింది.

(ఆ) అవునండి. 16-5-1984 తేదీగల విద్యాశాఖ నెం. 678/సి2/84-5 లేఖలో ప్రభుత్వ ఆమోదాన్ని తెలియజేయడమైనది.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా ! ఎకరం రూ. 50 లక్షలు, రూ.60 లక్షలు ఖరీదు చేసే భూమిని లక్ష రూపాయల నామినల్ రేటుకు- కోటి రూపాయలు ఖరీదు చేసే భూమిని లక్ష రూపాయలకు యిస్తే అది నామినల్ రేటే అవుతుంది - యివ్వదగునా ? ఈ యొక్క స్థలాన్ని నైవాసిక విద్యను ప్రోత్సహించడం కోసం అని చెప్పి, ఒక విధమైనటువంటి మత ప్రచారాన్ని సాగించేటటువంటి సంస్థకు యివ్వదగునా ? ఇది సెక్యులర్ రాజ్యంలో జరుగ తగిన విషయమా ? నైవాసిక తరహా పాఠశాల అంటే అర్థం ఏమిటి ? దానికి ప్రజలకు వున్న సంబంధం ఏమిటి ? సత్యశాయిబాబా లాంటి మహామహి తాత్ముడు భూమికి ఆకాశానికి మధ్య కొన్ని ఎకరాల భూమిని సృష్టించుకోలేడా ? ఆ భూమిని మానవమాత్రులు యివ్వదగునా ?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా ! వీరు అడిగినదానికి 'నైవాసికం' అంటే రెసిడెన్షియల్ స్కూల్, లీజ్ బేస్‌మీద యిచ్చాము. ఔట్‌సైడ్ సేల్ డీడ్ చేయలేదు. రెవిన్యూ యాక్టులోని టి. యస్. 24-ఎ. క్రింద వన్ రూపీ పర్ యాకర్ చొప్పున నామినల్ రెంట్‌కు ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్‌కు యివ్వడం జరుగుతుంది. ఇతరత్రా ఏమీ లేదు. లక్ష రూపాయలు ఎకరానికి పర్ యియర్ లీజు తీసుకొని 1984లో యివ్వడం జరిగింది.

శ్రీ పి. వెంకటపతి :—మరెవరైనా రూ. 2 లక్షలు లీజు యిస్తామంటే, లీజు విషయంలో వేలం జరిపిస్తారా ? ఎక్కువ పాడిన వారికి యిస్తారా ? విశ్వవిద్యాలయం స్థలం యివ్వడానికి, విశ్వవిద్యాలయాన్ని మించిన ఉన్నత విద్యను బోధించే పాఠశాలా యిది ? ఈ విధంగా భక్తులకు, అభిమానులకు అక్రమంగా యివ్వడమేనా ? అధికంగా భక్తి వుంటే వైస్ ఛాన్సలర్ ఆయన స్వంతం భూమి యివ్వాలి. ఆయన అధ్యక్షుడుగా వున్న సెనేట్, ఆయనదే పెత్తనం కనుక తీర్మానం చేస్తే యిస్తున్నారు. ప్రభుత్వానికి పేదవారి విషయంలో 8 సంవత్సరాలైనా పట్టాలు యివ్వడానికి తీరడం లేదు. ఏ విధంగా యిచ్చారు ? వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ రకమైన పద్ధతులు ఏమిటి ? సూటిగా సమాధానం చెప్పాలి. భక్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వానికి హక్కు వుందా ?

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా ! 8-1-1984 నాడు సిండికేట్ రిజల్యూషన్ పాస్ చేసింది. రిజల్యూషన్ ప్రతిపాదనను ప్రభుత్వం వారికి పంపించడం జరిగింది. ఆ ప్రతిపాదన ప్రకారమే ప్రభుత్వం దాన్ని పరిశీలించి యివ్వడం జరిగింది. ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్ కొరకు యివ్వడం జరిగిందని మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—చూడకుండా, కళ్ళు మూసుకొని సంతకం పెట్టింది. చూసి పెట్టిన సంతకం కాదు. రెసిడెన్షియల్ స్కూలు అంటే త్రైవాసిక పాఠశాల అని క్రొత్తపేరు కని పెట్టడం తప్ప, ఇక్కడ ఏమైనా క్రొత్త విద్య నేర్పుతారా అనేది క్రొత్త విద్యామంత్రిగారు చెప్పాలి.

శ్రీమతి వై. సీతాదేవి :—ఈ స్థలాన్ని రెసిడెన్షియల్ స్కూల్ పర్పస్ కొరకు యివ్వడం జరిగింది. అందులో యితరత్రా ఏమీ లేదు. రెసిడెన్షియల్ స్కూల్ Government has given it on lease. According to the Revenue Act Clause 24 (a) One Rupee per acre is the nominal rent

శ్రీ కె. ప్రభాకరరావు :— అధ్యక్షా ! సాయిబాబా ట్రస్టు స్కూల్సు చాలా బాగా నడుస్తున్నాయి.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా !

మిష్టర్ స్పీకర్ :—వెంకటపతి గారూ, మీరు అడిగిన ప్రశ్నకు సరి అయిన సమాధానం వచ్చింది. ఫరదర్‌గా దాన్ని గుచ్చి గుచ్చి అడగడం ఏమిటి ?

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా ! నేను ఆ స్థలం యిచ్చిన పద్ధతిని ప్రశ్నిస్తున్నాను. నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

Mr. Speaker :—That they are justifying. The Syndicate has passed the resolution and it is forwarded to the Government. The Government sanctioned ప్రభుత్వం సక్రమంగా చేసిందని వారు చెబుతూ వుంటే ఫరదర్‌గా అడగవలసిన అవసరం ఏమిటి ?

శ్రీ పి. వెంకటపతి :—యూనివర్శిటీ భూమిని ఎవరికో ధారాదత్తం చేయడం సరిఅయినది కాదు.

మిష్టర్ స్పీకర్ :—అవునా, కాదా అనే విషయం ప్రభుత్వం నిర్ధారణకు వచ్చి ఒక నిర్ణయం తీసుకుంది.

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా! నేను సిండికేట్ రిజల్యూషన్ చదివి వినిపిస్తాను. This is very clear. The Trust should agree to provide 25% of seats in the School to the children of the University employees. The Trust should not alienate the land to any third party. The Trust should utilise the land fully assigned to them within a period of five years. Otherwise, the University will be at the liberty to take back the land. The Osmania University sent its proposal about this to the Government in February, 1984.

శ్రీ పి. వెంకటపతి :—వీరు చెబితే తప్ప యూనివర్శిటీ లెక్చరర్స్ బిడ్డలకు బయట చదువు రాదా? ప్రతి యూనివర్శిటీలోనూ, వారి పిల్లలకు సత్యశాయిబాబా ట్రస్టు వారే సీట్లు యిస్తారా? సెక్యులర్ దేశంలో సిండికేట్ ద్వారా మత సంస్థలకు యిస్తారా?

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :—అధ్యక్షా ! ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ నా నియోజకవర్గంలో వుంది. మంత్రిగారు రెసిడెన్షియల్ స్కూల్ కొరకు యిచ్చామని చెబుతున్నది అన్యాయం. రెసిడెన్షియల్ స్కూల్సుకు అంటూ యివ్వడం మొదలు పెడితే యింకా, నాలుగైదు రెసిడెన్షియల్ స్కూల్సు వస్తాయి. కాస్ట్లీ ల్యాండును ఈ విధంగా యివ్వడం చాలా అన్యాయం. అక్కడి ఎంప్లాయీస్‌కు ఈనాడు వుండటానికి ఇళ్లు లేవు. మేము ఈ విషయంలో స్పీకర్‌గారికి కూడా ఎన్నోసార్లు మెమోరాండం యిచ్చాము. వారికి న్యాయం జరగడం లేదు. పని చేసే ఎంప్లాయిస్‌కు త్రాగటానికి నీరు, ఎలక్ట్రిఫికేషన్ ఏదీ లేదు. కాంగ్రెస్ గవర్నమెంట్ వుండగా కూడా ల్యాండ్‌ను లీజ్‌కు యివ్వడం వల్ల యిప్పుడు యూనివర్శిటీ ల్యాండు చాలా తక్కువ అయింది. కబ్జాలు జరగకుండా వైస్ ఛాన్సలర్ ఈ మధ్య బౌండరీ వాల్ కూడా కట్టించారు. యూనివర్శిటీ లాండును కబ్జా చేసి అప్పిగూడా అనే బస్తీ కూడా తయారయింది. మతం పేరు మీద నిర్వహించే స్కూల్సు కొరకు సెక్యులర్ గవర్నమెంట్ పర్మిషన్ యివ్వకూడదు.

(శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్ :— నా పర్మిషన్ లేకుండా యిష్టం వచ్చినట్లు మాట్లాడటానికి వీలు లేదు.

ఉ॥ 9-30 శ్రీ వి. శ్రీరాములు :— ఇప్పుడు యూనివర్శిటీలో సత్యసాయిబాబా స్కూలు పెట్టడానికి స్థలం ఇచ్చిన విషయంలో- ఈ రోజు గల యూనివర్శిటీ వాతావరణంలో, ఈ భౌతిక వాతావరణంలో కనీసం ఈ డివోషన్ అనేదానికి....

శ్రీ పి. వెంకటపతి :— డివోషన్ ఏమిటి? కుదరదు....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— మీ పాయింట్ మీరు చెప్పారు. వారి పాయింట్ వారిని చెప్పనివ్వండి. వారి నోరు ఎందుకు నొక్కుతారు మీరు?....

శ్రీ వి. శ్రీరాములు :— చదువుతో పాటు కొంత డివోషన్, డివైన్ థింకింగ్‌గల లైన్ ఉంది. మన దేశ సంస్కృతికి అనుకూలమైన లైన్. ఈ రోజు గల వాతావరణంలో డివోషన్ బదులు డీప్ ఓషన్‌లో, డివైన్ బదులు డీప్ వైన్‌లో మునిగిపోవడం జరుగుతోంది. సక్రమంగా ఇన్‌స్టిట్యూషన్ పెట్టడం జరుగుతుందనే ఉద్దేశంతో యూనివర్శిటీ అధికారులు అనుమతి నిచ్చారా? ఒకవేళ అనుమతి ఇచ్చి ఉంటే ఎటువంటి తప్పులేదని మా అభిప్రాయం.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్) :— ఇది చాలా విచార కరమైన ప్రశ్న. ప్రభుత్వం వారు నమ్మి, విశ్వసించి చేశారు కనుక, సమాధానం వచ్చింది కనుక పెద్దగా కామెంట్ అవసరంలేదని తమరు కూడా ఒక రకంగా పరోక్షంగా చెప్పడం మరింత....

మిస్టర్ స్పీకర్ :— కామెంట్ కాదు. క్వశ్చన్ వేసిన దానికి ఆన్సర్ వచ్చింది. వారు ఒప్పుకున్నారు. వారు చేసింది తప్పా, ఒప్పా అనేది డిసైడ్ చేయవలసింది ప్రజలు. ప్రజలకు వదిలేయాలి. క్వశ్చన్ చెయ్యడానికి ఫర్దర్‌గా మనకేం అధికారం ఉంటుంది?

(ఇంటరప్షన్)

శ్రీ నాయిని నరసింహారెడ్డి :— ప్రభుత్వం తప్పుచేస్తే అడిగే అధికారం మనకు లేదా?

మిస్టర్ స్పీకర్ :— జరిగిందని ఒప్పుకున్న తరువాత ప్రజలు చూసుకుంటారు కదా?

శ్రీ పి. వెంకటపతి :— తప్పు అని చెప్పే అవకాశం ఎక్కడుంది? ఇక్కడే కదా?

(ఇంటరప్షన్)

శ్రీ మహ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా! నేను చెప్పేది పూర్తి కాలేదు. తమరు అడ్డం వచ్చారు. ఇది 100 సంవత్సరాల ప్రాస్పెక్ట్స్‌ని దీనికి అడ్డు పెట్టుకుని ఆ అవరణ నిర్దేశించడం జరిగింది. నాకంటే మీకు ఎక్కువ తెలుసు. హైదరాబాదు సంస్థానంలోగల వారు మీరు. దీనిని బిట్స్‌వైజ్‌గా ప్రీవియస్‌గా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఒరుగుతోంది. జరిగిన దానికి రక్షణ కల్పించడం కాదు. ఇది ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌కి ఇచ్చినా, ఆ స్థలం ఇవ్వడం ఏమిటి? వేరే లేదా? ఉన్నచోట ఇవ్వవచ్చును కదా? ఆ పని పూర్తి చేయవచ్చు. కనుక తమరు సానుభూతితో విచారించి ఆ భూమిని తిరిగి వాపసు ఇప్పించ వలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కనుక దీని విషయంలో వేరే రకంగా తాను చేసిన పనిని సమర్థించడానికి ప్రయత్నం చేస్తే, భావ్యంగా ఉండదు. అంత తేలికయిన విషయం కాదు. దీనిమీద ఎంతో రియాక్షన్ ఉంటుంది. సంబంధిత ఎం. ఎల్. ఎ. నరసింహారెడ్డిగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :— ఆన్సర్ వచ్చిన తరువాత ఫర్దర్‌గా ప్రొసీడ్ కావడం....

(ఇంటరప్షన్)

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అది పంచకుండా నిర్దేశించవలసిన అవసరం మన మీద ఉంది.

మిస్టర్ స్పీకర్ :— క్వశ్చన్ అవర్ ప్రారంభమయి ఒక గంట అయిపోయింది.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— రజబ్ ఆలీ గారి ప్రశ్నకు సమాధానం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— ఇప్పిస్తాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— రజాబ్ ఆలీగారు, వెంకటపతి గారు చెప్పారు. నాకు కూడా అదే విశ్వాసం ఉండేది....

శ్రీ పి. వెంకటపతి :— మంత్రుల తరఫున సభ్యులు సమాధానం ఇవ్వడాన్ని మీరు అనుమతిస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ :— అప్పుడప్పుడూ బాపిరాజుగారు మంచి సలహాలు ఇస్తారు. కనుక ఏదైనా మంచి సలహా ఇస్తారేమోనని....

శ్రీ పి. వెంకటపతి :— పాడు సలహా ఇస్తారు. ఆయన సలహా నాకు నచ్చదు.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— ఆస్థికుల సంఖ్య ఎక్కువగా ఉందని తెలిసినదే.

శ్రీ కె. బాపిరాజు :— వెంకటపతి గారు, రజాబ్ ఆలీగారు అన్నట్లు నాకూ ఆ స్కూల్స్ మీద విశ్వాసం ఉండేది కాదు. కానీ స్వయంగా నేను చూసిన తరువాత- ఏ రకంగా సపోర్టు చేయాలి అనేది వస్తే, సంపూర్ణంగా సపోర్ట్ చేయవలసి వస్తుంది.

శ్రీ పి. వెంకటపతి :— మేము ఆ రకంగా స్కూల్స్ మీద కామెంట్ చెయ్యలేదు. ఆ స్థలం ఇవ్వరాదని మాత్రం చెప్పాము.

శ్రీ కె. బాపిరాజు :— ఆ ఉభయులూ కూడా ఆ సంస్థలు చూసిన తరువాత తప్పకుండా మీకు సహకరిస్తారని నా ఆశ.

శ్రీమతి వై. సీతాదేవి :— అధ్యక్షా! ఒక ముఖ్యమైన విషయం మనవి చేస్తాను. 1988లో హషీంఅలీగారు సెక్రటరీగా ఉన్నారు. ఇకముందు ఇటువంటి విధానాలకు తావు ఉండదు....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— (మంత్రిగారితో) వాలంటరీగా చెబుతున్నారు మీరు. నెమ్మదిగా చెప్పండి.

శ్రీమతి వై. సీతాదేవి :— ఇక ముందు ఈ రకంగా చేయకూడదనీ నిర్ణయించడం జరిగింది. సర్వే చేయడం జరిగింది. ల్యాండ్ ప్రాపర్టీ సర్వే చేశారు. కాంపౌండ్ వాల్ కట్టడం జరుగుతోంది. ఆ స్కూలు విషయంలో పర్‌ఫెక్ట్‌గా ఉంది. రన్నింగ్ కండిషన్‌లో ఉంది.

రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం

185—

*9490 — శ్రీ ఎం. కాశిరెడ్డి :— ఆర్థిక , విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో ఎక్కువ థర్మల్ విద్యుత్ కేంద్రాలను నిర్మించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా ;

(ఆ) ఐనచో, అందుకొరకు ఏ ప్రాంతాలను ఎంపిక చేశారు ?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎం. రాజయ్య) :— (అ) అవునండి.

(ఆ) ఈ క్రింది ప్రదేశాలు ఎంపిక చేయడం జరిగింది.

1. పశ్చిమగోదావరి జిల్లాలో విజ్జేశ్వరం వద్ద గ్యాస్ ఆధారంగా కంబైండ్ సైకిల్ థర్మల్‌పవర్ స్టేషను (3 × 33 ఎం.డబ్ల్యు).
2. కడప జిల్లాలో ముద్దనూరు థర్మల్ విద్యుత్ కేంద్రం (2 × 210 ఎం. డబ్ల్యు.)
3. విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం, 3వ దశ (1 × 500 ఎం. డబ్ల్యు.)
4. విశాఖపట్టణం దగ్గర కోల్ బేసుడు థర్మల్ పవర్ స్టేషను (2 × 500 ఎం. డబ్ల్యు.)
5. గోదావరి బేసినులో గ్యాస్ ఆధారంగా కంబైండు సైకిలు స్టేషను 2 వ దశ (3 × 90 ఎం. డబ్ల్యు.)

శ్రీ సిహెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు) :— కాకినాడ వద్ద 800 మెగావాట్ల విద్యుత్ థర్మల్ కేంద్రాన్ని కడతామని పార్లమెంటులో విద్యుత్ శాఖ మంత్రి గారు చెప్పారు. దానికి సంబంధించిన నివేదిక ఏదైనా రాష్ట్రం పంపిందా ? రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రపోజల్‌ని సెంట్రల్ గవర్నమెంటు అడిగిందా ? ఆ వివరాలు చెబుతారా ?

శ్రీ ఎం. రాజయ్య :— కాకినాడ దగ్గరలో చేయుడానికి ఎయిత్ ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో, నైన్త్ ఫైవ్ ఇయర్ ప్లాన్‌లో ఎంటర్ చేయాలి కాబట్టి దానిని తయారు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన 800 మెగావాట్ల విద్యుత్ థర్మల్ కేంద్రాన్ని స్థాపించడానికి ఎన్. టి. పి. సి. ప్రపోజల్‌కు పంపడం జరిగింది.

రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఖనిజ వాయువు పరిమాణం

186—

* 10888—సర్వశ్రీ సి. విఠల్ రెడ్డి, జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట) యు. నారాయణరావు (మునుగోడు) :— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఖనిజ వాయువు పరిమాణాన్ని గూర్చి భారత ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడిగిందా :

(ఆ) రాష్ట్రం తన అవసరాలను తీర్చుకొనటానికి అనుమతించిన తర్వాత వాయువు,మూనెల మిగులు పరిమాణాన్ని మాత్రమే ఇతర ప్రాంతాలకు అనుమతించవలసిందిగా కూడా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందా ;

(ఇ) ఈ విషయంలో భారత ప్రభుత్వం నుండి ఎట్టి ప్రత్యుత్తరం అందినది ?

Minister for Small Scale Industries (Sri Bashiruddin Babu Khan) :— (a) and (b) According to projections made by O.N.G.C., 5.30 M.M.C.M.D. of natural gas is expected to be produced from Krishna Godavari Basin by 1995. The State Government have requested the Union Government to earmark the entire production of natural gas for setting up fertiliser and power plants in the State of Andhra Pradesh.

In addition, Government have requested for earmarking small quantities for domestic gas supply in urban areas and for such of the industries where natural gas is required as premium fuel.

(c) The Union Government has made the following commitments :—

(i) Approximately 0.60 M M C M D for Power generation by Andhra Pradesh State Electricity Board and for a number of small industries located along Narasapur - Kovvur pipeline.

(ii) 1.10 M.M.C.M.D. for M/s Nagarjuna Fertilisers and Chemicals Limited.

As regards additional commitments, the Union Government have informed that a decision will be taken as and when firm figures of production become available from O.N G.C.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— కేంద్ర ప్రభుత్వం వారు 0.60ఎం.ఎం.సి. ఎం.డి. లు ఇచ్చేందుకు ఒప్పుకొన్నారు. దాని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నారు? బడ్జెటు కేటాయింపు ఎంత ? అదే విధంగా మెసర్సు నాగార్జున కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్సు లిమిటెడ్ కూడా 1.10 ఎం.ఎం.సి.ఎం.డి. లు విడుదల చేయడానికి ఒప్పుకొన్నారు. ఆ ఫ్యాక్టరీ దానిని ఉపయోగించేందుకు ఏమిచర్యలు తీసుకొన్నారు? వివరాలు చెబుతారా?

Sri Bashiruddin Babu Khan :— A. P. S. E. B. is going to utilise 4 lakhs cubic meters of gas for the Vijjeswaram Power Station. Among the other industries that have been ear-marked.........

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— కేంద్ర ప్రభుత్వం మనకు ఎంత అనుమతించింది ? బడ్జెటు కేటాయింపులు ఎంత ? విజయవాడ మీరు తీసుకు వెళ్ళేటందుకు, దానిని ఉపయోగించడానికి మీ కార్యక్రమం ఏమిటి ? 0.60 ఎం. ఎం. సి. ఎం. డి. లు ఉపయోగించడానికి మీరు ఏమి చర్యలు తీసుకొన్నారు ? అలాగే ఇంకొక ఫ్యాక్టరీకి 1.10 ఎం.ఎం.సి.ఎం.డి. లు ఇచ్చేది ఉపయోగించడానికి ఏమి చర్యలు తీసుకొన్నారు ?

Sri Bashiruddin Babu Khan :—The allocation of gas as demanded by these industries, has been made by the Central Government. Out of the available 0.60 M.M.C.M.D., 0.40 M M. C. M. D. has gone to the production of gas and the balance O.20 M. M. C. M. D. is going for the use of the industries Nagarjuna Fertilizers is among the industries; but, they are not going in production for quite some time.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— ఇచ్చే దానిని, కేంద్ర ప్రభుత్వం అనుమతించిన దానిని కూడా ఉపయోగించడం లేదు. ఏమి చర్యలు తీసుకొంటున్నారు, బడ్జెటులో ఎంత ప్రొవైడ్ చేసారు ?

Sri Bashiruddin Babu Khan :— I have already said, Messers. Delta Paper Mills at Bhimavaram they have been allocated 28,000....

శ్రీ ఎం. బాగారెడ్డి :— సభ్యులు వేసే ప్రశ్న మంత్రిగారికి అర్థం కాలేదని విఠల్ రెడ్డి గారి ఆవేదన.

Sri Bashiruddin Babu Khan : — I am giving the details of the utilisation by the industries for their use.

شری سی - ایچ - وٹھل ریڈی :— سنٹرل گورنمنٹ نے ۰.٦ ایم ایم سی کے استعمال کرنے کیلئے اجازت دی ھے - اس کیلئے آپ نے کتنا بجٹ مختص کیا ھے - اس پر کیا کار روائی کیجارہی ھے -

Sri Bashiruddin Babu Khan :— The question of State Government utilisation is not there. These are the ear-marked industries which have asked for this gas-I have got the list of them.

Mr. Speaker :— What he wants to know is, when the sanction is made and utilisation is not there, what steps the Government has taken ?

Sri Bashiruddin Babu Khan :— Utilisation is on. The pipeline has been completed from Narasapur to Kovvur for 72 kms. Out of that, right now, it has already been allocated. If you want I will furnish.

Mr. Speaker :— Please place them on the Table of the House.

ఇ. ఇ. సి. సహాయంతో చేపట్టిన పథకాలపై షరతులను విధించుట

187—

*9332 - సర్వశ్రీ సి హెచ్. విద్యాసాగరరావు, ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఇ.ఇ.సి. (యూరో ఆర్థిక సమాజం) పథకాల క్రింద పరిశీలనలో నున్న సాగునీటి ప్రాజెక్టులలో కొన్నిటికి ప్రభుత్వం కొన్ని షరతులను విధించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ షరతులను ఉపసంహరించుకొనుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా;

(ఇ) లేనిచో, అందుకు గల కారణములేవి ?

చిన్నతరహా సాగునీటి మంత్రి (శ్రీ జి. నాగిరెడ్డి) :— (అ) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎటువంటి షరతులను విధించలేదు. అయితే ఐరోపా ఆర్థిక సమాజం, భారత ప్రభుత్వం మధ్య కుదిరిన నెం. ఎల్ఎ/84/10 ఒప్పందంలో నిర్ణయించిన కొన్ని షరతులు ఐరోపా ఆర్థిక సమాజం పథకాలకు వర్తిస్తాయి. వీటిని అమలుపరచవలసి ఉంది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఈ ఇ.ఇ.సి. స్కీమ్స్ కరీంనగర్ జిల్లాలో, నా నియోజకవర్గంలో శాంక్షన్ చేయబోయేటప్పుడు ముఖ్యమంత్రి గారు కొన్ని రెస్ట్రిక్షన్స్ పెట్టారు. ఈ మూడు ప్రాజెక్టుల మీద - రైతు భూమి సేకరణ యిచ్చే కాంపెన్సేషన్ ఫోర్‌గో అయ్యేట్లు on that condition, these three projects were sanctioned. Perhaps, the Minister is not aware of it. Fortunately, the Chief Minister has also revised and to that effect, a letter was also written to me. కాబట్టి ఆ సమస్య యిప్పుడేమీ లేదు. రెస్ట్రిక్షన్స్ కూడా రిలాక్స్ చేశారు. ఇ. ఇ. సి. ప్రాజెక్ట్సు కరీంనగర్ జిల్లాలో చాలా సక్సెస్‌ఫుల్‌గా ఇరిగేషన్ డిపార్టుమెంటువారు చేస్తున్నందుకు మంత్రిగారు అభినందనీయులు.

మిస్టర్ స్పీకర్ :—దెన్ వెరీ గుడ్.

వరకట్నపు చావులు

188—

*10548 - సర్వశ్రీ ఎన్. జనార్థనరెడ్డి (నాగర్ కర్నూల్) :— పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి), కె. ఆదెన్న :—అంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1988 జనవరి నుండి 1988 సెప్టెంబరు వరకు రాష్ట్ర వ్యాపితంగా ఎన్ని వరకట్నపు చావులను పోలీసులు నమోదు చేశారు;

(ఆ) నేరస్థులపై ఎన్ని కేసులు దాఖలు చేయబడ్డాయి ;

(ఇ) 30-9-1988 నాటికి ఆ కేసులు ఏఏ దశలో నున్నాయి ?

హోంశాఖ మంత్రి (ఏ. మాధవరెడ్డి) :— (అ) 230

(ఆ) 101 కేసులలో ఛార్జిషీటులను దాఖలు చేయడం జరిగింది.

(ఇ) 3 కేసులను కొట్టివేయడమో లేదా త్రోసిపుచ్చడమో జరిగింది. 98 కేసులు విచారణలో వున్నాయి. 129 దర్యాప్తులో ఉన్నాయి.

శ్రీ కె. ఆదెన్న :—మంత్రిగారు 230 కేసులు నమోదు అయ్యాయని అన్నారు. 130 కేసులలో చార్జిషీటులను దాఖలు చేశామన్నారు. మిగిలిన వాటిలో దర్యాప్తు చేయడానికి ఎందుకు ఆలస్యం జరిగింది? వరకట్న మరణాల కేసులను త్వరగా దర్యాప్తు చేస్తారా? ఏమి చర్యలు తీసుకొంటారు? సెప్టెంబరు నుంచి 230 చావులు నమోదు అయ్యాయని వారు ఒప్పుకొన్నారంటే ఈ చావులు ఎంత తీవ్రంగా ఉన్నాయో ఆలోచించండి. వీటి విషయంలో త్వరగా దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—గత సంవత్సరం 1988 జనవరి నుండి సెప్టెంబరు వరకూ రాష్ట్రం అంతా 230 కేసులు నమోదు అయ్యాయి. అందులో 101 కేసులు చార్జిషీటును దాఖలు చేయడం జరిగింది. 98 కేసులు విచారణలో ఉన్నాయి. 129 దర్యాప్తులో వున్నాయి. ముఖ్యంగా దర్యాప్తులు ఆలస్యం కావడానికి కారణం డాక్టర్ సర్టిఫికెట్లు, విట్నెస్‌ల విషయంలో సరిగా లేనందున కొద్దిగా ఆలస్యం అవుతోంది. అయినప్పటికీ చాలా త్వరగా చేయడానికి తగిన చర్యలు వెంటనే తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ కె. ఆదెన్న :—90 రోజులలో చార్జిషీటు దాఖలు చేయాలి కదా ?

మిస్టర్ స్పీకర్ :—దానికికాదు. 90 రోజులలో చార్జిషీటు దాఖలు చేయకపోతే బెయిల్ యివ్వడానికి అవకాశం ఉంటుంది. అంతే.

పురపాలక సంఘాలలో భూములను కేటాయించుటపై నిషేధము

189—

*10141 - శ్రీ టి. చెంచురెడ్డి (శ్రీకాళహస్తి) :— రెవెన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) బీదవారు ఇళ్లు నిర్మించుకున్న ప్రభుత్వ భూములను, ఆంధ్ర ప్రదేశ్‌లోని పురపాలక పట్టణాలలో ఇళ్ళస్థలాల పట్టాలను మంజూరు చేయుటకు నిషేధం వున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో, నిషేధాన్ని ఎత్తివేయుటకు ప్రభుత్వం పరిశీలిస్తుందా?

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి) :— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ టి. చెంచురెడ్డి :—అధ్యక్షా! రాష్ట్రంలో వున్న అన్ని మునిసిపాలిటీలలోని పేదవారు వేసుకొన్న జాగాలకు అన్ అబ్జక్షనబుల్ ఎంక్రోచ్‌మెంటును రెగ్యులరైజ్ చేయాలని అనాటి రెవిన్యూ మంత్రి శ్రీనివాసులురెడ్డి గారు ఆర్డర్సు వేసిన విషయం వాస్తవమేనా? ఆ తరువాత దానిని అబేయన్స్‌లో పెట్టి 1987 వ సంవత్సరంలో ఏ మునిసిపాలిటీ కూడా పట్టాలు యివ్వకూడదు అని ఒక నిర్ణయం తీసుకొని ఒక జి. ఓ. ఇస్యూ చేయడం వాస్తవమేనా? శ్రీకాళహస్తి పట్టణంలో మూడువేలమంది హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులకు సంబంధించి, వారు యిళ్లు వేసుకొని 30,40 సంవత్సరాలనుంచి కాపురం వుంటున్న ఇళ్ళకు కూడా పట్టాలు యివ్వకుండా వున్నారు. ఎన్నోసార్లు నేను గత అసెంబ్లీ మార్చి సెషన్‌లో, అగస్టు సెషన్‌లో ఇప్పుడు ఈ సంవత్సరం మార్చి సెషన్‌లో కూడా అడగడం జరుగుతోంది. ఇంతవరకూ పట్టాలు యివ్వకుండా వుండడం నిజంగా అన్యాయం. ముఖ్యమంత్రిగారు పోయిన సంవత్సరం జనవరి నెలలో శ్రీకాళహస్తి పట్టణంలో పబ్లిక్ మీటింగ్‌లో పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని హామీ యిచ్చారు. నేను 22-2-1988 లో సి.ఎం. గారికి, సి.యస్. గారికి వ్రాసిన ఉత్తరాల మేరకు వారు జవాబు కూడా యివ్వడం జరిగింది. పోయిన సంవత్సరం అగస్టు నెలలో మహేంద్రనాథ్‌గారు అనాటి ఫైనాన్స్ మినిష్టర్‌గారు ముఖ్యమంత్రి తరఫున పూర్తిగా పట్టాలు యివ్వడం ఇమీడియట్‌గా జరుగుతుందని ఫ్లోర్ ఆఫ్ ది హౌజ్‌లో హామీ యివ్వడం కూడ జరిగింది. ఈ హామీని అమలు చేస్తారా? ఎన్నిరోజులలోపల పట్టాలు యిస్తారు? ఒక నెల లోపల యివ్వకపోతే నేను ఏప్రిల్ 15 వ తేదీ ఆమరణ నిరాహారదీక్ష చేయడానికి సిద్ధం అవుతున్నాను. ఈ విషయంలో మంత్రివర్యులు దానిని క్లారిఫై చేసి ఇమీడియట్‌గా పట్టాలు యిచ్చేటట్లు ఉత్తర్వులు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

ఉ॥ 9-50

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, కార్పొరేషన్‌లలో కూడా పేదవారికి ఇండ్ల స్థలాలు యిచ్చే కార్యక్రమంలో గత ప్రభుత్వంలో 1978-82 వ సంవత్సరంలో కొన్ని జి.ఓ.ల ద్వారా బాన్ ఇంపోజ్ చేయడం జరిగింది. తరువాత ఈ ప్రభుత్వం అక్కడ వున్న ఆంక్షలలో కొన్ని రిలాక్సేషన్స్ యిచ్చి 1985 వ సంవత్సరంలో అదే విధంగా 1986 వ సంవత్సరంలో కూడా ఆ బ్యాన్‌ను కొంచెము తగ్గించింది. బ్యాన్ పెట్టిన విషయం వాస్తవమే. అయితే వారు చెప్పినట్లు 1987 వ సంవత్సరంలో ఆంక్షలు పెట్టారనేది యధార్థంకాదు. 6-10-1987వ తేదీన ఈ బ్యాన్‌ను రిలాక్స్ చేయడం జరిగింది. పట్టణ ప్రాంతాలలో పేదవర్గాలవారికి, బలహీనవర్గాలవారికి గృహ వసతి కల్పించడం కోసం అవైలబుల్‌గా వున్న ప్రభుత్వ భూములు యిచ్చేదానికి ఆ బ్యాన్‌ను లిఫ్ట్ చేయడం జరిగింది. తరువాత 26-12-1988 వ

తేదీన ఒక జి.ఓ. యివ్వబడింది. పట్టణ ప్రాంతాలలో ఎవరయితే ప్రభుత్వ భూములలోకాని, మునిసిపల్ భూములలోకాని అయిదు సంవత్సరాలుగా అనుభవిస్తూ వున్నారో వారికి అభ్యంతరం లేకుండా వుంటే, ఆక్రమణలో ఏదయినా వేరే విధంగా స్థలాన్ని వుపయోగించుకొనే దానికి అభ్యంతరం లేకుండా వుంటే అలాంటివాటికి పట్టాలు యివ్వాలని, ఒకవేళ అభ్యంతర కరమైన స్థలాలలో వారు వుంటే ఆల్టర్నేటివ్ స్థలాలు యిచ్చిన తరువాతనే వారిని ఖాళీ చేయించాలని స్పెసిఫిక్‌గా ఉత్తర్వులు యివ్వడం జరిగింది. ఎక్కడయితే ప్రభుత్వ భూములు లభ్యం అవుతాయో అక్కడ బలహీనవర్గాల వారికి పట్టాలు యివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని వారు ఆలస్యం చేస్తూ వున్నారనే దానిమీద మేము చర్య తీసుకొంటామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ టి. చెంచురెడ్డి :— టైమ్ లిమిట్ చెప్పమనండి.

శ్రీ ఎం. బాగారెడ్డి :—మంత్రిగారు మొదటిదానికి నో, రెండవదానికి నో, తరువాత దానికి యస్ అనే విధంగా సమాధానం వచ్చింది. సంతోషం.

One Hon. Member :—Sir, are you allowing him a supplementary ?

Mr. Speaker :— No, I am not allowing him to put the Supplementary. He is only explaining, which I have permitted.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—1987 వ సంవత్సరంలో బ్యాన్ లిఫ్ట్ చేశాము. ఇప్పుడు బ్యాన్ వున్న ప్రసక్తే లేదు. అందుకని లేదని చెప్పాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—ఇప్పుడు గత శాసనసభలో మహేంద్రనాథ్‌గారు కూడా ఇదే విధంగా ఇండ్లులేని బీదలకు పట్టాలు ఇస్తామని చెప్పారు. శ్రీకాళహస్తి విషయంలో ముఖ్యమంత్రిగారికి లెటర్ వ్రాయడం జరిగింది.

Mr. Speaker :—That has already been stated so. I am not allowing further supplementary. He has given the deadline of 15th April, and the Government need not answer to that.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :— వారు ఏదో ఏప్రిల్ 15 వ తారీఖు లోపల యివ్వకపోతే అమరణ నిరాహారదీక్ష సాగిస్తానని మిత్రులు చెంచురెడ్డిగారు చెప్పారు. మరి అది ప్రభుత్వానికి సమ్మతమైనదా ? మరొక ప్రాణాన్ని ఏమైనా ఈ ప్రభుత్వం బలిగొంటుందేమో ? కాబట్టి మీరు రక్షణ యివ్వవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను.

స్వచ్ఛంద సేవా సంస్థలకు బియ్యం సరఫరా

190—

*8410 - శ్రీ వై. రామకృష్ణుడు (తుని) :— ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) బిచ్చగాళ్ళు, దిక్కులేనివారు మరియు అనాథలను పోషించుటకు ప్రభుత్వం స్వచ్ఛంద సేవాసంస్థలకు బియ్యాన్ని యితర ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి ?

పౌరసరఫరాలశాఖ మంత్రి (శ్రీ జి. నారాయణప్ప) :— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

27-2-1989 వ తేదీ నుండి వాయిదాపడిన ప్రశ్న

గ్రామీణ క్రీడల అభివృద్ధి

43—

*8347 - శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి (ఆర్మూరు) :— సమాచార మరియు సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర క్రీడా మండలి స్థానంలో ఏర్పాటు చేసిన నూతన సంస్థ పేరేమి ;

(ఆ) రాష్ట్ర క్రీడా మండలికి అనుబంధముగానున్న వివిధ క్రీడా సంస్థలకు ప్రభుత్వం 1986-87 సంవత్సరంలో ఇచ్చిన ఆర్థిక సహాయం ఎంత;

(ఇ) గ్రామీణ క్రీడల అభివృద్ధికి తీసుకున్న చర్యలేమి?

క్రీడల యువజన సర్వీసులశాఖ మంత్రి (శ్రీ కె. వివేకానంద) :—(అ) రాష్ట్ర క్రీడామండలి స్థానే ఆంధ్రప్రదేశ్ క్రీడా సంస్థను 1-11-87 తేది నుండి ఏర్పాటు చేయడం జరిగింది.

(ఆ) అమలులో ఉన్న పథకాలు అంటే గ్రామీణ క్రీడలు మహిళా క్రీడలు, గిరిజన క్రీడలు, ఈత కొలనులు, ఇండోర్ స్టేడియంలు మున్నగువాటి నిర్మాణం, నిర్వహణ ఖర్చు కోసం ఆంధ్రప్రదేశ్ క్రీడామండలికి 1986-87 లో ప్రభుత్వం 105 లక్షల మొత్తాన్ని మంజూరు చేసింది. ఈ మొత్తంలో నుండి ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి 1986-87 లో ప్రతి జిల్లా క్రీడా మండలికి 40 వేల రూపాయల నగదును, 10 వేల రూపాయల విలువగల క్రీడా సామగ్రిని ఇచ్చింది.

(ఇ) భారత క్రీడా సంస్థ 1973, సంవత్సరం నుండి అఖిల భారత గ్రామీణ క్రీడల టోర్నమెంట్లు నిర్వహిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి (ఇప్పటి ఆంధ్రప్రదేశ్ క్రీడా సంస్థ) ఈ టోర్నమెంట్లలో పాల్గొనడానికి రాష్ట్ర గ్రామీణ బృందాలను పంపుతున్నది. భారత క్రీడా సంస్థ నవరించిన విధానాన్ని అనుసరించి ఈ క్రింది ఆటలలో ఆంధ్రప్రదేశ్ క్రీడా సంస్థ గ్రామీణ ఆటలపోటీలను నిర్వహిస్తున్నది:

గ్రూప్ 1	—	అథ్లెటిక్స్
గ్రూప్ 2	—	జిమ్నాస్టిక్స్
గ్రూప్ 3	—	వాలీబాల్, ఫుట్‌బాల్
గ్రూప్ 4	—	కబాడి

మండల స్థాయి గ్రామీణ ఆటల పోటీలను, జిల్లా స్థాయి గ్రామీణ ఆటల పోటీలను నిర్వహించవలసిందిగా జిల్లా క్రీడా సంస్థలన్నింటికి ఆంధ్రప్రదేశ్ క్రీడాసంస్థ తెలియజేసింది. ఇందుకుగాను ఆ సంస్థ నిధులను విడుదల చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ క్రీడా సంస్థ 1987-88, 1988-89 సంవత్సరాలలో గ్రామీణ ఆటలను ఏర్పాటుచేసి నిర్వహించాలని ప్రతిపాదించింది.

ఈ సంస్థ సైవాసిక గ్రామీణ కోచింగ్ క్యాంపులను కూడ నిర్వహిస్తున్నది.

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి :— మంత్రిగారి సమాధానంలో నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు అథారిటీ రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడలు ఏమిటి? ప్రభుత్వం ఇచ్చే డబ్బును జిల్లా క్రీడా మండలికి ట్రాన్స్‌ఫర్ చేశామని చెబుతున్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలను ఎక్కడనిర్వహించారు? వారి ఆధ్వర్యంలో ఏమిచేశారు? ఇది నా ప్రధాన ప్రశ్న దీనికి జవాబు రావాలి. రెండవది ఈ రాష్ట్రంలో స్పోర్ట్సు అసోసియేషన్ మాత్రమే క్రీడలను నిర్వహిస్తున్నది. కానీ స్పోర్ట్సు అథారిటీ వాళ్లు రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు క్రీడలను నిర్వహించలేదు. స్పోర్ట్సు అథారిటీ కూడ క్రమపద్ధతిలో క్రీడలను నిర్వహించే స్పోర్ట్సు క్యాలండర్ ఏమయినా తయారు చేశారా? తయారు చేస్తే దాని ప్రకారము ఎప్పుడెప్పుడు ఏ ఏ క్రీడలు జరుగుతున్నాయో వివరాలు చెప్పాలి. మూడవది ఈ స్పోర్ట్సు అథారిటీకి సంబంధించిన క్రీడలను లాల్‌బహదూర్ స్టేడియం ఆవరణలో ఫతే మైదాన్ క్లబ్ వారు నిర్వహిస్తున్నారు. దీని వలన చాలా మంది క్రీడాకారులకు అక్కడ ప్రాక్టీస్‌కు వెళ్ళినప్పుడు ఇబ్బంది కలుగుతున్నదని ఫిర్యాదులు చేశారు. దానిని తొలగించే అవకాశం ఏమయినా ప్రభుత్వానికి వుందా? ఈ మూడు ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె. వివేకానంద :— స్పోర్ట్సు అథారిటీ వారు ఏవిధమైన క్రీడలను ఉ. 10-00
నిర్వహించడంలేదనేది సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే గ్రూప్ నాలుగు నేషనల్స్‌ను మన స్పోర్ట్సు అథారిటీ, స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఇండియా సహకారంతో గుంటూరులో నిర్వహించడం జరిగింది. లాల్ బహదూర్ స్టేడియంలోని ఫతే మైదాన్ క్లబ్‌ను ప్రయివేటు వారికి పర్మిషన్ ఇవ్వడం నిషేధించబడింది. ఫతే మైదాన్ క్లబ్‌కు ఆల్టర్నేటివ్ సైట్ చూపి వేరే చోటకు మార్చాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంది.

శ్రీ ఎ. మహీపాల్ రెడ్డి :— ఎసోసియేషన్స్‌కు ఏవిధమైన సహాయం అందచేస్తున్నారు?

శ్రీ కె. వివేకానంద :— 1986-87 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు అథారిటీ 2,30,400 రూపాయలు క్రీడా సంస్థలకు మంజూరు చేయడం జరిగింది. 1986-87, 1987-88, 1988-89 సంవత్సరాలలో స్పోర్ట్సు అథారిటీ జిల్లా అథారిటీస్ నుండి ప్రతిపాదనలు తెప్పించుకుని స్పోర్ట్సు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారికి నిధులను మంజూరు చేయడం జరిగింది. 1986-87 సంవత్సరంలో క్రీడా సంస్థలన్నింటికి 2,30,400 రూపాయలు మంజూరు చేయడం జరిగింది. 1987 లో నవంబరులో క్రీడా అథారిటీ అనేది ఏర్పాటు చేసిన పిదప గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎసోసియేషన్స్ అన్నిటిని క్రమబద్ధీకరణ చేయాలనే ఉద్దేశం కలిగింది. క్రీడా సంస్థలు సక్రమంగా పని చేస్తూ సక్రమంగా ఆడిట్ జరుగుతూ వున్నప్పుడు వాటిని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు కౌన్సిల్ గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— డిస్ట్రిక్ట్ స్పోర్ట్సు అథారిటీస్‌కు ఇచ్చే గ్రాంట్స్ క్రితం సంవత్సరం, ఈ సంవత్సరం రిలీజ్ చేశారా? ప్రతి జిల్లాకు ఎంతెంత ఇస్తున్నారు? 1987-88 సంవత్సరంలో రిలీజ్ చేశారా? చేస్తే ఎంత చేశారు? ఆ డబ్బును ఏవిధంగా వినియోగించాలో ఏమైనా గయిడ్ లైన్స్ ఇచ్చారా? డిస్టిక్ట్ స్పోర్ట్సు కౌన్సిల్ నుండి రూరల్ స్పోర్ట్సుకు సహాయం రావడం లేదు. పేదవారు ఉత్సాహంగా వున్న వారు స్వంత డబ్బులు ఖర్చు పెట్టుకుంటున్నారు. డబ్బు లేని వారు ప్రతిభ వున్నా పాల్గొనలేకపోతున్నారు. న్యూట్రిషన్ ఫుడ్ వారికి ఏర్పాటు చేస్తారా? ఉదాహరణకు కాకినాడలో వెయిట్ లిఫ్టింగ్ బాగా ప్రాక్టీసు చేస్తున్నవారు వున్నారు. కాని దురదృష్టవశాత్తూ వారికి సరైన ఎక్విప్‌మెంట్ లేదు. స్పోర్ట్సు కౌన్సిల్ తరఫున ఒక కోచ్ వున్నారు. అక్కడ నేర్చుకునే వారికి న్యూట్రిషన్ ఫుడ్ ఇస్తే వారు దారుఢ్యంగా వుంటారు. అలాగే సివిల్ సర్వీసెస్‌లో పనిచేసే ఉద్యోగులకు కూడా సౌకర్యాలు కలుగచేస్తారా?

శ్రీ కె. వివేకానంద :— జిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ నుంచి ప్రతిపాదనలు వస్తాయి. వారికి అక్కడ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అందుకు నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :— డిస్ట్రిక్ట్ స్పోర్ట్సు కౌన్సిల్స్‌కు ఇదివరలో యియర్లీ ఎలాట్‌మెంట్ వుండేది. గతంలో లక్షరూపాయలు ఇచ్చేవారు. అది ఇప్పుడు కంటిన్యూ చేస్తున్నారా? లేక విత్‌డ్రా చేశారా?

శ్రీ కె. వివేకానంద :— గతంలో 1986-87, 1987-88 లలో 40 వేలుకి పదివేలు విడుదల చేశాము. 51 కేంద్రాలను మనం ఏర్పాటు చేయటానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది. జిల్లాల వారిగా ఎంత ఇవ్వబడిందో ఆ వివరాలు ప్రస్తుతం నావద్ద లేవు. గౌరవసభ్యులకు వివరాలు తర్వాత అందచేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— ఇది పోస్ట్ పోన్ అయిన ప్రశ్న. ఆనాడు కొన్ని విషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు స్పెసిఫిక్‌గా, రిటెన్‌గా ఇవ్వవలసిందని వారు అడిగినప్పుడు మేము అలా ఇచ్చాము. స్పోర్ట్సు కౌన్సిల్‌కు చాలా మంది డ్యూ వున్నారు. ఫతే మైదాన్ క్లబ్ రూ. 30 లక్షల వరకూ ఇవ్వవలసివుంది. స్పోర్ట్సు హాస్టల్‌లో ఆడవారు తాము ప్రాక్టీసు చేసుకోవటానికి ఇబ్బందిగా వుందని కంప్లయింట్ చేశారు. దాని గురించి ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— జాతీయ లెవెల్‌లో మన క్రీడలు కాని, వ్యాయామం గాని సంతృప్తికరంగా లేవు, మనకు ఒక మెడల్ కూడా రాలేదు. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది. ప్రతి జిల్లాకు 40 వేల రూపాయలు క్యాష్, పది వేల రూపాయలు స్పోర్ట్సు మెటీరియల్ ఇన్ కైండ్ మొత్తం 50 వేలు మంజూరు చేయడం జరుగుతుంది. స్టేట్ లెవెల్‌లో, జిల్లా లెవెల్‌లో, మండల్ లెవెల్‌లో స్పోర్ట్సు కౌన్సిల్స్ వున్నాయి. ఈ ప్రభుత్వానికి క్రీడల పట్ల శ్రద్ధ వుంది. నన్ను అడిగినప్పుడు నేను ఛైర్మన్‌గా వుండడానికి కూడా అంగీకరించాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— ఎక్విప్‌మెంట్‌కు ఇచ్చే పది వేలు ఏమూలకు సరిపోతుంది? వెయిట్ లిఫ్టింగ్ ఎక్విప్‌మెంట్ కొనాలంటేనే సరిపోదు.........

శ్రీ ఎన్. టి. రామారావు :— జిల్లాలో కలెక్టరు ఛైర్మన్‌గా వున్నారు. సూపరెంటెండెంట్ ఆఫ్ పోలీస్ వైస్ ఛైర్మన్‌గా వున్నారు. డి. ఇ. వో. ఒకరు ఫుల్‌టైమ్ సెక్రటరీగా నియమించడం జరుగుతుంది. వారంతా కలిసి చూసుకుంటారు. నేను హెలికాఫ్టర్‌లో వెడుతున్నప్పుడు ఏలూరు స్టేడియంను చూశాను. అది మురికి గుంటగా తయారైనది. కట్టించినా ప్రయోజనం ఉ. 10-10
లేకుండా పోయింది. దానిని సరిగా నిర్వహించాలి గాబట్టి పూర్తిగా ప్రభుత్వం దాని విషయములో సరైన పద్ధతిలో అమలు చేస్తుందని వారికి సవినయముగా మనవి చేస్తున్నాను. ఇక లాల్ బహద్దూర్ స్టేడియంలో క్లబ్ వుందన్నారు. మేము కూడ గుర్తించడం జరిగింది. క్లబ్‌లో కొన్ని విధాలైన వినోదాలు, కాలక్షేపాలు వుంటే అది సరైన పద్ధతి కాదని ప్రభుత్వం యొక్క గుర్తింపు గాబట్టి వారికి ప్రత్యామ్నాయమైనటువంటి స్థలం ఏదైనా యిచ్చి వెంటనే వారిని అక్కడి నుండి తరలించవలసిందిగా కూడ కోరడం జరిగింది. దేనికదే నిర్వర్తించుకుంటే చక్కగా వుంటుంది ఒక్కొక్కటి విడిగా వుంటే ఒక దాని ఆవరణలో మరొకటి వుండడం వల్ల వారి అలవాట్లు వీరికి నచ్చకపోవచ్చు, వీరి అలవాట్లు వారికి నచ్చకపోవచ్చు. కాబట్టి ఈ విధమైనటువంటి దురదృష్టకరమైనటువంటి విధానాన్ని రూపుమాపడానికి ఏవిధంగా అయినా సరే ఆ క్లబ్‌ను అక్కడి నుండి తప్పించి వారికి ఏదైనా ప్రత్యామ్నాయ స్థలం యిచ్చి తరలించాలని నిర్ణయము తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మొత్తం సంవత్సరం బడ్జెటు రూ. 10 లక్షలు అని దీనిలో వుంది. రూ 30 లక్షలు ఆ క్లబ్‌వారు వీరికి పే చేయాలి దానిని ఎట్లా వసూలు చేస్తారు, ఎప్పుడు వసూలు చేస్తారు ? లేకపోతే రైటాఫ్ చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— రూ. 30 లక్షలు అన్నది-మా ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన విలంబన కాదు. అయినప్పటికి తు. చ. తప్పకుండ పూర్తిగా వసూలు చేయడానికి మేము కృషి చేస్తామని మనవి చేస్తున్నాను

శ్రీ సి. రామచంద్రయ్య (కడప) :— ఫతే మైదాన్ క్లబ్బుల మెంబర్స్, దాదాపు 20, 25 సంవత్సరాల నుండి కొందరే ఆఫీసు బేరర్స్‌గా రావడం వల్ల వెస్టెడ్ యింటరెస్ట్స్ డెవలప్ చేసుకొని లాల్ బహద్దూర్ స్టేడియం చుట్టూ వుండే రూమ్స్‌ను వారి నామినీస్‌కు ఇస్తున్నారు. దానివల్ల రావలసిన రెంట్స్ రాక చాలా ఎక్యుములేట్ అయిపోయి కొన్ని లక్షల రూపాయలు అయింది. అంతేగాకుండా అక్కడ వున్న 8, 10 రూమ్స్ - స్పోర్ట్స్‌మెన్ బయటనుండి వచ్చినప్పుడు ఎకామొడేషను ప్రొవైడ్ చేయడానికి వున్న రూమ్స్ - వారి ఖజ్జాలోనే వుంచుకొని వారే వాడుకుంటున్నారు. ఈమధ్యన మూడు నాలుగు వందల మంది చిన్న పిల్లలు ట్రైనింగు కొరకు వచ్చారు వారు పడుకోడానికి అక్కడ అవకాశం యివ్వలేదు. వెస్టెడ్ యింటరెస్ట్‌తో ఆ రూమ్స్‌ను అన్నింటిని వాడుకుంటూ పోతున్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సభ్యులు రామచంద్రయ్యగారు మనవి చేశారు. దానిలో ఏమాత్రం అబద్ధం లేదు, సత్యం. ఈనాడు అక్కడ జరుగుతున్నది, బాధతో వ్యక్తం చేశారు, దానితో ఏకీభవిస్తున్నాను అందుకే మనవి చేశాను. వీరి పనులు వేరు, వారి పనులు వేరు. క్లబ్ అనగానే, వారు చేసే పనులు వేరు, అలవాట్లు వేరు. కట్టుబాట్లు వేరు దానికి స్పోర్ట్స్‌మెన్‌షిప్‌కు సంబంధం లేదు. కాబట్టి ఆ ఆవరణలో ఈ క్లబ్ వుండడానికి వీలులేదనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఆ చుట్టూ వున్న షాప్స్ గాని మరొకటి, మరొకటి గాని ఎవరెవరికో పలుకుబడి నుండి యివ్వడం జరిగింది. ఈనాడు తగినటువంటి ఆర్థిక పరమైనటువంటి అభివృద్ధి జరుగలేదని మనవి చేస్తున్నాను. దాని విషయములో కూడ శ్రద్ధగా, యీనాడు యిస్తే ఏ విధమైనటువంటి హద్దులు వస్తాయో, ఆ కొరతతీర్చవలసిందిగా కూడ ఆదేశాలు యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— క్లబ్‌కు ఏమీ సంబంధం లేదు. బై వే ఆఫ్ ఆక్షన్ యిచ్చేది తప్ప ఫతే మైదాన్ క్లబ్ వారు రెంట్‌కు యిచ్చేది కాదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— వారు అడిగారు, మీరు అడుగ లేదు

శ్రీ కె. ప్రభాకరరావు :— ఎవరు అడిగినా ఒకటే........

శ్రీ ఎన్. టి. రామారావు :— రూ. 25 లక్షల డ్యూ వుందని మనవి చేశాను. ఇదివరకు కోర్టు స్టే వుంది. రీసెంట్లీ వెకేటెడ్. కాబట్టి దాని విషయములో ప్రత్యేకమైన శ్రద్ధతో తగినటువంటి అమలుపరిచే విధానముతో వెంటనే చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం (ఆమదాలవలస) :— ఈ సంవత్సరము స్పోర్ట్స్ కొరకు కేటాయించిన బడ్జెటు ఎంత? జిల్లాలవారీగా కమిటీలు వేస్తున్నాము, అందులో ఎసోసియేషను వారికి ప్రాతినిధ్యం కల్పించే ఆలోచన వుందా? రూరల్ స్పోర్ట్స్ అని మంత్రిగారు సమాధానములో చెప్పారు. రూరల్ స్పోర్ట్స్ సెంటర్సు ఏమైనా ఓపెన్ చేశారా? ఒకవేళ ఓపెన్ చేసే ఆలోచన వుందా? రూరల్ స్పోర్ట్స్ సెంటర్సు ఓపెన్ చేసేటప్పుడు జిల్లాలవారీగా ఏ ప్రాతిపదిక మీద ఓపెన్ చేయదలచుకున్నారు? ఔట్‌స్టాండింగ్ స్పోర్ట్స్‌మెన్ మన స్టేటు నుండి, నేషనల్ ఇంటర్నేషనల్ లెవల్‌లో బ్రహ్మాండమైనటువంటి మెడల్స్ తెచ్చినటువంటి వారు వున్నారు. అలాంటి ఔట్‌స్టాండింగ్ స్పోర్ట్స్ మెన్‌కు ఎంతవరకు ప్రాముఖ్యత యిచ్చి గౌరవిస్తున్నారు? కాలేజీ సీట్సులో లేకపోతే ఎంప్లాయిమెంటు ఫెసిలిటీస్‌లో స్పోర్ట్స్‌మెన్ కోటా పెంచే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి వుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సీతారాం గారు ఐడియల్ స్పోర్ట్స్ మన్‌గా అడిగారు. వారిపట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నాను. ప్రభుత్వ పరంగా యిదివరకు టీమ్స్ వున్నవి. 15, 20 ఏండ్లుగా ఒక వారసత్వంగా అక్కడ వున్న క్యాపిటెన్స్ వుంటూ చేస్తున్నారు, తప్ప దానికి ప్రత్యేకమైనటువంటి ఎన్నికలు జరపడం గాని పటిష్టమైన టీమ్స్‌ను ఏర్పరచడం గాని జరుగలేదు. కాబట్టి ఈ టీమ్స్‌లో వున్నటువంటి దురదృష్టకరమైనటువంటి విధానాలను అరికట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని మనవి చేస్తున్నాను. రూరల్ స్పోర్ట్స్ విషయములో ఎక్కువ నెంబరుకు వెళ్ళకుండా మండల స్థాయిలో నేటివ్ గేమ్స్‌కు ప్రాధాన్యత యిస్తూ జిల్లాలలో ప్రత్యేకమైనటువంటి ఆటలు ఆడే క్రీడల విధానం అమలు పరచడం జరిగింది. స్టేటు లెవల్ వచ్చేసరికి, నేషనల్ ఇంటర్నేషనల్ లెవల్ ఆధారం చేసుకొని ఎక్కడ, ఎవరైతే ఉత్కృష్టమైనటువంటి క్రీడాకారులు వున్నారో, ఆ గేమ్స్‌లో ప్రత్యేకంగా ఏడు, ఎనిమిది పేట్రనైజ్ చేసి, వాటిలో ప్రత్యేకమైనటువంటి దక్షతతో కూడినటువంటి క్రీడాకారులను సెలక్ట్ చేస్తామని స్థూలంగా ప్రభుత్వ విధానంగా మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ విధానాన్ని ఆలోచిస్తే, అటు రూరల్ స్పోర్ట్స్‌కు, యిటు జాతీయ క్రీడలకు ప్రాధాన్యత యిచ్చినట్లుగా వుంటుందని ప్రభుత్వ అవగాహన అని వారికి సవినయముగా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— స్పోర్ట్స్‌మెన్‌కు కాలేజీ సీట్సులో గాని ఎంప్లాయి మెంటులో గాని యిప్పుడున్న రిజర్వేషను కోటాను పెంచే ఆలోచన వుందా? ఇప్పుడున్నది తక్కువగా వుంది. పెంచే అవకాశం వుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఈ విషయం తప్పకుండా గుర్తించవలసిన అవసరం వుంది. స్పోర్ట్స్‌మెన్ ఎవరైతే వున్నారో, వారి బ్రతుకుదెరువుకు అయినా అవకాశాలు కల్పించడం ప్రభుత్వం తన బాధ్యతగా గుర్తించడం జరుగుతుందని మనవి చేస్తూ, వారు చేసిన సూచన గమనించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— ఇప్పుడు రెండు పర్సెంటే యిస్తున్నారు. దానిని ఎన్‌హాన్స్ చేస్తారా ?

Sri N. T. Rama Rao :— Let us consider.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—ఫతే మైదాన్ క్లబ్ 30 లక్షల డ్యూ వున్నట్లు ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. అక్కడ వెస్టెడ్ యింటరెస్ట్స్ పెరిగిపోయినవి. ప్రక్కన షాప్స్ ఎలాట్ అయిన విషయములో కూడ వెస్టెడ్ యింటరెస్ట్స్‌తో మేనేజింగు కమిటీ పని చేస్తున్నది. ఈ డ్యూస్ వసూలు కావాలంటే, ఆ వెస్టెడ్ యింటరెస్ట్స్ దూరం కావాలంటే, కొత్త కమిటీని వేసి సక్రమంగా పని చేయడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— దానిలో అభ్యంతరం లేదు, ఏ మాత్రం దమ్మిడీ తగ్గకుండా పూర్తిగా వసూలు చేయడం జరుగుతుంది. కొత్త కమిటీని వేస్తాం అవసరం అనుకుంటే - తమరు యిచ్చిన సూచనను గమనించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కౌన్సిల్‌కు కూడ కలక్టరును ప్రెసిడెంటుగా పెడుతున్నారు. ఎస్. పి. ని పెడితే బాగుంటుంది. కలక్టరుకు అనేక రకాల పనులుంటాయి, సుమారు 70, 80 కమిటీలకు ఛైర్మన్‌గా వుండడం వల్ల ఆయన వాటిని రెవ్యూ చేయడం కూడ కష్టం అవుతుంది. టైము సరిపోదు. ఎస్. పి. ని పెడితే ఎక్కువ యింటరెస్టు తీసుకోడానికి వుంటుంది - ఆయన చేతిలో మ్యాన్ పవర్ వుంటుంది దయచేసి ఆ డెసిషనును మార్చుకొని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎస్. పి. ని పెట్టండి. బాగుంటుంది. కలక్టరు వుండడం వల్ల ఏమీ యింటరెస్ట్‌గా జరగడం లేదు. సంవత్సరానికి ఒక మీటింగు కూడ కావడం లేదు.

Sri N. T. Rama Rao :— Collector is directly responsible person to the Government and also the Superintendent of Police who is the Vice Chairman. వారు లేనప్పుడు వీరు వుంటారు, వీరు లేనప్పుడు వారు వుంటారు. ఇద్దరిని పెట్టినందున దానితో ముడి పెట్టడం జరిగింది. ఇద్దరు ఎగ్గొడుతారని కాదు. తమరి సూచనను గమనిస్తాం, ఆలోచిస్తాము.

◆. 10-20 శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా! ఈ స్టేడియమ్సులో ఓఎస్‌డి పేరుతో మనం స్పెషల్ ఆఫీసర్సును పెడుతున్నాము. అసలు వీటికి నిధులు ఏవి ? వారు ఏమి చేస్తున్నారు ? ఈ క్రీడలకు వారు పనికిరాకుండా ఉన్నారు. ఈ స్పెషల్ ఆఫీసర్సు మీద మనం వేలాది రూపాయలు ఖర్చు

చేస్తున్నాము. ఆ అధికారులు వీటికి పనికిరాకుండా పోతున్నారు, ఆ డబ్బు వేస్టు అవుతున్నది. ఆయన చేసే పని ఏమిటో తెలియదు. స్పోర్ట్సుతో సంబంధం లేకుండా ఈ పోస్టులు ఉన్నాయి. కనుక ఆ పోస్టులు రద్దుచేసి ఆ నిధులు ఇంప్రూవ్‌మెంటు ఆఫ్ స్టేడియంకు కాని ఇంప్రూవ్‌మెంటు ఆఫ్ అదర్ గేమ్సు కాని చేస్తారా? ఇందాక ఫతేమైదాన్ క్లబ్ గురించి చెప్పారు. గుంటూరు స్టేడియంలో కూడా అలాంటి క్లబ్ ఉంది. అక్కడ జూదం ఆడడం, త్రాగడం జరుగుచున్నది. దాని ప్రభావం క్రీడాకారులమీద పడుతుంది. అందువల్ల హైదరాబాద్‌లో ఫతేమైదాన్ క్లబ్‌మీద తీసుకున్న చర్య గుంటూరు లోని స్టేడియంలోని క్లబ్‌మీద కూడా తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సభ్యులు చేసిన సూచన తెలుసు కున్నాను. పూర్తిగా దాని విషయంలో - ఆఫీసరు ఆన్ స్పెషల్ డ్యూటీ కిన్నా ఆఫీసరు పర్టిక్యులర్లీ ఇంటెండెడ్ టు డు డ్యూటీ ఏర్పాటు చేయడం మంచిదని నేను కూడా భావిస్తున్నాను. కనుక దాని విషయంలో కృతజ్ఞతలతో నేను గమనిస్తానని వారికి మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈనాడు ఎంతోమందికి ఎన్నో విధాలైన బహుమతులు ఇచ్చిన సంగతి గౌరవ నీయులైన సభవారికి మనవి చేస్తాను. పేర్లు చాలా ఉన్నాయి. కావాలని అంటే - టేబులుమీద పెట్టమంటే పెడతాను లేదు చదవాలంటే చదువుతాను. చాలామందికి సహాయం చేసాము. జయరాంగారికి బాక్సింగులో 50 వేల రూపాయలు ఇచ్చాము. అబ్దుల్ బాషిత్‌గారు బ్రాంజ్ మెడల్ తీసుకొని వచ్చారు, వారికి 25 వేల రూపాయలు బహుమానం ఇచ్చాము. పి.వి. రమణ రావుగారు వాలీబాల్‌లో ప్రత్యేకమైన కృషి చేసారు. వారికి 15 వేల రూపాయలు బహుమానం ఇచ్చాము. అదేవిధంగా కరీముల్లాగారు వాలీ బాల్‌లో ప్రత్యేకమైన నిపుణత చూపించారు. వారికి 15 వేల రూపాయల బహుమానం ఇచ్చాము. లెఫ్టినెంటు కల్నల్ శ్రీ కె. ఎస్. రావుగారు బోటు వేసుకొని సెయిల్లు ఎరౌండు ది వరల్డు. ఆ విధంగా ఆయన ఘనత పొందారు. ఆయనకు ప్రత్యేకమైనటువంటి బహుమతిగా 25 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తున్నది వారి పరిధిలో అని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ఇద్దరిని వదలి పెట్టివేసారు.

మిస్టరు స్పీకరు :— ఆ ఇన్ఫర్మేషను ముఖ్యమంత్రిగారికి పంపిం చండి.

శ్రీ టి. సీతారాం :— విశాఖపట్టణం జిల్లా నుంచి మాణిక్యాలరావు అనే వెయిట్ లిఫ్టరు ఉన్నారు. ఆయన గోల్డు మెడలు తీసుకొని వచ్చారు. శ్రీకాకుళం జిల్లా అమ్మాయిలు కామన్ వెల్తు కంట్రీస్ రికార్డ్సు బ్రేక్ చేసారు. వారు చాలా పేద కుటుంబాల నుంచి వచ్చారు. వారు వెయిట్ లిఫ్టర్సు.

వారు మన దేశ పేరుప్రఖ్యాతులు ఇనుమడింపజేసిన ఆడపిల్లలు. వారికి కనీసం ఉద్యోగం కూడా లేని పరిస్థితులతో బాధ పడుతున్నారు. వారిని కూడా ఆ లిస్టులో చేర్చి తగిన విధంగా ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— మన దృష్టికి రాకుండా చాలామంది మహానుభావులు, గొప్పవారు ఉండవచ్చు. మీరు చెప్పిన పేర్లు దయచేసి నాకు ఇవ్వండి. ప్రభుత్వపరంగా సాధ్యమైనంత సహాయం చేయుడం జరుగుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— గుంటూరు స్టేడియంలో ఒక క్లబ్ ఉంది. అక్కడ త్రాగడం, జూదం ఆడడం జరుగుతున్నది. ఆ ప్రభావం క్రీడాకారులమీద కూడా ఉంది. మీరు హైదరాబాద్‌లోని ఫతేమైదాన్ క్లబ్‌మీద తీసుకున్న చర్య గుంటూరు క్లబ్‌మీద కూడా తీసుకుంటారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— తప్పకుండా.

స్వల్ప వ్యవధి ప్రశ్నవాగ్రూప సమాధానములు

వక్ఫ్ ఆస్తుల సర్వే

190-ఎ :

స్వ. వ్య. ప్ర. నెం. 11059-ఎస్. సర్వశ్రీ మహమ్మద్ జానీ, ఆర్. చెంగారెడ్డి (నగరి), ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి), ఎ. ధర్మారావు, ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం), బి. హులికుంటప్ప (రాయదుర్గ), వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :—చిన్నతరహా పరిశ్రమల, పర్యాటక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :—

(అ) రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల సర్వే నిర్వహించిన విషయం వాస్తవమేనా?

(ఆ) ఐనచో, అందుకు సంబంధించిన వివరాలేవి ?

Minister for Small Scale Industries and Tourism and Wakf (Sri Basheeruddin Babu Khan) :— (a) Yes, Sir.

(b) The Survey of Wakf properties in Andhra Region was conducted by the Commissioner of Wakfs appointed by former State of Andhra, which was completed by 1955-56. The Survey of Wakf properties in the Telangana Region of the State was conducted by the Commissioner of Wakfs appointed by the Government of Andhra Pradesh in the year 1962 and was completed by 1966.

According to the Survey the extent of Wakf lands in the Andhra Region of the State is Ac. 56,705-72 cents and in the Telangana Region is Acs. 76,504-01 cents. The total extent of Wakf properties in the State, therefore, comes to Acs. 1,33,209-73.

10-30 Sri Mohd. Jani :—Sir, the Andhra Pradesh Wakf Board lost its control in all these things. The Minister for Wakfs assured in this House last year. The second thing is regarding Visag Owlia Darga

About 360 acres of land is there. At present, unfortunately, there is not even a single acre under its control. Why the Government has not taken up this issue and recover the land.

Sri Basheeruddin Babu Khan :— As regards the Member's first question, properties affected by the amendment to the Inams Abolition Act does not arise at the moment here. We are talking about the survey of Wakf property. As regards the second question about the land that had been dispossessed and encroached, the Wakf Board do not have the statutory power to evict the people on its own. It has to file a suit and suits have been constantly filed. The number of suits filed are 1,493 which are still pending in the Court and the Wakf Board is filing cases under the Land Grabbing Act. The Government, therefore, is doing its best to protect the Wakf properties. Unfortunately the Central Enactment which does not give the authority to the Wakf Board to act on its own or to ask the Collector on its own to evict the people from encroaching. Therefore the State Government is proposing to have its own enactment, its own legislation which is being scrutinised by the department concerned. It will be sent to the Law Department and it will be placed before the Cabinet. When it is approved we will have to send it to the Central Government for its concurrence.

శ్రీ మహమ్మద్ జానీ :— నేను అడిగింది తెలంగాణా ప్రాంతంలోవున్న 250 ఇనిస్టిట్యూషన్స్‌లో తెలంగాణా ఇనాం ఏక్ట్ ఎమెండ్ చేసినందువల్ల హక్కులు పోగొట్టుకొన్నాము. గత సంవత్సరం వక్ఫ్ మంత్రి సమాధానం ఇస్తూ ఆ ఏక్ట్‌కు వ్యతిరేకంగా కోర్టులో కంటెస్ట్ చేస్తాము, ఆస్తులు రాబట్టుకోడానికి ప్రయత్నము చేస్తాము అన్నారు. అది ఏమీ చేయలేదు. సర్వే చేసింది ఇప్పటి వరకు ఎందుకు ప్రింట్ చేయలేదు? 20 లక్షల రూపాయలు ప్రింటింగ్‌కు ఇచ్చామని చెప్పారు— అది ఎప్పుడు అవుతుంది? The Government accepted the fact. Rs. 20 lakhs were alloted for printing survey report. We lost control over 290 institutes. Whereas in original 1956 Act of the Wakf institutes were exempted from the Act. Thousands of acres of land is under the control of tenants. What the Government is doing to get the rights of those 290 institutes?

Sri Basheeruddin Babu Khan :— The Wakf Board has filed a writ petition against the Government for withdrawing from Inam Abolition Act. Regarding survey report I have already said that printing has been completed long back for Andhra Area and printing had commenced in respect of Telangana Hyderabad lists have been printed. Rs. 5 lakhs was utilised out of Rs. 25 lakhs granted as loan by Government. The balance will be done in course of time, may be in the next 3 or 4 months the whole thing will be done.

Sri Mohd. Jani :— I asked about Visag Owlia Darga land.

Mr. Speaker :— He will take note of it.

Sri Basheeruddin Babu Khan :— Wherever Wakf Board has come to know about encroachments, cases have been filed and they are pending.

శ్రీ మహమ్మద్ జానీ :— ఏ. పి. వక్ఫ్ బోర్డు కోర్టులో వేసింది— అది తొందరగా చేస్తే సరిపోతుంది.

Sri A. Dharma Rao :—According to the reply given by the Minister survey with regards to the Wakf properties in Andhra area was conducted about 30 years ago and in Telangana area about 25 years ago. So far the report is not published Whether the Government is having any idea now? Whether these lands are covered by the Andhra Tenancy Act and whether there are any special provisions to deal with these lands regarding leases and other types of alienations etc.

Sri Basheeruddin Babu Khan :—Wakf lands are not permitted under any tenancy law as far as Telangana Region is concerned.

Sri A. Dharma Rao :—What about Andhra Tenancy Act Andhra Tenancy Act does not exclude the Wakf property.

شری کے-سمر سمہا ریڈی :— جناب اسپیکر صاحب میں آپکے ذریعہ صدارلمہام سے یہ سوال عرض کرنا چاھتا ھوں، کہ تلنگانہ کے جو خدماتی لفظ انعام زمینات ھیں اس زمینات پر جو لوگ قبضہ کرلیئے ھیں کیا ان لوگوں کو پٹہ پر دے رکھے ھیں یہ زمینات ریوینیو ڈپارٹمنٹ کو منتقل کرنیکا کوئی ارادہ ھے - اس تعلق سے صدر المہام سے بات کر کے اسکا جواب دیں -

Sri Basheeruddin Babu Khan :—This elicitation can be made if a separate question is asked.

Sri D K. Samarasimha Reddy :—Why a separate question ?

Mr. Speaker :—The question is asked as to whether it is a fact that survey of Wakf properties was conducted in the State. He said 'yes'. You say printing is in progress and you will present it.

Sri Mohd. Jani :—Government sold hundreds of acres.

Mr Speaker :—Government does not sell.

Sri D. K. Samarasimha Reddy :—You see that protection is given to the poor man. You may give him occupancy patta.

Sri Basheeruddin Babu Khan :—Wakf Board property should not be mis-utilised. Wakf Board has got its responsibility.

Dr. Vizarat Rasool Khan (Asifnagar) :—This Government has mis-utilised the Wakf property by issuing a Government Order.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణ గుట్ట) :—అధ్యక్షా! ఇది చాలా సీరియస్ విషయం-వక్ఫ్ ఆస్తుల గురించి ఆంధ్రలో, తెలంగాణాలో ఎంత సర్వే అయింది? 20 సంవత్సరాల క్రింద తెలంగాణాలో సర్వే అయితే ఇప్పటివరకు రిపోర్టు రాలేదు. ఇందులో పెద్ద కుంభకోణం ఉంది. దీని గురించి మనవి ఏమంటే-హాఫ్-ఎన్-అవర్ డిస్కషన్ ఎలా చేయమని కోరుతున్నాను.

شری اسپیکر :— میں بھی متفق ہوں اسمیں کوئی دو رائے نہیں ہے۔ مگر اسمیں جو سوال ہے کہ سروے کیا گیا ہے نہیں - یہاں پر کچھ طورطریقے ہوتے اسکو سمجھنا چاہئے اور واقف ہونا ضروری ہے - لیکن مسٹر امان اللہ خان آپکے کہنے کا مطلب ہے کہ وقف بورڈ میں زیادہ سے زیادہ دھاندلیاں ہیں اس پر بحث کیلئے آدھا گھنٹہ کا وقت مختص کیا جائے -

شری محمد امان اللہ خان :— میں نے کئی سوالات لکھا دیا ہوں لیکن ایک سوال کو بھی منظور نہیں کیا جارہا رہے بلکہ سب ہی سوالات کو نا منظور کیا جارہا ہے - میری آپ سے گذارش ہے کہ آپ اپنا اختیار تمیزی کا استعمال کرتے ہوئے اس پر آدھا گھنٹہ کا وقت مختص کریں تو بہتر ہوگا -

شری اسپیکر :— میں آدھا گھنٹہ کا وقت دونگا آپ اپنے پورے پائنٹ لکھکر دیں -

شری ایم - باگا ریڈی :— سوال آسان ہے اور جواب پیچیدہ ہے- سروے ہوئے ہیں اسکی رپورٹ پر بحث کیلئے کب ہاؤز میں پیش کیا جارہا ہے- تلنگانہ رائلسیما ، اور آندھرا میں وقف کی جائیداوں کا جو سروے ہوا ہے اسکی رپورٹ بحث کیلئے کب پیش کرنیوالے ہیں -

شری بشیر الدین بابو خان :— سروے کی رپورٹ تیار ہے یہ ۳ جلد پر مشتمل ہے -

شری محمد جانی :— پرنٹنگ کب ہوگی -

شری بشیر الدین بابو خان :— پرنٹنگ کیلئے ۵ لاکھ روپئے خرچ کئے گئے ہیں یہ کام ۴ یا ۵ مہینہ میں مکمل ہو جائیگا -

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :—ఈ సెషనులో వస్తుందా ? ఉ॥ 10-40

మిస్టర్ స్పీకరు :— యస్ ...

డాక్టరు యం. వి. మైసూరా రెడ్డి :—మొత్తం వక్ఫ్ ప్రాపర్టీస్ ఒక లక్షా 33 వేల యుకరాలు ఉన్నట్లు మంత్రిగారు తమ సమాధానములో చెప్పారు. ఈ ఆస్థి అంతా ఎవరి చేతుల్లో ఉంది. ఒకవేళ సేల్ చేసి ఉంటే వచ్చిన ఆదాయం ఎంత ?

మిస్టర్ స్పీకరు :—సర్వే టేకప్ చేస్తారు. సర్వే అయిన తరువాత ఎంత ఉన్నది లేనిదీ వివరాలు చెబుతారు. వాటి విషయంలో మీ ముందు పెట్టడం జరుగుతుంది.

డాక్టరు యం. వి. మైసూరా రెడ్డి :—ఎప్పటిలోగా వస్తాయి. సర్వే కాలేదా ? పుస్తకాలు ఎప్పుడు లభ్యమవుతాయి ?

మిస్టర్ స్పీకరు :—3 పుస్తకాలు ప్రింటు కాలేదు.......

డాక్టరు యం. వి. మైసూరా రెడ్డి :— అది అయితే కాని ఎంత ఆదాయం వస్తుందో తెలియదా ?........

Mr. Speaker :—I have allowed half-an hour discussion.

(interruptions)

شری ایم باگا ریڈی :۔ جناب اسپیکر صاحب میں اس تعلق سے ایک شعر کہنا چاہتا ہوں ۔

آہ کو چاہئے ایک عمر اثر ہونے تک

کون جیتا ہے تیری زلف کے سر ہونے تک

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—దీనిమీద హాఫ్ - ఎన్ - అవర్ డిస్కషన్ పెట్టించండి.

మిస్టరు స్పీకరు :— దీని మీద హాఫ్ - ఎన్ - అవర్ డిస్కషన్ సరిపోదు. ముసాయిదా పెట్టించాలి........

అర్జీ సమర్పణ :

ఉద్యోగులు, కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ వినతిపత్రము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— రూలు 77 I may kindly be permitted to read the resolution under Rule 77.

Mr. Speaker :—Just wait. Firstly, you take my permission as to what you are going to raise. There is some method.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—రూలు 77 ....

Mr. Speaker :—What do you want to say ?

Sri Ch. Vidyasagar Rao :—I am requesting the Speaker to permit me to move the resolution.

మిస్టర్ స్పీకరు :— .... బాగారెడ్డిగారు మాట్లాడిన తరువాత— మీకు పర్మిషను యిచ్చిన తరువాత .... I will give you chance.

శ్రీ యం. బాగారెడ్డి :—జాయింట్ ఏక్షను కమిటీ ఆఫ్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్సు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు దాదాపు ఒక లక్షమంది ప్రొసెషను తీసుకుని మీటింగు ఏర్పాటు చేసుకుని తమరికి ఒక మెమోరాండము అందచేసేందుకు ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్రములో గత కొన్ని సంవత్సరాలుగా వారికి జరిగినటువంటి అన్యాయాలు గురించి. 41 పాయింట్సు గురించి ....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకరు :— టీచర్సు, యన్ జి ఓస్ వర్కర్సు రిప్రజెంటేటివ్సు నా దగ్గరకు వస్తున్నారు. వారిని రిప్రజెంటేషను ప్రజెంట్ చేయనివ్వండి.

శ్రీ యం. బాగారెడ్డి :—.... వారు 41 డిమాండ్సుతో —మొదటిది అరెస్ట్ ఆఫ్ ప్రెస్ రెండవది సమ్మె 53 రోజులు జీతం నాలుగవది 1-1-1988 తరువాత విత్‌డ్రా చేసినటువంటి కన్‌సెషన్సు సంబంధించి తిరిగి యివ్వాలని,

యల్ టి సి ఫెసిలిటీస్ కల్పించాలని యీ విధముగా 41 డిమాండ్సుతో వారు రిప్రజెంటేషను యిచ్చారు. యీ ప్రభుత్వము ప్రయోగాల కోసము ఎంతో ఖర్చు పెడుతున్నది కాని ప్రభుత్వోద్యోగులకు మాత్రము యిబ్బందులు కలుగ చేస్తున్నది. ఈ రిప్రజెంటేషను తమరికి పంపించుతున్నాను (రిప్రజెంటేషను అందజేశారు).

నియమభంగ ఆక్షేపణ :

థక్కర్ కమిషన్ నివేదిక ప్రచురణ కొరకు వుద్దేశించిన తీర్మానముపైన

Sri Ch. Vidyasagar Rao :—I am moving the Resolution under Rule 77 and I may be permitted to read the Resolution.

"This House resolves to demand the Central Government to publish the Thakkar Commission report which is incriminating.........

(Interruptions)

Sir, I may be permitted to read the provision also under Rule 77.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు) :— పాయింటు ఆఫ్ ఆర్డరు .. ...

Sri Ch. Vidyasagar Rao :—You have permitted me, Sir.

(Interruption)

Mr. Speaker :—Why are you reminding me that I have permitted you. I have to look other people also.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—పాయింటు ఆఫ్ ఆర్డరు .. ....

(Interruptions)

Mr. Speaker :—Firstly, there should be order in the House. Then only I can consider, Why there is emotion ? Unless I understand it, I cannot follow.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—పాయంటు ఆఫ్ ఆర్డరు ....

(Interruption)

రూలు 77లో ఏమి ఉందంటే 10 రోజులు ముందు నోటీసు మీకు ఇవ్వాలని ఉంది. ఈ సబ్జెక్టు కేంద్ర ప్రభుత్వానికి ఢిల్లీకి సంబంధించినటువంటిది తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వానికిగాని శాసనసభకు గాని సంబంధించినటువంటి సబ్జెక్టు కాదు. జూరిస్‌డిక్షను కాదు.

(ఇంటరప్షన్) నోనో

మూవ్ చేయడానికి వీలు లేదు...........

(ఇంటరప్షన్)

పర్మిషను యివ్వడానికి వీలు లేదు.

(ఇంటరప్షన్)

Mr. Speaker :—Please sit down.

(Interruption)

ఉ॥ 10-50 శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఆ విషయం ఈ శాసన సభ పరిధిలోకి రాదు........

(ఇంటరప్షన్)

Mr. Speaker :—When I am on my legs, everybody should sit-down. పదిమంది సభ్యులు ఒక్కసారి లేచి మాట్లాడితే ఎవరు ఏమి చెబుతున్నారో వినిపించదు. ఒకరి తరువాతనే మరొకరు మాట్లాడాలి. కూర్చోండి కామ్‌గా మాట్లాడండి. అవకాశం ఇస్తాను. I am here to conduct the House. You are not here to question in what manner I am going to hear or conduct the House. I am going to give a chance to Mr. G. Butchaiah Chowdary also.

You just listen to me. If you are not satisfied, you can have your own recourse. It is already there. I will take care of it. Let us give impression that we are doing justice in the House Let us decide things in a calm and cool atmosphere. If it is concerned, certainly I will consider it.

Sri D. K. Samarasimha Reddy :—Sir,.........

(Interruption)

Sri Nayani Narasimha Reddy :—(Spoke -- but not audible).

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మీరు కూడా (శ్రీ నాయని నరసింహారెడ్డి గారిని ఉద్దేశిస్తూ) మా ఫ్రండే.

Sri Ch. Vidyasagar Rao :—Whether it is full-time friendship or part-time friendship ?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—వాడిపోయిన పూలకు తెలియదు. Sir, under Chapter XV, one of the Hon'ble Member has come forward with a resolution. It is the right of the Member. No body can dispute it. By admitting all such resolutions, as well as going into the legalities or otherwise. is a point to be considered now. Besides supporting the Point of Order of Sri N. Srinivasul Reddy, Rule 77 clearly stipulates "......shall give ten days notice......". It is a mandatory provision.

Mr. Speaker :—There is a provision also.

Sri D. K. Samarasimha Reddy :—I am also conscious of the provision Sir.

Sri Ch. Vidhyasagar Rao :—Sir, you are aware the residuary powers also.

Mr. Speaker :—That does not mean that I should not give him an opportunity to speak.

(Interruption)

Sri D. K. Samarasimha Reddy :—Besides this provision, I am appealing to the Speaker to take a judicious note of certain things transpired in Parliament. Kindly refer Rule 79 as well as Rule 82 of our Rules. While you read Rule 77, 79 and 82, I request the Speaker to take a judicious note of what has transpired in the Parliament and the statement made by the Minister in the Parliament. The person who is the author of the Report has specifically and categorically made it clear that the report is secret. Besides this, under the Commission of Enquiry Act, whether the report has to be submitted on the Table of the House is the prerogative of the Government.

(Interruptions)

I am submitting this under the Rules as well as under the Articles of the Constitution. That is an accepted principle. If they do not know this, let them know it and then come here.

(Interruptions)

Mr. Speaker :—I am here, you should know that.

Sri D. K. Samarasimha Reddy :— It is to be accepted that when a Point of Order is raised, it cannot be raised in violation of any rule or in violation of any provision or in violation of the Constitution. That is clearly said down in Maye's *Parliamentary Practice* and also in Kaul and Shakdar. The Parliament has made certain enactments under the Commission of Enquiry Act which has been amended...

(Interruption)

Mr. Speaker :— You are going into the details. I am not going to allow it.

Sri D. K. Samarasimha Reddy :— Sir, we cannot discuss about it and that cannot be raised here at all. Kindly take a judicious note of what had transpired in the Parliament.

(Interruption)

Sri M. V. Mysoora Reddy :— Sir, on a Point of Order...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— తమరు పర్మిషన్ ఇచ్చిన తరువాత ఈ సభలో రికమెండేటరీ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి అధికారము లేదా? తమరు పర్మిషన్ ఇచ్చారు. పార్లమెంటు, ఆ రిపోర్టును రహస్యంగా వుంచాలని చట్టానికి అమెండ్‌మెంట్ తెచ్చింది. ఈ విధంగా అమెండ్‌మెంట్‌ని తేవడం గురించి ప్రజలకు తెలియ జేయండి. ప్రయిమ్ మినిష్టరు చనిపోయిన విషయంలో చాలా విషయాలు బయటకు వచ్చాయి. ఇలాంటి సందర్భంలో వున్న విషయాలను బయట పెట్టడం తప్పు ఏమి వుంది? రెకమెండేటరీ విషయాన్ని ప్రవేశ పెట్టడానికి, బయట పెట్టడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? తీర్మానము చేయడంలో తప్పు ఏమి వుంది.

(ఇంటరప్షన్)

Sri M. V. Mysoora Reddy :— Sir, Point of Order.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, తమరు రూలింగ్ ఇవ్వండి.

(ఇంటరప్షన్)

ఉ॥ 11-00 శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఒక విషయం తమకి నేను మనవి చేయడం ఏమిటంటే ఈ పాయింట్ ఆఫ్ ఆర్డరు సందర్భంలో ఈ రూల్సుని మనం సభలో అవసరమైన విషయాలు చర్చించి ఒక నిర్ణయానికి రావడానికి గాని ఈ సభలో చర్చను ఆపడానికి కాదు అధ్యక్షా, ఈ రూల్సు.

మిస్టర్ స్పీకర్ :— అవసరమైన చర్చ అయితే.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇది అవసరమైనదే.

మిస్టర్ స్పీకర్ :— అది ముందు చెప్పండి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇక్కడ చాల అవసరమైనటువంటి వ్యక్తులు ఈ సభలో ఉన్నారు కదా అనవసరమైన చర్చలు ఎందుకు తెస్తారు. అనవసరమైన చర్చ తెచ్చినట్లయితే వారు పనికిమాలిన వారే అవుతారు. రూలు 77కి ప్రొవిజో కూడా ఉంది. "Provided that the Speaker may allow it to be entered in the list of business with shorter notice than ten days." అని ఉంది. అంటే ఒక మినిట్ కూడా మీరు పర్మిట్ చేస్తే మేము మూవ్ చేసే అధికారం ఉంది. వారు ఎందుకు ఇంత భయపడుతున్నారో మాకు అర్థము కావడం లేదు.

(ఇంటరప్షన్)

Sri D. K. Samarasimha Reddy :— Sir, Let him behave in a responsible way.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ దేశంలో ఎవరిది కూడా ఏమీ పోయేది లేదు. ఏమైనా పోతే ప్రజలదే పోతుంది. ప్రజల పక్షాన ఎవరైన చెప్పాలి.

(ఇంటరప్షన్)

శ్రీ కె. బాపిరాజు :— భయపడుతున్నారు అన్నారు. భయపడడం కాదు. మీకు బుద్ధి లేదు....

శ్రీ సి. నర్సిరెడ్డి :— భయపడుతున్నారని మళ్లీ అంటాను. తప్పేమి ఉంది. లేకపోతే మీరు నిరూపించుకోండి. I am perfectly right.

దేశంలో అతి ఉన్నతమైన స్థానమైన పార్లమెంటులో జరుగుతోంది చర్చ. అక్కడ ఈ కాంగ్రెస్‌వారు చేస్తున్న

అన్యాయం గురించి మనం చర్చించుకునే అధికారం మనకు లేదా? అధికారాన్ని చేతిలో ఉంచుకుని వారు చేసిన పొరపాట్లు కప్పిపుచ్చుకుంటానికి ప్రయత్నం చేస్తున్నారు. అధికారం లేదా, అధ్యక్షా.

(ఇంటరప్షన్)

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఆయన బుద్ధి లేదా అని మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్‌వారు ఇట్లా మాట్లాడకూడదు.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— నేను రజబ్ అలీ గారిని మాట్లాడమని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్)

నేను సభను ఎడ్జరన్ చేస్తున్నాను.

(The House then adjourned at 11-06 a.m.)

సభ తిరిగి ఉదయము 11-40 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

సభా కార్యక్రమము

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను ఒక విషయం అధ్యక్షులవారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఇపుడు రిజల్యూషన్‌కు సంబంధించి అయితే పాతది కంటిన్యూ చేయడం లేదు. I have reserved my Ruling on this.

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను మాట్లాడేటపుడు బాపిరాజు గౌరవ ఎం. ఎల్. ఏ. గారు వారు ఉద్దేశపూర్వకంగా మాట్లాడేరో, లేదో నాకు తెలియదు కాని వారు ఆ విధంగా మాట్లాడతారని ఎపుడూ ఊహించలేదు. వారు చాలా అగౌరవమైన మాట మాట్లాడారు. మరల ఆ పదం ఉచ్ఛరించడం మర్యాదగా ఉండదు. దానికి వారు క్షమాపణ చెప్పుకోవాలని కోరుతున్నాను. నాకు యిష్టం లేదు, నేను చెప్పను అని వారు చెప్పకపోయినా నేను తృప్తి పడతాను. నేను యిదే విధంగా మాట్లాడతాను నా పద్ధతి యిది అని చెప్పినా నాకు అభ్యంతరం లేదు. కాని వారు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, తమరికి అర్థం అయ్యే ఉంటుంది. నాకు ఆయనే కాదు యింకా పెద్ద మనుషులు అయిన వారితో, కాని వారితో క్రూరులతో పెద్ద మనిషిగా బ్రతుకుతున్నాను. కాని అటువంటి పెద్ద మనిషితో పెద్ద మనిషిగా బ్రతకడం అదృష్టమే. అయితే ఆ పదం ఎత్తకుండా వారు

చెప్పారు; కాబట్టి ఆ పదం నేను వాడటం లేదు. నా ఉద్దేశ్యం ఏమిటంటే ఏ పదమూ ఎత్తకుండా వారు ఏ విధంగా అన్నారో ఆ విధంగా మనిషికి తగ్గట్లు పెరగాలని నా ఉద్దేశ్యం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నేను విద్యాసాగరరావుగారు యిపుడు చెప్పిన రిజల్యూషన్ మీద మాట్లాడదలచుకున్నాను. ఎందుకంటే బెంగాల్‌లో దీనిమీద అక్కడ గవర్నమెంటు ఒక రిజల్యూషన్ పాస్ చేసినది.

Mr. Speaker :— I have already reserved my Ruling. I would pronounce it.

Sri Nallapureddy Srinivasul Reddy :— Sir, the Parliament passed a Resolution preventing the placement of the Thakkar Commission Report. Moreover, there was as amendment passed to the Commission of Enquiry Act. In the interest of the national certain Reports would not be the placed on the Table. థక్కర్‌గారు నేషనల్ ఇంటరెస్టుతో ఆ రిపోర్టును రివీల్ చేయవద్దని అన్నారు. In the interest of National Integration this would not be placed.

Mr. Speaker :— I am not allowing to speak on this issue. రిజల్యూషన్ డిటైల్స్‌లోకి నేను పోవడం లేదు. లీగల్ పొజిషన్‌మీద మాట్లాడనక్కరలేదు. మీరు రిజల్యూషన్ మూవ్‌చేసి దానిమీద మాట్లాడవచ్చును.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— నేను రిజల్యూషన్ మూవ్ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ :— అటువంటపుడు నేను యిచ్చే రూలింగుకోసం వేచి ఉండండి. You are a senior member, and I have always found you a disciplined one. You may now allow the other Business to start.

శ్రీ సి. ఆనందరావు :— ఇపుడు ఎజెండాలోని తరువాత అయిటమ్‌ను తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— నేను చెప్పేది వినకుండా నన్ను కూర్చోమంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :— మిమ్ములను వద్దని చెప్పడం లేదు. ఒకసారి రూలింగు యిచ్చిన తరువాత దానికి సాటిస్‌ఫై కావాలి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— రిజల్యూషన్ మీద మాకు కూడా మాట్లాడడానికి అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— ఒకసారి రూలింగు యిచ్చిన తరువాత దానికి కట్టుబడి ఉండాలి. రిజల్యూషన్ మూవ్ చేసినట్లు కాదు, అది మూవ్ చేయాలా, వద్దా అనేది ఆలోచించి రూలింగు యిస్తాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— నేను రిజల్యూషన్ యిచ్చి యిక్కడ మాట్లాడిన తరువాత అది మూవ్ అయినట్లా, కాదా?

Mr. Speaker :— The Resolution is not moved. I will have to go through and see what is the resolution all about, and also examine the legal aspects and rule position; and then I will give my Ruling.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— రూలు 77 క్రింద మేము నోటీసు యిచ్చాము. ఇది దేశవ్యాప్తంగా ఉన్న ఆందోళన. దాని డిటైల్స్‌లోకి నేను పోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ :— నాకు ఒకటి చెప్పండి లీగల్ యాస్పెక్ట్స్‌కు సంబంధించి రిజల్యూషన్ మీద చెబితే చెప్పండి. అంతేకాని రిజల్యూషన్ పెట్టాలా, లేదా అనేది నిర్ణయం నాకు వదిలి పెట్టండి. ఎందుకంటే యిపుడు రిజల్యూషన్ హవుస్ ముందు రాలేదు. I repeat, the Resolution is not moved. I will have to consider whether I admit the Resolution-today or tomorrow; or I should not admit it at all All these aspects I will have to consider and give my Ruling.

శ్రీ సి. రామచంద్రయ్య :— ఈ మోషన్ ఎడ్మిట్ కాకూడదని సమరసింహారెడ్డిగారు అంటున్నారు. మా రిక్వెస్ట్‌ను జస్టిఫై చేసుకోవడానికి దాని మీద మాకు మాట్లాడడానికి అవకాశం యివ్వాలి.

Mr. Speaker :— I will have to give chance to everybody; I will have to hear the views of the other side also. Certain Points of Orders have also been raised. That also I will take into consideration before I give my Ruling. రామచంద్రయ్యగారూ, మీకు అవకాశం ఇస్తే ఎవరెవరు మాట్లాడదలచుకొన్నారో వారందరికీ అవకాశం ఇవ్వవలసివుంటుంది, అంటే దీనిపై డిస్కషన్ జరుగుతుంది. ఉ॥ 11-50

That stage has not yet come. I must go through the Resolution, and see whether it could be admitted at all. The Points of Order raised by Sri Samarasimha Reddy and Sri Srinuvasul Reddy will also be taken into consideration.

(అంతరాయము)

శ్రీ. జి. బుచ్చయ్య చౌదరి :— అర్జంట్ మేటర్ ఆఫ్ పబ్లిక్ ఇంపార్టెన్స్ గురించి చర్చించడానికి నేను రూల్ 58 క్రింద నోటీసు ఇచ్చాను. డిస్కషన్ ఎలా చేయాలని చెప్పాము. దేశ ప్రధాని హత్య చేయబడింది. దానిలో అనేక మంది కుట్రదారులు ఉన్నారని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' లో వచ్చింది. ఇది దేశానికి సంబంధించిన సమస్య, ఏ ఒక్కరికీ సంబంధించిన సమస్య కాదు. దీనిని డిస్కస్ చేయాలి.

Mr. Speaker :— No discussion will be allowed now. I will go through the Resolution and give my Ruling.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా! పాయింట్ ఆఫ్ సబ్మిషన్. ఈ రెజల్యూషన్‌ను దయచేసి రూల్స్ 77, 307 ప్రకారం మీకు ఉన్న అధికారాన్ని పురస్కరించుకొని అడ్మిట్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా! పాయింట్ ఆఫ్ సబ్మిషన్. రూల్ 77 క్రింద సభ్యులు దేని గురించి అయితే నోటీసు ఇచ్చారో అది ప్రధాన మంత్రికి సంబంధించింది. 80 కోట్ల ప్రజల యొక్క ప్రధాని హత్య గురించి రిపోర్టు పార్లమెంటులో పెట్టమంటే వారం రోజులపాటు 63 మంది ఎం. పి. లను దేశ చరిత్రలో ఎన్నడూలేని విధంగా సస్పెండ్ చేశారు.

(అంతరాయము)

Mr. Speaker :— Motions under rule 304 and the Calling Attention Motions are postponed to tomorrow.

సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Speaker :— All the Papers and the Reports are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

TENTH ANNUAL REPORT OF ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED FOR THE YEAR 1984-85

1. A copy of the Tenth Annual Report of Andhra Pradesh State Civil Supplies Corporation Limited for 1984-85, in compliance with Section 619-A (3) (b) of the Indian Companies Act, 1956.

ADMISSION OF CANDIDATES INTO FIRST YEAR MBBS/BDS COURSE

2. A copy of amendments to Rules relating to admission of candidates to 1st year MBBS/BDS Course in the Medical Colleges in the State, issued in G. O. Ms. No. 532, M & H Dated 21-8-1986, as required under Section 15 (2) of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

ప్రభుత్వ సంస్థల సమితి నివేదిక సమర్పణ

Copy of the Fifteenth Report of the Committee on Public Undertakings (1987-89) on the Audit Paragraphs contained in the Report of the Controller & Auditor - General of India for the years 1981-82, 1982-83, 1983-84, and 1984-85 (Commercial) relating to Singareni Cillieries Company Limited.

(**Three cyclostyled copies are kept on Secretary's Table)

Sri N. Indrasena Reddy :— Sir, in the Report of the Andhra Pradesh Civil Supplies Corporation (1984-85) they have mentioned, "With Best Compliments". What is the Compliments here, Sir,... They are bound under the Rules to place it on the Table of the House. So on my point of order, you may please give ruling.

Mr. Speaker :— There is nothing 'unparliamentary' in this. There is nothing important in your point, and there is no point of order.

1989-90 సంవత్సరమునకు బడ్జెటు.

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం. III — న్యాయ పరిపాలన క్రింద
(2) అభ్యర్థన నెం. XIV — స్టేషనరీ, ముద్రణశాఖ క్రింద
(3) అభ్యర్థన నెం. XII — పోలీసు శాఖ నిర్వహణ క్రింద
(4) అభ్యర్థన నెం. XIII — జైళ్ళ నిర్వహణ క్రింద
(5) అభ్యర్థన నెం. XVI — అగ్నిమాపక శాఖ క్రింద
(6) అభ్యర్థన నెం. X — ట్రెజరీ, అకౌంట్లు, ఇతర ఆర్థిక సర్వీసులు క్రింద
(7) అభ్యర్థన నెం. XVII — పింఛనులు క్రింద
(8) అభ్యర్థన నెం. L — ప్రభుత్వోద్యోగులకు ఋణములు, మరియు యితర వివిధ ఋణముల క్రింద.

Minister for Law & Commercial Taxes (Sri C. Ananda Rao):— Sir, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 28, 17, 68, 000/- under Demand No. III - Administration of Justice".

Minister for Labour & Printing (Sri B. Janardhan) :—Sir, I move :

That the Government be granted a sum not exceeding Rs. 18, 57, 74, 000/- under Demand No. XIV - Stationery & Printing Department".

Minister for Home & Film Development (Sri A. Madhava Rao) :—Sir, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 213, 67, 09, 000/- under Demand No. XII - Police Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 11, 72, 01, 000/- under Demand No. XIII - Jails Administration.

"That the Government be granted a sum not exceeding Rs. 9, 85, 20, 000 under Demand No. XVI - Fire Services."

Minister for Finance & Power (Sri M. Rajaiah) :— Sir, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 26, 20, 59, 000/- under Demand No. X - Treasury, Accounts and Other Fiscal Services."

"That the Government be granted a sum not exceeding Rs. 208, 22, 37, 000 under Demand No. XVII - Pensions."

"That the Government be granted a sum not exceeding Rs. 31, 49, 65, 000 under Demand No. L - Loans to Government Servants and other Miscellaneous Loans.".

Mr. Speaker :—Demands Moved.
All the Cut Motion deemed to have been moved.

Demand No. III - Administration of JusticeRs. 28,17,68,000/-
Sri N. Raghava Reddy :

To reduce the allotment of Rs. 28,17,68,000/- for Administration of Justice by Rs.100/-

సరిహద్దు జిల్లాలలో అత్యవసర సరకుల నిర్వహణా చట్టం క్రింద ఏర్పర్చిన కోర్టులు కొన్నింటిని ఎత్తివేస్తున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000/- for Administration of Justice by Rs. 100/-

పూర్వపు తాలూకా కేంద్రాలలో కోర్టులు ఏర్పర్చబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000/- for Administration of Justice by Rs. 100/-

ఏండ్ల కొలదిగా కేసులు పేర్కొని వున్న చోట్ల కూడా అవసపు కోర్టులు ఏర్పర్చకున్నదానికి నిరసనగా

To reduce the allotment of Rs. 28,17,68,000/- for Administration of Justice by Rs. 100/-

For not honouring the Judgements given by Courts in various cases against the Government.

To reduce the allotment of Rs. 28,17,68,000/- for Administration of Justice by Rs. 100/-

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెం 1 క్లాసు మునిసిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు అన్ని ప్రతిపాదనలు ఆమోదించబడి వున్నప్పటికీ కోర్టును నెలకొల్పుటలో జాప్యం చేస్తున్నందుకుగానూ నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000/- for Administration of Justice by Rs. 100/-

పేదల ఇళ్ల స్థలాల వివాదాలు కోర్టుల "స్టే" ల వల్ల త్వరితగతిన పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000/- for Administration of Justice by Rs. 100/-

గుంటూరులో హైకోర్టు బెంచిని పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

తెనాలి, నర్సరావుపేటలలో అదనపు జిల్లా కోర్టు నెలకొల్పుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

ప్లీడరు గుమాస్తాల సమస్యలు పరిష్కరించటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

గుంటూరులో హైకోర్టు బెంచి నెలకొల్పుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs 100

హుస్నాబాదులో మున్సిఫ్ కోర్టు మంజూరి యివ్వగలనని 1986లో ఆనాటి న్యాయశాఖామాత్యులు పబ్లిక్‌గా వాగ్దానము చేసి ఈనాటికి కూడ మంజూరి యివ్వలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

కరింనగర్ జిల్లా సెంటర్‌లోని కోర్టులలో మూత్రశాలలు మరియు మరుగు దొడ్లు చెడిపోయిన వాటిని బాగుచేయలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

న్యాయ స్థానాలలో కూడ అవినీతిని అరికట్టలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

కరింనగర్‌లో మహిళా ప్రత్యేక కోర్టును ఏర్పాటుచేయలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

Utter diregard in delivering judgements by Courts to settle-claims for enhancement of compensation to displaced families of Jurala Project.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

As a mark of resentment against the callaous indifference of the Government to know of the judgement the Courts and deposit the decreted amounts towards enhanced compensation for displaced families of Jurala Project.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

వందల కేసులు సంవత్సరాల తరబడి మున్సిఫ్ మెజిస్ట్రేటు మరియు జిల్లా కోర్టులలో పెండింగులు వుండటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 28,17,68,000 for Administration of Justice by Rs. 100

To provide a Magistrate Court at Wardhanpet of Warangal District.

DEMAND NO. X-TREASURY, ACCOUNTS AND OTHER FISCAL SERVICES Rs. 26,20,59,000

To reduce the allotment of Rs. 26,20,59,000 for Treasury, Accounts and Other Fiscal Services by Rs. 100

అన్ని మండల కేంద్రాలలో సబ్-ట్రెజరీస్ ఏర్పాటు చేయనిదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 26,20,59,000 for Treasury, Accounts and Other Fiscal Services by Rs. 100

మండలాలేర్పడి మూడు సంవత్సరాలు గడిచిన యింతవరకు మండల కేంద్రాలలో సబ్-ట్రెజరీలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,20,59,000 for Treasury, Accounts and Other Fiscal Services by Rs. 100

మండలాలు ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినా, సత్తెనపల్లి మండలంలోవున్న రెంటపాళ్ల, కట్టమూరు, మొదలగు పూర్వం పెదకూరపాడు తాలూకాలో గల గ్రామాలను యిప్పటికీ సబ్‌ట్రెజరీ కొరకు పెదకూరపాడు పోవలసివస్తుంది. ఎన్ని దఫాలు కోరినా యీ గ్రామాలను సత్తెనపల్లి సబ్-ట్రెజరీకి మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 26,20,59,000 for Treasury Accounts and Other Fiscal Services by Rs. 100

ప్రతి మండలానికో సబ్ ట్రెజరీలు యివ్వలేనందుకు యిచ్చిన హుస్నాబాద్ లాంటి సబ్ ట్రెజరీల రక్షణ కల్పించలేనందున రద్దు చేయబడిన చర్యను నిరసించుతూ

To reduce the allotment of Rs. 26,20,59,000 for Treasury, Accounts and Other Fiscal Services by Rs. 100

ప్రతి మండలములోను ప్రభుత్వ ఖజానా ఆఫీసు ప్రారంభించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 26,20,59,000 for Treasury, Accounts and Other Fiscal Services by Rs. 100

Failure of Treasury Offices to disburse Old Age Pension Funds in monthly instalments.

DEMAND NO. XII - POLICE ADMININSTRATION RS. 2,13,67,99,000

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

Failure of the Government in arresting the Naxalite menace.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

హరిజనుల తదితర బలహీన వర్గాలపై జరుగుచున్న అత్యాచారాలను అరికట్టని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

కేసుల పరిశోధనలో మధ్యయుగాలనాటి చిత్రహింసలు, ఖాదటం పద్ధతులు తప్ప ఈ నాటికి ఆధునిక పద్ధతులు అనుసరించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

లాకప్ హత్యలను అరికట్టక పోవడానికి, మానభంగాలు అరికట్టక పోవటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

మహిళలపై అత్యాచారాలు, వరకట్నపు చావులు, మానభంగాలు అరికట్టక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

సాయుధ పోలీసులకు 25 రూ॥ లు రోజుకు బత్తా యిస్తామన్నది యివ్వకుండా 350 రూ॥ లు ఫిక్స్‌డ్ నెల ఒక్కంటికి అమలు జరుపుతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

For keeping the people in the lock-ups illegally for more than 24 hours period.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

Increase in Police lock-up deaths.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

for not improving the hygenic conditions in lock-ups in Police Stations.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

Total failure of Law and Order in the State.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

Failure of Police Administration in the entire State.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

రాష్ట్రంలోని హోంగార్డులకు, పనిచేయుచున్న వారికి రోజుకు ఇచ్చే (బృతి) వేతనమును ప్రతి రోజుకు రూ॥ 30 లకు పెంచనందులకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

హైదరాబాదులోని మొహింది సిటీ కాలేజి వద్దయున్న వ్యభిచారాన్ని యింతవరకు తొలగించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 of Police Administration by Rs. 100

రంగారెడ్డి జిల్లాలోని వనస్థలిపురం పోలీసు స్టేషన్‌లో యింతవరకు టెలిఫోనును ఏర్పాటు చేయనందుకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 2,13,67,99,000 for Police Administration by Rs. 100

హైదరాబాదులోని చార్మినార్ ఎ.సి.పి. ఆఫీసును ఓల్డ్ సిటి కంట్రోల్ రూమ్ ఆఫీసును యింతవరకు కొత్త భవనము స్థలము వున్నప్పటికి నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 2 13,67,99,000 for Police Administration by Rs. 100

చార్మినార్ నియోజకవర్గములోని శంషర్‌గంజ్ పోలీసు స్టేషన్ అలియాబాద్‌లోని (గోవింద్‌బాగ్) మహరాజ్‌బాగ్‌లో స్థలాన్ని ఉచితంగా గవర్నర్ గారికి యిచ్చినప్పటికి కూడ కొత్త పోలీసు స్టేషన్ నిర్మించ నందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 2 13,67,99,000 for Police Administration by Rs. 100

కార్వాన్ నియోజకవర్గములో టప్పాచబుత్ర పోలీసుస్టేషనుకు, ఆసిఫ్ నగర్ పోలీసు స్టేషన్‌కు, లంగర్‌హౌజ్ పోలీసు స్టేషన్. గోల్కొండ పోలీసు స్టేషన్ల కొరకు స్థలాలను కేటాయించినప్పటికి కొత్త పోలీసు స్టేషన్లు యింత వరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs 2 13,67,99,000 for Police Administration by Rs. 100

కార్వాన్ నియోజకవర్గములోని ఆలపాటినగర్‌లో మెహిదిపట్నం పోలీసు స్టేషన్‌కు యిచ్చిన స్థలంను భూఆక్రమణదారులు ఆక్రమించు కొన్నారు. వారిపై చర్య తీసుకోనందులకు మరియు పోలీసు స్టేషను యింతవరకు నిర్మించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలంలో పొట్టిపాళెం గ్రామంలో హరిజన యువతిని మానభంగం చేసిన సంఘటనలో తగిన చర్య తీసుకో నందుకుగానూ నెల్లూరు రూరల్ సబ్-ఇనస్పెక్టర్ యొక్క పాక్షికవైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

సాధారణ పోలీసు కానిస్టేబుల్స్‌కు అవుట్ ఆఫ్ స్టేషన్ డ్యూటీలో బైటకు వెళ్ళిన సందర్భంలో రోజుకు రూ. 25లు ఇవ్వడానికి నిర్ణయించినప్పటికి నెలలో రూ. 250 లకు మించి ఇవ్వరాదని నిబంధన విధించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

For not providing T.A. to Armed Reserve Police for the entire 30 days.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

For not controlling the fake encounters.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

వైరాజు డ్యూటీలోవున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి బజారులో గుండెపోటు వచ్చి పడిపోగా ప్రజలు పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేసి చెప్పారు. రెండు గంటల వరకు తిరిగి చూచినవారు లేరు. ఈ లోగా ఆ ఉద్యోగి చనిపోయాడు. ఆ సమయములో అక్కడికి వచ్చిన స్థానిక వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ మిట్టపల్లి జనార్ధనరావు ఆలస్యంగా వచ్చిన పోలీసు వారిని ఆలస్యం చేశారని అడిగినందుకు ఆయనను ఒక రోజంతా పోలీసు స్టేషన్‌లో వుంచి అలజడికి కారకులయ్యారు. పై అధికారుల జోక్యంతో జామీనుపై వదిలారు. వర్తక సంఘం కేసుపై అధికారుల దృష్టికి తెచ్చిన సబ్‌యిన్‌స్పెక్టర్‌పై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

మధుర పోలీసు స్టేషన్ సబ్‌యిన్‌స్పెక్టరు శ్రీ ఆంజనేయులు కాజీపురం గ్రామంలోని కొందరు తమపై కేసు వున్నదని తెలిసి పోలీసు స్టేషన్‌కు వెళ్ళగా వారిని తన యిష్టమొచ్చినా బూతులు (కాగితంపై వ్రాయ వీలుగాని) తిడుతూ, కమ్మ అనే కులం పేరు తిడుతూ మా పార్టీ పేరు పెట్టి తిట్టడం, దారుణంగా కొట్టడం దీనికై జిల్లా గ్రామాధికారుల దృష్టికి తెచ్చిన సదరు సబ్‌యిన్‌స్పెక్టర్‌పై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Polic? Administration by Rs. 100

గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో పోలీసుల కొరకు నిర్మించిన గృహములు సక్రమముగా కట్టుబడి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

గుంటూరు జిల్లా సత్తెనపల్లి బట్టల వ్యాపారులపై అక్రమంగా కేసు బనాయించి ఇంతవరకు ఉపసంహరించనందుకు నిరసనగానూ, ఆ సందర్భంగా బట్టలు దొంగతనం చేసిన వారిపై ఏ కేసు పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

కొల్వ శ్రీరాంపురం, పెగడపల్లి వర్మ రాములుతోపాటు మరో ఇద్దరిని పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.పి.ఐ. జెండా ఎగురవేసినాడనే కక్షతో, పాలి వారితో భూమి తగాదాలో జోక్యం కల్పించుకొని విపరీతమైన దెబ్బలు అక్రమంగా కొట్టిన దౌర్జన్య చర్యకు వ్యతిరేకముగా, నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

పోలీసులకు రోజు టి.ఎ. 25లు నిర్ణయించి నెలసరి లెక్క 250 రూపాయలకే పరిమితి విధించడం పై అధికారులకు పరిమితి విధించకపోవడం వలన క్రింది చిన్న ఉద్యోగులపై పరిమితి ఎత్తివేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

పోలీసు సబ్ఇన్స్పెక్టర్లకు వాహనాలు మంచివి, అధునాతనమైన ఆయుధాలు సరఫరా చేయనందువల్ల కలుగుతున్న నష్టమునకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

ప్రతి మండలానికొక పోలీసు స్టేషన్ ఏర్పరచలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

శాంతి భద్రతలు వైఫల్యము చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

కిడ్నాప్ కాబడిన గోదావరిఖని ఎస్.ఐ. సత్యనారాయణవారి కుమారుని జాడ అదే విధంగా కరీంనగర్ కానిస్టేబుల్ యాదగిరి కిడ్నాప్ అయిన వారి జాడలు తీయడంలో వైఫల్యము చెందిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామం, తాటిపల్లి వెంకటలక్ష్మిని ఆమె భర్త నివాసములో వుండగా మాయంచేసి భర్త రెండవ బార్యతో కాపురం చేస్తున్న వానిపై ఏచర్య తీసుకోకపోవడంకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

పోలీసుల అధికారుల విధి నిర్వహణలో జోక్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 2 13,67,99,000 for Police Administration by Rs. 100

రాష్ట్రంలో శాంతి, భద్రతలు కాపాడటంలో పూర్తిగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

Corruption and partisan action in all police stations in the State continued unabated.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

Failure of the department to locate the real culprits and subject the innocent to harassment with none of Naxalite sympathisers in Kollapur, Peddakottapally, Koder, Pagal, Veepangur, Metpally of Mahaboobnagar District.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

కార్వాన్ నియోజకవర్గంలోని కుల్సుంపుర పోలీసు క్వార్టర్సు మరమ్మత్తులు ఇంతవరకు చేయించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 213,67,99,000 for Police Administration by Rs. 100

వరంగల్ జిల్లాలో రాడికల్సు అన్-సోషల్ ఎలిమెంట్సు ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, బస్సులు తగులబెడుతూ కల్గిస్తున్న నష్టాలను అరికట్టుటకు తగినంతగా పోలీసు సిబ్బందిని పోలీసు శాఖకు ఇవ్వకపోవడానికి నిరసనగా.

DEMAND NO.XIII—JAILS ADMINISTRATION Rs. 11,72,01,000

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

జైళ్లలో అలవాటైన నేరస్థుల చేతిపనులు చేయించి వారి కుటుంబాలకు కొంత ఆదాయం వచ్చునట్లు ఖైదీలను సంస్కరించని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

జైళ్లలో జరుగుతున్న అవినీతిని అరికట్టని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

సబ్-జైళ్లను శాసనసభ్యులు సందర్శించుటకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

సబ్-జైళ్ల గార్డు డ్యూటీ స్థానిక పోలీసుకు నిమిత్తం లేకుండా ప్రత్యేకంగా గార్డులను నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

కరీంనగర్ జిల్లా జైలులో 100 ఖైదీలు ఉండే చోటులో 200 లకు పైగా క్రిక్కిరిసి వుంచిన చర్యకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

జైలులోవున్న ఖైదీలకు వారి కుటుంబాలలో బిడ్డల పెళ్లిళ్లకు తల్లి, దండ్రుల మరణాల సందర్భంలో, అత్యవసర పరిస్థితులలో తెలుగుదేశం వారైతే తొందరగా బెయిలు పిటిషన్ మంజూరు మిగతా వారైతే బెయిలు దొరకక పోవడం లాంటి విపక్షకు

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

జైళ్లలోకి పోయిన అమాయకులను, తీర్చిదిద్ది తప్పులను గుర్తింపుచేసి తిరిగి జైళ్లుకు పోకుండా చేయుగల జ్ఞానోదయం కలిగించగల క్లాసులు, లేదా పాఠాలను నేర్పగల చర్య చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,72,01,000 for Jails Administration by Rs. 100

Failure of the Government for not opening the Sub-Jail at Banaganapalli.

DEMAND NO. XIV – STATIONERY AND PRINTING DEPARTMENT Rs. 18,57,74,000

To reduce the allotment of Rs. 18,57,74,000 for Stationery and Printing Department by Rs. 100

శాసనసభా ప్రొసీడింగ్స్, తదితర రిపోర్టులు 83, 84 సంవత్సరములకు సంబంధించినవి 89వ సంవత్సరంలో ప్రింటు చేస్తూ విపరీతమైన ఆలశ్యం చేస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసన గా

To reduce the allotment of Rs. 18,57,74,000 for Stationary and Printing Department by Rs. 100

విద్యార్థుల పాఠ్య పుస్తకాలు సకాలంలో ప్రింటు చేసి సప్లయి చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 18,57,74,000 for Stationery and Printing Department by Rs. 100

ప్రింటింగ్ కాగితం, మరియు ప్రింటింగ్ ఛార్జీలు విపరీతంగా పెరిగినందుకు సమయానికి పుస్తకాలు, నోటు బుక్స్ అందించలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 18,57,74,000 for Stationery and Printing Department by Rs. 100

ప్రింటింగ్ ప్రెస్ కార్మికుల కోరికలు తీర్చలేనందుకు నిరసనగా

DEMAND NO. XVI – FIRE SERVICES Rs. 9,85,20,000

To reduce the allotment of Rs. 9,85,20,000 for Fire Service by Rs. 100

అలంపూర్ క్రాస్ రోడ్డులో ఫైర్ స్టేషన్ శాంక్షన్ చేయునందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,85,20,000 for Fire Serivces by Rs. 100

ఆచంట నియోజకవర్గం అయిన ఆచంటలో ఫైరు స్టేషన్ ఏర్పాటు చేయవలసినదిగా గత రెండు సంవత్సరములుగా కోరినప్పటికీ ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 9,85,20,000 for Fire Services by Rs. 100

Failure to construct Fire-Station building and supply New Vehicle for Kollapur Fire Station.

To reduce the attotment of Rs. 9,85,20,000 for Fire Services by Rs. 100

అగ్నిమాపక యంత్రాలను సరి అయిన కండిషన్‌లో ఉంచుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,85,20,000 for Fire Services by Rs. 100

నా నియోజకవర్గంలోని భద్రాచలం యందు ఒక ఫైరు ఇంజన్ ఉన్నది. కాని అక్కడ నుండి 150 కిలోమీటర్స్ పరిధిలో ఎక్కడా ఫైర్ ఇంజనే లేనందున వెంకటాపురంలో పెట్టమని చెప్పినాను; కాని ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 9,85,20,000 for Fire Services by Rs. 100

ప్రతి మండలములో ఫైర్ స్టేషన్‌లు నిర్మించనందుకు నిరసనగా.

DEMAND NO. XVII - PENSIONS Rs. 208,22,37,000

To reduce the allotment of Rs. 208,22,37,000 for Pensions by Rs. 100

Non-granting of pension relief to the Government employees who retired from service for the past 3 years.

To reduce the allotment of Rs. 208,22,37,000 for Pensions by Rs. 100

రిటైర్ అయిన ఉద్యోగులకు రిటైర్ అయిన రోజుననే పెన్షన్ చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 208,22,37,000 for Pensions by Rs. 100

పెన్షన్లు ప్రతి నెల సకాలంలో లబ్ధిదారులకు అందజేయడంలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 208,22,37,000 for Pensions by Rs. 100

ఖమ్మం జిల్లా ట్రెజరీ నుండి వితంతువు, వృద్ధాప్యపు పెన్షన్లు శాంక్షన్ అయినప్పటికీ నెలల తరబడి సంబంధించిన వ్యక్తులకు రావలసిన డబ్బు పంపించు ఏర్పాటు చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 208,22,37,000 for Pensions by Rs. 100

శాసన సభ్యుల తదనంతరం శాసన సభ్యుల సతీమణులకు పెన్షన్ వర్తింపచేయలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 208,22,37,000 for Pensions by Rs. 100

వ్యవసాయ కార్మికుల, వృద్ధుల, విధవరాండ్ర మరియు యితరుల పెన్షన్లు ప్రతి నెల పెన్షన్లు ఆమోదించలేనందుకు వాటిని పెంచలేనందుకు నిరసనగా

Sri Nallapureddy Srinivasul Reddy :— Sir, with regard to cut-motions, I have a point of order under rule 134&135. It is said they are subject to admission by Honourable Speaker. That means they have not be en admitted, and therefore, it is an invalid document.

Mr. Speaker :—How can they be invalid. You know Mr. Srinivasul Reddy, when you presented the Demands, the cut-motions were in this fashion only. They are the prototypes.

Sri Nallapureddy Srinivasul Reddy :—So, you have now admitted them.

Mr. Speaker :—Yes.

Sri Nallapureddy Srinivasul Reddy :—Then it is all right. Thank You.

ప్రకటన :

ప్రశ్నలను అనుమతించుటకుగాను అనుసరించు నిబంధనలు

Mr. Speaker :—I am to announce to the House for the benefit of Honourble Members that the conditions of admissibility of questions laid down in Sub-rule (2) of Rule 43 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly shall equally apply to the supplementary questions also. But it is observed in practice that most of the members are not following the said Rules. Besides these Rules, I request the Members to strictly adhere to the following points while putting supplementaries :

It is the sole discription of the Chair to call upon any Member to put supplementary question. However by convention, precedence in the matter of asking supplementaries is generally

given to the Member who has tabled the main question and thereafter to those Members whose names appear against the questoin and Members should not voice any grievance in this regard.

The member who has tabled the question has a right to withdraw or get his question postponed to a subsequent date with the consent of the Speaker. Therefore, whenever a question listed in the Agenda is withdrawn or postponed no Member should raise any objection or plead for its being taken up for answer.

Supplementary questions seeking assurances from Ministers or seeking expression of opinion on a matter is inadmissible. Supplementary questions should seek information rather than furnish information or make suggestions for action.

Supplementaries should not be prefaced with introductions and Ministers reply thereto.

Supplementary should be brief and to the point.

Supplementary should be specific, relevant and within the scope of subject matter of the main question.

Supplementary should not be based on the reply given to another supplementary.

Canvasing for giving opportunities to Memders for putting supplementaries is not permitted.

Supplementary question put by Members not called by the Chair need not be answered.

No member should claim a right to be called to ask a supplementary with respect to any particular question merely on a ground that it belongs to his constituency or District etc.

No member should put more than one supplementary at a time.

Members should not repeat parts of the main question if any disallowed or omitted at the time of admission while asking supplementaries.

A Minister has right to ask for notice if he is not in a position to answer at once a supplementary question.

Save as otherwise provided in the Rules no Member is enritled to ask for postponement of the question either on the ground that his question is listed in the Agenda in the end and that there are no chances for putting sufficient number of supplementaries or that insufficient answers are provided by the Minister. In all such cases the only remedy available to the Members is to seek half-an-hour discussion under Rule 70 setting out the points on which he needs further elucidation. In future no questions will be postponed when once they are listed in the Agenda except as provided in the Rules.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :—పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్-వీటిని రూల్సు బుక్‌లో ఇన్‌కార్పొరేట్ చేస్తున్నారా? రూల్సు కమిటీ.......

మిస్టర్ స్పీకర్ :—సేమ్ రూల్సు....

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—మీ డిస్క్రిషన్ ప్రకారం యిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :—అయాం రిమైండింగ్ ఇట్....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—రూల్సు కమిటీ సలహా తీసుకోండి. అదే విధంగా బిఎసి సలహాలు తీసుకోండి. మీరు మొత్తం సభ్యుల యొక్క....

మిస్టర్ స్పీకర్ :—ఉన్న రూల్సు చదివి వినిపించాను అంతే....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మనకు ఒక సాంప్రదాయం ఉన్నది. ఒక్క సప్లి మెంటరీ అంటే యిబ్బందిగా ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ :—దాన్ని సంప్రదాయంగా చెప్పడం జరిగింది. రెండవ సప్లి మెంటరీకి కూడా అవకాశం యిస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఏ సందర్భంలో యీ యిష్యూ వచ్చింది అనేది మాకు అర్థం కావడంలేదు.

మిస్టర్ స్పీకర్ :—రోజూ నేను ఉదయం చెప్పడం జరుగుతున్నది.

(శ్రీ కె. సత్యనారాయణ అధ్యక్ష స్థానములో వున్నారు.)

1989-90 సంవత్సరమునకు బడ్జెట్ గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(1) అభ్యర్థన నెం. XXXVII సాగునీటి శాఖ క్రింద

(2) అభ్యర్థన నెం. XLV శాస్త్ర - సాంకేతిక విజ్ఞాన పరిశోధనలు క్రింద

(3) అభ్యర్థన నెం. XXXVIII చిన్నతరహా సాగునీరు క్రింద

(4) అభ్యర్థన నెం. XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి క్రింద

డా॥ ఎం.వి. మైసూరారెడ్డి :—అధ్యక్షా, రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన సేద్యపు నీటిరంగం, విద్యుచ్ఛక్తి రంగాలకు మీరు యీ డిమాండును ఇనిషియేట్ చేయడానికి నాకు అవకాశం యిచ్చినందుకు అభినందనలు తెలియచేస్తున్నాను. ఈరోజు నేను ఒక చిన్న పద్యాన్ని చెప్పుతాను. సమరసింహారెడ్డిగారు చెప్పినట్లుగా ఎక్కువ చెప్పకుండా కొద్దిగా చెబుతాను. ఛందస్సు వుండదు ఏమీ వుండదు.

"సుజలాం సుఫలాం నాటి మాట
అసుజలాం అసుఫలాం నేటి మాట
ఇంటింటికో దీపం నాటి మాట"

(ఇంటరప్షన్)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— వెల్‌కం చేస్తున్నాను అధ్యక్షా, కాని.........రూల్సు ప్రకారంగా వారు ఆ పద్యాన్ని చూచి చదవడానికి వీలు లేదు. మేము సంతోషపడుతున్నాము. కాని మైసూరారెడ్డిగారు చూడకుండా చదవమనండి. చాలా సంతోషం.

(ఇంటరప్షన్)

డా॥ ఎం.వి. మైసూరారెడ్డి :—"ఇంటింటికో దీపం అనేది నాటి మాట
మింటికంటె కరెంటు నేటి మాట
భూన భోంతరాల్లో మిగిలింది బూడిద మూట

వినవయ్యా కలియుగ విశ్వామిత్ర!"

(ఇంటరప్షన్)

డిమాండుకు సంబంధించే ఉన్నది. తమరు చదవమంటే మళ్ళీ చదువుతాను. రాష్ట్రాభివృద్ధికి రెండు రంగాలను........

శ్రీ కె.వి. నారాయణరావు :—కవి సమ్మేళనం పెట్టుకుంటే బయట పెట్టుకోండి....

(ఇంటరప్షన్)

మ. 12-10 రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకలాంటి ఈ రెండు రంగాలకు నిధులు సక్రమంగా కేటాయించక, పాలకుల అనాదరణకు, నిర్లక్ష్యానికి గురిఅయి నిర్వీర్యమై, నిస్తేజమై పోయాయి ఈ రెండు రంగాలు.

శ్రీ టి. సీతారాం :—అధ్యక్షా, యిది మైసూరారెడ్డిగారి కవిత్వమా, లేక సమరసింహారెడ్డిగారి కవిత్వమా?

మిస్టర్ స్పీకర్ :—నేనూ అదే అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాను.

(నవ్వులు)

డా॥ ఎం.వి. మైసూరారెడ్డి :—అధ్యక్షా, రాష్ట్రాభివృద్ధి చిన్నాభిన్నం అయింది. దీనికి సంబంధించి నూటికి నూరుపాళ్ళూ ఈ ఖ్యాతి తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. మొదటిరంగమైన ఇరిగేషన్ విషయంలో ప్రతిరోజూ చెబుతూనే వుంటారు. 'మా ప్రభుత్వం వచ్చిన తరువాత మేము 200 కోట్ల

రూపాయలు, రూ. 300 కోట్లు, రూ. 500 కోట్లు. ఈవిధంగా కోట్లాది రూపాయలు యిరిగేషన్ రంగానికి ఖర్చు చేయడం కోసం 'కేటాయించాము' అని గొప్పగా, ఘనంగా చెప్పుకొంటారు. నేను సూటిగా ఒక ప్రశ్న ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈనాడు రాష్ట్రం ఆదాయం ఎంత ? సేల్స్‌టాక్స్, ఎక్సైజ్‌పన్నుల రూపంలో వసూలు చేస్తున్నది ఎంత ? అందులో ఈ రంగానికి కేటాయించింది ఎంత ? 6 కోట్ల ఆంధ్ర ప్రజలకు సంబంధించిన ఈ రంగంమీద మీరు కేటాయించుతున్న నిధులు ఎక్కువ కావడం కాదుగదా, తగ్గిపోతున్నాయి. ఒకమారు పర్సంటేజ్‌ని పరిశీలించండి. వరుసగా ప్రతి సంవత్సరం మీరు కేటాయించిన నిధులు, ప్రణాళికా కేటాయింపులో యిరిగేషన్ రంగానికి కేటాయించిన నిధులు పర్సెంటేజ్ చూస్తే ఏ మాదిరిగా వున్నాయో పరిశీలించండి 1981-82 29 శాతం, 1982-83 29 శాతం వుంటే, 1983-84 వ సంవత్సరంలో అది 22 శాతానికి తగ్గింది. దాదాపు 7 శాతం దాకా తగ్గిపోయింది. 1984-85లో 22 శాతం, 1985-86 27 శాతం, 1986-87 27 శాతం, 1987-88లో 24 శాతం, 1988-89 లో 27 శాతం అని చూపించారు. బడ్జెట్ కేటాయింపు, వార్షిక ప్రణాళికలో పర్సంటేజ్ తీసుకుంటే, పర్సంటేజ్ తగ్గిపోయింది. చూడడానికి ఒకటి, రెండు పర్సెంట్ తగ్గినట్లు కనబడవచ్చు. కానీ యిరిగేషన్ కొరకు కేటాయిస్తున్న నిధులు కోట్లాది రూపాయలు తగ్గిపోతున్నాయి. ఒకమారు, సాగులోకి తెచ్చిన భూమి విస్తీర్ణాన్ని పరిశీలిస్తే, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జూన్ 1983 కి ముందు మేజర్ మరియు మీడియం యిరిగేషన్ క్రింద ఆంధ్రా రీజియన్‌లో క్రియేట్ చేసిన యిరిగేషన్ పొటెన్షియల్ 5226 వేల హెక్టార్లు, రాయలసీమలో 58 వేల హెక్టార్లు, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక జూన్ 1983 తరువాత మేజర్ మరియు మీడియం యిరిగేషన్ క్రింద ఆంధ్రా రీజియన్‌లో 121 వేల హెక్టార్లు, తెలంగాణాలో 100 వేల హెక్టార్లు, రాయలసీమలో 19 వేల హెక్టార్లు. ఇంత యిరిగేషన్ పొటెన్షియాలిటీ మేము అధికారంలోకి వచ్చాక క్రియేట్ చేశామని ఘనంగా చెప్పుకుంటారు అధ్యక్షా. ఇదంతా అధికారులు తయారుచేసిన రికార్డులను చూసి చెబుతున్నారు. వాస్తవానికి ఒకమారు ఆలోచిస్తే ఆంధ్రా రీజియన్‌లో యిరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేసింది కేవలం నాగార్జునసాగర్, వంశధారల క్రిందనే. 120వేల హెక్టార్లలో ఎక్కువ భాగం వీటి క్రిందనే వుంది. నాగార్జునసాగర్, వంశధార ప్రాజెక్టులను ఎవరు మంజూరు చేయించింది, ఎవరు డబ్బు ఖర్చుపెట్టి ప్రాజెక్టులను కట్టించింది అందరికీ తెలుసు. తెలంగాణాలో రామపాదసాగర్ ప్రాజెక్టు, రాయలసీమలో టిబిహెచ్‌యల్‌సి క్రింద ఆయకట్టును డెవలప్ చేశారు. ఎవరో కట్టిన ప్రాజెక్టులలో అంతో యింతో డబ్బు ఖర్చుచేసి యిరిగేషన్ పొటెన్షియల్‌ను క్రియేట్‌చేసి దాన్ని ఘనంగా చెప్పుకుంటున్నారు. ఇది ఎట్లా వుందంటే 'సొమ్మొకరిది, సోకు మరొకరిది' అన్నట్లుగా వుంది. కేవలం వీరే స్వంతంగా ప్రాజెక్టులను యిన్‌వెస్టిగేషన్ చేయించి, స్కీమును శాంక్షన్‌కు పంపించి, మంజూరు చేయించుకొని ఒక్క హెక్టారుకు అయినా యిరిగేషన్

ప్రొటెన్షియల్ సాధించిన ప్రాజెక్టు ఒక్కటైనా చూపమనండి. మొత్తమంతా దీపంపెట్టి వెదకినా వీరికి ఒక్క ప్రాజెక్టు దొరకదు. ఎన్నో మాటలను ఘనంగా, గొప్పగా లెక్కల్లో అయితే చెబుతారు. వీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి అధ్యక్షా. ఈ ప్రాజెక్టులకు కావలసిన నిధులను కేటాయింపుల్లో అయితే ఘనంగా చూపిస్తారు అధ్యక్షా. ఖర్చుపెట్టేసరికి పిసనారితనం రొండిన పెట్టి మూట కట్టుకొని కూర్చుంటారు. ఒకసారి పరిశీలన చేసినట్లయితే, ఏడవ ప్లాన్‌లో శ్రీరామసాగర్ ప్రాజెక్టుకు రూ. 500 కోట్లు కేటాయించారు అన్నారు. ప్లాన్‌లో 300 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని కేంద్ర ప్రభుత్వానికి ఘనంగా చూపించి, బడ్జెటులో రూ. 350 కోట్లు కేటాయించి ఖర్చు చేసింది మాత్రం రూ. 190 కోట్లు. శ్రీశైలం కుడి కాల్వ క్రింద కేంద్ర ప్రణాళికా సంఘానికి రూ. 80 కోట్లు ఖర్చు చేస్తామని చూపించి, చెప్పిన దానికంటే ఎక్కువే కేటాయిస్తున్నామని రూ. 200 కోట్లు బడ్జెటులో కేటాయించారు. ఖర్చు విషయానికి వచ్చేవరకు రూ. 70 కోట్లు ఖర్చు చేశారు. ఇవి కూడా తెలుగు గంగవి, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌వి కలిపి దీనిలో చూపించారు. స్వంతగా ఖర్చు చేసింది ఏమీ లేదు.

అతి తక్కువ కాలంలో నీటిపారుదల సౌకర్యం కల్పించే మీడియం యిరిగేషన్ ప్రాజెక్టులకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి రూ. 250 కోట్లు కేటాయిస్తామని చెప్పి రూ. 128 కోట్లు బడ్జెటులో చూపించి రూ. 100 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పంచపాండవులంటే మంచం కోళ్ళలాగ ముగ్గురే అని మూడు వేళ్లు చూపించి, బోర్డు మీద రెండు అని వ్రాసి, తుడిపారట ఒక పంతులుగారు. వార్షిక ప్రణాళికలను మనం చూస్తే 1983-84 సంవత్సరములో 237 కోట్ల రూపాయలు యిరిగేషన్‌కు ఖర్చు చేస్తామని చూపించి ఖర్చు పెట్టింది మాత్రం రూ. 170 కోట్లు. 1984-85 సంవత్సరానికి రూ. 265 కోట్లు ఖర్చు పెడతామని చెప్పి బడ్జెటులో చూపించారే గాని ఖర్చు చేసింది 230 కోట్లు మాత్రమే. 1987-88 సంవత్సరములో మరో ఘోరం ఏమంటే, యిరిగేషన్ కొరకు ఏ ప్రభుత్వం, ఎక్కడా కేటాయించనన్ని నిధులు కేటాయించామని మన ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలో ప్రకటించారు. రూ. 530 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. ఖర్చు చేసింది మాత్రం రూ. 270 కోట్లు. ఏ విధంగా చేస్తున్నారంటే ఈనాడు మనం సంవత్సరాంతానికి వచ్చేవరకు ఏ ఇంజనీరింగు శాఖకు వెళ్లి చూసినా ఆగస్టు నుండి మార్చి వరకు పనులు జరగడం లేదు. ఏమిటని అడిగితే 'పనులు నిలపండి అని చెప్పారు' అని చెబుతున్నారు. పనులు చేస్తే డబ్బు యివ్వడానికి వీలు లేదని ఫోన్స్ ద్వారా చెప్పినట్లు, ఆర్డర్సు కూడా పంపినట్లు, చెబుతున్నారు. ఆగష్టు నుండి మార్చి దాక ఏ ప్రాంతంలోను, ఏ ప్రాజెక్టు మీదా గడ్డపార పెట్టిన పాపాన పోకుండా, పనులు చేయకుండా నిలబెట్టి 'మేము గొప్పగా, ఘనంగా యిరిగేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాము' అని అంటున్నారు. కేవలం అంకెల గారిడీ తప్ప అంతకు మించి ఏమీ లేదని మనవి

చేస్తున్నాను. పాపం మన రామారావుగారు ముఖ్యమంత్రి కాకముందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికను ప్రకటించారు అధ్యక్షా. మీ అందరికి తెలిసే వుంటుంది. పుస్తకం చదివే వుంటారు. ఇది రామారావుగారి ఎన్నికల ప్రణాళిక కాబట్టి చదువుతున్నాను. "కాంగ్రెస్ నాయకులు పునాది రాళ్ళను వేయడం పట్ల చూపే ఉత్సాహం ప్రాజెక్టులను పూర్తి చేయడంపట్ల చూపక పోవడం వల్ల రాష్ట్రంలో నీటి వనరులు పుష్కలంగా వున్నా సేద్యపు నీటి కొరత తీరడం లేదు. ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తి అవుతాయో ఎవరికీ తెలియదు. మంత్రులు మోసపు ప్రకటనలు చేసి ప్రజల కళ్లు కప్పాలని అనుకుంటున్నారు. రాజకీయ కారణాలతో పునాది రాళ్లు వేయడం, అనాలోచిత ప్రకటనలు చేయడం తెలుగుదేశం ప్రభుత్వానికి తగవు" అని ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. ఇది ఏదో హరిదాసు చెప్పిన కథ లాగా వుంది. 'ఉల్లిపాయ వేయవద్దు అని ప్రజలకు చెప్పానే తప్ప నీకు చెప్పలేదు కదా. నాకు ఉల్లిపాయ లేకుండా భోజనం పెడితే ఎట్లా' అని అన్నాడట. ఆయన చెప్పే శ్రీరంగనీతులు ఎలా వున్నాయి? చేసే పనులు ఎలా వున్నాయి?

శ్రీ టి. సీతారాం :— మేము వేసిన పునాదులు ఎగ్జిక్యూట్ అవుతున్నాయి. వాళ్లు వేసినవి అట్లాగే వుంటున్నాయి.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి :— రామారావుగారు అనాలోచితంగా పునాదిరాళ్లు వేసిన వాటి గురించి చెబుతున్నాను. సుంకేసుల బ్యారేజ్ రూ. 30 కోట్లు అవుతుంది. బ్యారేజ్‌కి ఫౌండేషన్ స్టోన్ వేశారు. పులిచింతల రూ. 150 కోట్లు కాస్ట్ అయ్యే దానికి, ఫౌండేషన్ స్టోన్ వేశారు. గాలేరు, నగరి రూ. 800 కోట్లు కాస్టు, దానికి ఫౌండేషన్ స్టోన్ వేశారు. అక్కంపల్లి రూ. 300 కోట్లు స్కీము, హైదరాబాదుకు మంచినీటి సరఫరా కొరకు ఉద్దేశించిన స్కీము దానికి ఫౌండేషన్ స్టోను వేశారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు రూ. 17 కోట్లు, పోలవరం రూ. 2,665 కోట్లు, ఇచ్చంపల్లి రూ. 370 కోట్లు, మిడిమానం యిరిగేషన్ కొరకు వాగ్దానం చేసింది రూ. 170 కోట్లు అంటే దాదాపు రూ. 4,622 కోట్లు అవుతాయి. వీరు చేసిన వాగ్దానాలు తీర్చడానికి వాగ్దానాలు చేసినవీ, పునాదిరాళ్లు మ॥ 12-20 వేసినవీ, పూర్తి చేయాలంటే రూ. 4,622 కోట్లు అవుతుంది. పోలవరం క్రింద ఇదే ఎన్నికల ప్రణాళికలో మరొక మాట చెప్పారు. "కేంద్రం అనుమతి, నిధులు లేకుండా, నిధులు కేటాయింపు లేకుండా ముందే ఆర్భాటంగా శంఖుస్థాపన మాత్రం జరిపిన పోలవరం ప్రాజెక్టుకి అతీగతీ లేకుండా పోయింది" అని చెప్పారు. ఈ పోలవరం ప్రాజెక్టు విషయంలో చూస్తే, కేంద్రానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రపోజల్స్ పంపితే, కామెంట్స్ అడుగుతూ, వివరణలు కోరుతూ కేంద్ర ప్రభుత్వం సి.డబ్ల్యు.సి. నుండి క్లియరెన్స్ కోసం పోలవరం ప్రాజెక్టు రిపోర్టు మన రాష్ట్రానికి వచ్చింది. ఎన్విరాన్‌మెంటల్ రిపోర్టుపై కూడా కామెంట్స్ అడుగుతూ వచ్చింది. ఇంతవరకూ వాటికి సమాధానాలు పంపలేదు. 7 సంవత్సరాలయినా ఇ

కామెంట్స్‌కి సమాధానం పంపలేదు. ముఖ్యమంత్రిగారు ఎట్లామాట్లాడారో చూడండి. ఇచ్చంపల్లి మూడు రాష్ట్రాలకు సంబంధించిన ఇంటర్‌స్టేట్స్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్టుకి సంబంధించి మూడు రాష్ట్రాలకు చెందిన ఒక కమిటీ కూర్చుని, రిపోర్టు తయారు చేసి, ప్రపోజల్స్ పంపవలసిన అవసరం ఉంది. 7 సంవత్సరాలయినా ఈ ఇచ్చంపల్లి ప్రాజెక్టుకి సంబంధించిన పరిశీలన చెయ్యలేకుండా ఉన్నారు. వాగ్దానాలు మాత్రం గంభీరంగా చేశారు. కేంద్రం అనుమతి లేకుండానే, నిధుల కేటాయింపు లేకుండానే ఎన్నిటికి పునాదులు వేశారో మీరు చూస్తూనే ఉన్నారు. ఈ బడ్జెటులో సుంకేశుల ప్రాజెక్టుకి రూ. 1 కోటి మంజూరు చేసినా, కేవలం రూ. 30 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. ఈ విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. ఇటువంటివి ఇంకా ఉన్నాయి. తరువాత మీకు పంపిస్తాను. చూడండి. 'ఆన్ గోయింగ్ స్కీమ్స్' తీసుకుంటే, వాటికి ఈ సంవత్సరం కేటాయించినది రూ. 300 కోట్లు తీసివేస్తే, వీటి నిర్మాణానికి రూ. 2,450 కోట్లు అవసరం ఉంటుంది. రామారావుగారు అనాలోచితంగా చేసిన వాగ్దానాలనండి, డబ్బు లేకుండా పునాది రాళ్లు వేసినవి అనండి, ఆయన దృష్టిలోపమయినా అనుకోమనండి, నాకు అభ్యంతరం లేదు. వీటికి రూ. 4,622 కోట్లు కావాలి. అంటే సుమారు మొత్తం రూ. 7 వేల కోట్లు అవుతుంది. ఈ రూ. 7 వేల కోట్లకి ప్రస్తుత పరిస్థితులను బట్టి రేట్ల ఎస్కలేషన్ ప్రకారం చూసినా, రివిజన్ ఆఫ్ రేట్స్ ప్రకారం చూసినా దాదాపు సంవత్సరానికి రూ. 400 కోట్లు పెరుగుతూ ఉంటుంది. బడ్జెటులో కేటాయించినది రూ. 300 కోట్లు కాగా, పెరిగేది రూ. 400 కోట్లు అంటే కేవలం పెరిగే దానికి మాత్రమే కేటాయించిన మొత్తం సరిపోతుందన్నమాట. పనులు నామమాత్రంగా చేయడానికి ఉపయోగం ఉంటుంది. ఎక్కువగా ఉపయోగ పడదు. వేసిన పునాది రాళ్లకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, హెలికాప్టర్‌లో వెళ్లి, ఉద్దిమడుగు, కరకంబాడి, పులిచింతల, సుంకేశుల, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు, శ్రీశైలం కుడి కాలువ పనులు పూర్తి కావడానికి అని పునాది రాళ్లు వేసినారు. అవి అన్నీ హైదరాబాదుకి తరలించి, హైదరాబాదులో ఒక స్థలం తీసుకుని క్వార్టర్స్ కడితే 294 మంది శాసన సభ్యులకు గృహవసతి కలుగుతుంది. అంత ఘనంగా పునాది రాళ్లు వేశారు. ఇటువంటి పరిస్థితులలో మన రాష్ట్రంలో లభ్యమయ్యే నదీ జలాలలో 75 శాతం డిపెండబిలిటీ బేసిస్ తీసుకొని, ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయాలంటే దాదాపు 88 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయవచ్చు. అల్టిమేట్ ఇరిగేషన్ పొటెన్షియల్ అంటారు. 88 లక్షల హెక్టార్లకి ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చెయ్యడానికి మన రాష్ట్రంలో నదీ జల సంపద లభ్యమవుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పరిపాలనలో 40 లక్షల హెక్టార్లకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేసింది. కాని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2 లక్షల హెక్టార్లకు ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ అయింది. మొత్తం 88 లక్షల హెక్టార్లలో 50 శాతం మాత్రం మిగిలింది. మిగిలిన ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయాలంటే, ఈ ప్రభుత్వం ఈ

రకంగా నిధులను కేటాయిస్తూపోతే సెంట్ పర్సెంట్ ఇరిగేషన్ పొటెన్షియల్‌ను చేరుకోవాలంటే ఎంతకాలం పడుతుందో ఆలోచించండి. ఇంత డబ్బు కేటాయించలేక, నిధులు లేక అల్లాడుతూ "ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు" కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్‌లు ఇవ్వడం లేదంటారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాజెక్టుల క్లియరెన్స్ కేవలం వారు మానిటర్ చేయడానికి మాత్రమే అవసరం అవుతుంది. మన రాష్ట్రంలో గల నదులు ఎక్కువగా అంతర్ రాష్ట్ర నదులే. వీటి మీద ఇతర రాష్ట్రాలకూ హక్కుంది. కనుక ఇంటర్‌స్టేట్ వాటర్ డిస్‌ప్యూట్ యాక్ట్, 1956 ప్రకారం ట్రిబ్యునల్ వేసి నదీ జలాలను కేటాయించారు. ఆ ప్రకారమే ప్రాజెక్టులు కట్టాలి. అటువంటి ప్రాజెక్టు రిపోర్టులను కేంద్ర ప్రభుత్వానికి పంపితే నీటి లభ్యత ఉంటుందా లేదా చూసి క్లియరెన్స్‌ను సి.డబ్ల్యు.సి. ఇవ్వాలి. అదీ నామమాత్రం. సి. డబ్ల్యు. సి. వద్ద నిధులు క్లియర్ అయితే, అప్పుడు ప్లానింగ్ కమీషన్ వద్ద నిధులు క్లియర్ చేస్తారు, అటువంటిది ఈ రాష్ట్రంలో కేవలం నిధుల కొరత వల్ల పని చెయ్యలేక కుంటిసాకుతో కేంద్రం మీద నింద వేస్తున్నారు. గతంలో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం బ్యారేజి నిర్మాణం చేపట్టినప్పుడు కేంద్రం క్లియరెన్స్ వచ్చిన తరువాత చేపట్టడం జరిగిందా? చేపట్టిన తరువాత క్లియరెన్స్ వచ్చిందా? అట్లాగే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం క్లియరెన్స్ వచ్చిన తరువాత చేపట్టారా? చేపట్టిన తరువాత వచ్చిందా? శ్రీశైలం ఎట్లా చేశారు? సింగూరుకు తరువాతే క్లియరెన్స్ వచ్చింది. వీటికి ప్రాజెక్టులు నిర్మాణం అయిన తరువాత క్లియరెన్స్ వచ్చింది. కేంద్రం, ప్లానింగ్ కమిషన్ నిధులు ఇవ్వలేదని అనడం సరైన పద్ధతిగా లేదు. మన ప్రాజెక్టులకు కావలసిన నిధులు ప్లానింగ్ కమీషన్‌లో అప్రూవల్ చేస్తున్నారు. కనుక కేంద్రం క్లియరెన్స్ ఇవ్వడం లేదు అనడం కేవలం నిందారోపణలకే పనికి వస్తుంది. వేరే విధంగా పనికి రాదు.

తెలుగు గంగ ప్రాజెక్టుకి క్లియరెన్స్ రాలేదు అన్నారు. దీని గురించి చెప్పాలంటే ఇది మన ముఖ్యమంత్రిగారి విశ్వామిత్ర సృష్టి. ఇది కేవలం వివాదంలోకి రావడానికి కారణం వివాదాస్పదమైన సర్‌ప్లస్ వాటర్‌ని దీనికి కేటాయించడమే. వివాదం పెట్టేది ముఖ్యంగా కర్ణాటక ప్రభుత్వమే. అక్కడ జనతాదళ్ ప్రభుత్వం ఉంది. మన ముఖ్యమంత్రిగారు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్. జనతాదళ్ అందులో భాగస్వామి. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా రామారావుగారు కర్ణాటక ముఖ్యమంత్రిగారితో చర్చించి "ఈ ప్రాజెక్టుకి క్లియరెన్స్ రావాలి. ఒక అండర్‌స్టాండింగ్‌కి వద్దాము. మీరు అభ్యంతరము పెట్టవద్దు" అని చెప్పిన పాపాన పోలేదు. కాకపోతే ఎన్నో తప్పుడు ప్రకటనలు చెయ్యడం వల్ల ప్రజలలో అనుమానం కలుగుతుంది. ముఖ్యమంత్రిగారే ఈ విధంగా అనుమానాలు క్రియేట్ చేశారు. వాటిని తొలగించవలసిన అవసరం కూడా వుంది. ఇటువంటి పరిస్థితుల గురించి, ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తేకూడా ఈ ముఖ్యమంత్రిగారు వెళ్లలేదు. సర్‌ప్లస్ వాటర్‌లో మనకు హక్కున్నప్పుడు ముఖ్యమంత్రిగారు వెళ్లి ఆ

సమావేశంలో చర్చించి, మన హక్కులను కాపాడవలసిన వారు ముఖ్యమంత్రుల సమావేశానికి ఎందుకు వెళ్లలేదో మాకు అర్థం కావడం లేదు. ఒక్కొక్కసారి పత్రికలలో వచ్చిన ప్రకటనలు చదువుతాను. హెడ్‌లైన్స్‌లో వచ్చినవి. వీటిని చదివితే ప్రజలు ఎంతగా కన్‌ఫ్యూజ్ అవుతారో అర్థం చేసుకోండి. "రాయలసీమకు అదనంగా నీరు, సర్వేకి అధికారుల ఆదేశం-త్వరలో చర్చలు-హెగ్డేతో ఎన్.టి.ఆర్. చర్చలు" ఇది సి.యం. గారి పత్రికా ప్రకటన. "గంగను అనుమతించవద్దని కర్ణాటక ఎం.పి.ల వినతి" "హెగ్డే అపోజెస్ ఎ.పి. క్లెయిం ఆన్ కృష్ణా వాటర్" "సి.ఎంస్. మీట్ ఆన్ తెలుగు గంగ" "శంకరానంద్ పార్లమెంటులో స్టేట్‌మెంట్ ఇచ్చారు." "ముఖ్యమంత్రి గారు కలవడం లేదు". "గంగను అడ్డుకోండి" మళ్లీ కర్ణాటక వారే. "గంగపై దొంగ మాటలు చెపుతున్న ఎన్. టి. ఆర్." దేవగౌడ ఆరోపణ-శంకరానంద్ విమర్శకు జవాబు చెప్పలేని టి. డి. పి. సభ్యులు. పార్లమెంటులో-"గంగపై ఆలస్యానికి రాష్ట్రమే కారణం" "మంత్రివర్గ నిర్ణయం" చేసిందట గంగపై. ముఖ్యమంత్రిగారి ప్రకటన "తెలుగుగంగ ఆగదు" "వివాదమా? ఎక్కడుంది?" "చూద్దాం మళ్లీ కేంద్రం ఏమి చేస్తుందో?" చూడండి ఈ ప్రకటనలు ఎట్లా ఉన్నాయో? ఇట్లా రకరకాలుగా స్టేట్‌మెంట్స్ ఇస్తే ప్రజలలో కన్‌ఫ్యూజన్ వచ్చింది. వివాదం లేదని ఆయన చెబుతారు, మళ్లీ కేంద్రం ఏం చేస్తుందో చూద్దామంటారు. ఈ రాష్ట్రప్రభుత్వానికి సి.డబ్ల్యు.సి. వారు ఒక ఉత్తరం వ్రాశారట. గోదావరి డైవర్షన్స్ ఇస్తామని అంటే క్లియరెన్స్ వస్తుందని వచ్చిందట. ఇది వాస్తవమా? కాదా? వాస్తవాలు సభముందు పెడతారా? లేదా?

అధ్యక్షా, ఈ ప్లానింగ్ కమీషన్‌లో తెలుగు గంగ గురించి వీళ్ళు కేటాయించే నిధులకు ఎలాంటి అభ్యంతరం చెప్పకుండానే ప్లానింగ్ కమీషన్‌లో కూడా నిధులు కేటాయించుతున్నారు. నిధులు కేటాయిస్తే క్లియరెన్స్ రాలేదని ఎందుకు కొట్టుమిట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. అలాగే ఈ తెలుగు గంగకు ఇంతకుముందు అంజయ్యగారి హయాములో శ్రీశైలం లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ అని చెప్పి అనేవారు. వీటికి 1981 లో ఆల్ పార్టీ అగ్రిమెంటు చేసుకొన్నారు. ఆ పేపర్స్ నావద్ద ఉన్నాయి. మీకు పంపిస్తాను. మీరు కూడా చూడండి. ఆ అగ్రిమెంటులో అస్యూర్డ్ వాటర్ కేటాయించారు. ఆ అస్యూర్డ్ వాటర్ కేటాయించింది మీకు చదివి వినిపిస్తాను. The representatives of the political parties and Andhra Pradesh Government resolved unanimously that Srisailm Left Bank Canal as well as Left Bank Regulator and canals shall be taken up and completed The Srisailam Left Bank Canal will irrigate two lakh and seventy five thousand acres in Rayalaseema region. అని చెప్పి కూడా అగ్రిమెంటు చేసుకొన్నారు. ఈ అగ్రిమెంటును ముఖ్యమంత్రి రామారావుగారు వయొలేట్‌చేసి, ఈ దినం సర్‌ప్లస్ వాటర్ కేటాయించడం వల్లనే ఈ ప్రాజెక్టు అంతర్ రాష్ట్ర వివాదాలతో కూడుకొని ఇప్పుడు ఇబ్బంది కరంగా తయారయింది. దీనిని గురించి ముఖ్యమంత్రి రామారావు గారే

పరిశీలించవలసి ఉంటుంది. పరిష్కరించవలసి ఉంటుంది. ఎందుకంటే ఆయన నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ కాబట్టి— వాళ్ళు ముఖ్యమంత్రులతో మాట్లాడాలి. వంశధార ప్రాజెక్టు ఉంది. రామారావుగారు ఎప్పుడూ దానిని 'డన్, డన్' అని డ్రమ్ కొట్టినట్లు కొడుతుంటారు అసెంబ్లీలో. దాని విషయానికి వస్తే 108 ఎకరాల భూమికి సంబంధించి ఒరిస్సా ప్రభుత్వంతో తగాదా ఉంది. అటువంటి సమయంలో ఒరిస్సా ముఖ్యమంత్రిగారు, ఈ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారి వద్దకు వెళ్లినప్పుడు, మేము ఇద్దరమూ కలసి సాల్వ్ చేసుకొంటాము అంటే మీరిద్దరూ సాల్వ్ చేసుకుంటామంటే మాదేముంది, క్లియరెన్సు ఇస్తామని వారన్నారు. ఆ తరువాత ఆ ముఖ్యమంత్రిగారు, ఈ ముఖ్యమంత్రిగారు కానీ, ఈ మంత్రులు ఆ మంత్రులుకానీ, ఈ అధికారులు ఆ అధికారులు కానీ సమావేశం కాలేదు. ఆ 108 ఎకరాల సమస్య పరిష్కారం చేసుకోకుండా గండిపేటలో కూర్చొని విశ్వామిత్ర సృష్టించుకొంటున్నారు. కథలు, స్క్రిప్ట్‌లు, డ్రామాలు వేసుకొంటుంటే ఇక్కడ పరిపాలనా యంత్రాంగం ఏం జరుగుతోంది? అనేది అర్థం కాని సమస్య. దీనిని ఎందుకు పర్స్యూ చేయరు? 108 ఎకరాల గురించి పరిష్కారం చేయకుండా అసెంబ్లీలో తప్పుడు సమాధానం చెబుతూ 'డన్ డన్' అంటే ఎలా ఉంటుంది? ఇటువంటి 'డన్' ల గురించి చెప్పాలంటే ముఖ్యమంత్రి రామారావుగారు తుంగభద్రా ఎగువ కాలువ పేరలల్‌గా ఒక ఒక కెనాల్ తవ్వే దానికి రామకృష్ణ హెగ్డే గారితో మాట్లాడి ఈ సమస్య తప్పకుండా అది 'డన్' విధిన్ మినిట్స్‌లో అని చెప్పి వచ్చారు. అది డన్‌లో పడిందో, డస్ట్‌బిన్‌లో పడిందో తుంగభద్రా పేరలల్ కెనాల్ అనేది నాకు అర్థం కావడం లేదు. లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ విషయానికి వస్తే— "తాతాచారి గారి బోడు గుండు నాంచారమ్మ గారి మోకాలికి ముడివేస్తున్నట్లు" మన ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఈ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ తెలంగాణా ప్రాంతానికి ఎక్కువ నీటి సౌకర్యం కల్పించి, కరువు పీడిత ప్రాంతాలకు నీటి సౌకర్యం చేయడానికి ఈ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెలా, ఎత్తిపోతలా అనేది తేల్చవలసిన సమస్య కాని, 194 మంది శాసన సభ్యుల మీద, 6 కోట్ల ఆంధ్రుల మీద ఉంచని చెప్పి తగాదా సృష్టించి, లిఫ్ట్ చేయడం లేదు. టనెల్ చేయడం లేదు. ఏమిటి అంటే ఈయన వద్ద డబ్బు లేదు. డబ్బుల గురించి వస్తే నిరుటి సంవత్సరం దాదాపు రూ. 100 కోట్లు కేటాయించారు. ఖర్చు పెట్టింది కేవలం రూ. 5 కోట్లు. వంద కోట్లు కేటాయింపుచేసి అయిదు కోట్లు ఖర్చుపెడితే ఏమిటి? ఈ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టనెల్లో, లిఫ్టో తెలియకుండా కన్‌ఫ్యూజన్‌లో పెట్టారు. ఇక్కడ మమ్మల్ని కన్‌ఫ్యూజన్‌లో పెడితే పెట్టారు. అక్కడ కేంద్ర ప్రభుత్వం వారిని కూడా కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. లిఫ్ట్‌కి అనే స్కీమ్ క్లియరెన్సుకు పెట్టారు. సొరంగం అనే స్కీము మరలా పంపించారు. సొరంగం కనుక్కోవాలో, లిఫ్ట్ కనుక్కోవాలో

తెలియక, దిక్కుతోచక అల్లాడుతూ సి. డబ్ల్యు. సి. వాళ్లు కన్ఫ్యూజన్‌లో ఉన్నారు. ఇంత క్రియేట్ చేసినందుకు రామారావు గారికి దణ్ణం పెట్టాలి. కాంటాంగరస్ లిటిగేషన్ పెట్టడం ఈయనకే తెలుసు. మనకు తెలియదు.

గాలేరు, నగిరి విషయానికి వస్తే గాలిలో పుట్టి నగిరి ఎటు పోతుందో నాకు తెలియడం లేదు. నీళ్లు లేవు. లెవల్సు లేవు. ఏదో ఊహ అందినది ఈయనకు ఒక్కరికే కాదు. మేము కూడా ఇంతకు ముందు చెప్పాము. ఊహలో వచ్చింది గాలేరు, నగిరి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి ఇస్తామని చెప్పారు. కానీ పాపం ఈయనకంటే ముందే చాలా మందికి చాలా ఊహలు వచ్చాయి. ఆయనకే కాదు. తెలుగుదేశం ఎం.ఎల్.ఏ.లను పిలిపించి రెండు కాగితాలమీద రిప్రజంటేషన్స్ వ్రాయించుకొని గాలేరు, నగిరి ఇచ్చాము పోండి అన్నారు. కనకంపాడు, ఉద్దిపాడు దగ్గరకు హెలికాప్టర్‌లో వెళ్లి ఫౌండేషన్ వేసారు. ఎవరూ నమ్మలేదు. నేను ఇచ్చాను పొమ్మంటే ఎవరు నమ్ముతారు? ఎందుకంటే దీనికి ఇన్వెస్టిగేషన్ జరగలేదు. కొలతలు తీయలేదు. ఏమీ లేకుండానే టి. డి. పి. ఎం. ఎల్. ఏ. లను పిలిచి చెప్పారు. ఊహ వచ్చింది, ఊహాజనితం అయిందని ఒక కోటి రూపాయలు ఖర్చు పెట్టినారు. ఈ గాలేరు, నగిరి ఇంతకు ముందే బుక్‌లో ఉంది. మీకు నేను పంపిస్తాను చూడండి. (పేపర్లు అధ్యక్షుల వారికి అందజేసారు) ఈయనకంటే 4, 5 సంవత్సరాలు ముందే శ్రీశైలం కుడి కాలువను ఎక్స్‌టెండ్ చేసి మైలవరం వరకూ, మైలవరం నుంచి తుమ్మలూరు, తుమ్మలూరు నుంచి బుగ్గవంక, బుగ్గవంక నుంచి చెయ్యేరు, చెయ్యేరు నుంచి నగిరికి పోవచ్చని మేము కూడా రిపోర్టు తయారు చేసాము. ఇది 4, 5 సంవత్సరాల ముందే ఊహ వచ్చింది. అటువంటి దానిని ఈనాడు ఈయన స్పాయిల్ చేయడం కోసం నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయో ప్రొవిజన్ చూపించకుండా, శ్రీశైలం కుడి కాలువకు పేరలల్‌గా కెనాల్ త్రవ్వుతాము అంటున్నారు. శ్రీశైలం కుడి కాలువ కెపాసిటీ 19 టి.ఎం.సీ.లకు 1983లో వస్తే, ఈ దినం వరకూ దానిని త్రవ్వలేదు. కానీ దీనికి రెండింతల కెనాల్‌ను ఈయన త్రవ్వుతాను అంటే ఎవరయినా నమ్ముతారా? చాలా హాస్యాస్పదం. ఒక కాలువ ఉండగానే దానిని వెడల్పు చేస్తే సరిపోతుంది అని చెప్పితే దానికి ప్రక్కన కాలువ త్రవ్వుతాను అంటున్నారు. అయ్యే పని కాదు, పోయే పని కాదు. దీని గురించి పార్లమెంటు సభ్యుడు మద్దూరు సుబ్బారెడ్డిగారు నంద్యాలలో మాట్లాడుతూ, తెలుగుదేశం ఎం.పి. యే—గాలేరు, నగిరి గోవిందా అన్నారు. పత్రికలలో ప్రకటన వచ్చింది చూడండి. నిజంగా మాకందరికీ అనుమానాలు ఏర్పడుతున్నాయి. ముందే నీళ్లు చూపించలేదు. దానికి లెవల్సు చూపించ లేదు. డబ్బులు చూపించ లేదు. ఏదీ చూపించకుండా గాలేరులో నీళ్లు వస్తాయని చెప్పడం హాస్యాస్పదం అని చెప్పి మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఆ పేపర్ పంపిస్తాను చదవండి. (పేపర్లు అధ్యక్షుల వారికి అందజేసారు) ఆన్ గోయింగ్ స్కీమ్స్‌కు ఈ పరిస్థితి ఉంటే, మంజూరయిన స్కీమ్స్ పరిస్థితి ఏమిటి? ఎస్. ఆర్. బి. సి., శ్రీరాంసాగర్ రెండూ కూడా

మంజూరయిన స్కీమ్స్. ఎప్పుడు అడిగినా వరల్డ్ బ్యాంక్, వరల్డ్ బ్యాంకుకు పంపించాము అంటున్నారు. వరల్డ్ బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించారు. అంగీకరించినాగానీ, కేవలం ఇన్వెస్టుమెంట్‌చేసి ఈ ప్రాజెక్టు టేకప్ చేస్తే ఇవి పూర్తి అవుతాయి. వాళ్లు రీఇంబర్స్ చేస్తారు. కానీ దివాళా తీసిన ఈ ప్రభుత్వం దగ్గర డబ్బు లేక కేవలం వరల్డ్ బ్యాంక్ అని చెప్పి తప్పించుకొంటున్నారు. 1983 సంవత్సరం నుంచీ ఈ సంవత్సరం వరకూ చెప్పుకొంటూనే ఉన్నారు. ఇంకొక సంవత్సరం ఉంటే 7 సంవత్సరాలు అవుతుంది. ఇంకా వరల్డ్ బ్యాంకని చెప్పుకొంటూనే ఉన్నారు. శాంక్షన్ అయిన ప్రాజెక్టులు 7 సంవత్సరాలయినా చేయలేదు. ఇన్ని వేల కోట్ల రూపాయలకు ప్రాజెక్టులు అయిపోతాయంటే ఎవరూ నమ్మరు. సింగూరు, జూరాల ప్రాజెక్టు గురించి. జూరాల ప్రాజెక్టుకు ఒకసారి ముఖ్యమంత్రిగారు బడ్జెటులో రూ. 20 కోట్లు కేటాయించామన్నారు, కరువు నిధుల క్రింద. కరువు చూసి కన్నీరు కార్చి మరొక రూ. 20 కోట్లు చెప్పారు. మొత్తం రూ. 40 కోట్లు పెడితే జూరాల ప్రాజెక్టు పూర్తి అవుతుందీ అంటే కేవలం ఖర్చు పెట్టింది రూ. 11 కోట్లు. సింగూరు ప్రాజెక్టుకు విజయభాస్కరరెడ్డిగారి హయాములో రూ. 13 కోట్లు ఇచ్చారు. ఆ ప్రాజెక్టుకు యిచ్చిన డబ్బు ఏమయిందో తెలియడం లేదు. ఇవన్నీ కట్టబోయే ప్రాజెక్టులు. కట్టని ప్రాజెక్టులు ఇట్లా ఉంటే, కట్టిన ప్రాజెక్టులకు అసలుకే మోసం. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచీ ఏ ప్రాజెక్టులోనూ రైతుకు నీటిపారుదల కల్పించలేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేవు అంటున్నారు. టి.బి.హెచ్.ఎల్.సి.కి వస్తే నీళ్లు లేవు. ఎల్.ఎల్.సి.కి వస్తే నీళ్లు లేవు. నిజాంసాగర్‌లో నీళ్లు లేవు అంటున్నారు. 100 సంవత్సరాల చరిత్రగల కె. సి. కెనాల్ క్రింద నీళ్లు లేవు అంటున్నారు. ఎందుకు జరుగుతోంది ఇదంతా? అయ్యా, మా ప్రాంతంలో నీళ్లు లేవు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు, వేసిన పంటలు ఎండి పోతున్నాయి, వాళ్లు నాశనం అయిపోతున్నారు, లక్షలాది రూపాయలు నష్టం వస్తోందని చెబుతుంటే— మేము ఏమి చెయ్యం, దేవుడు కనికరించడం లేదు. వర్షాలు లేవు, ప్రాజెక్టులలోకి నీళ్లు రావడం లేదు అంటున్నారు. ఈ సంవత్సరం వర్షం పడింది. రైతు ఈ సంవత్సరం అయినా బాగుపడ్డాడా అంటే అది లేదు. ఇటువంటి పరిస్థితి ఎందుకు వస్తున్నది? కృష్ణా, తుంగభద్రా, కర్నాటకలో పడ్డ వాటర్ అంతా వచ్చి మన దగ్గర సముద్రంలో కలుస్తున్నాయి. పైన ప్రాజెక్టుల క్రింద కర్నాటక ప్రభుత్వంవారు అనాథరైజ్డ్‌గా ఇరిగేషన్ చేస్తున్నారు. అలా చేయడం వలన మన ట్రిబ్యునల్‌లో వాళ్లకు ఇచ్చిన కోటా కంటే ఎక్కువ నీటిని వాడుకొంటున్నారు. మైనర్ ఇరిగేషన్ స్టేజ్ I, స్టేజ్ II, స్టేజ్ III, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ అని, పంపింగ్ స్కీమ్స్ అని చాలా రకాలుగా వున్నా కూడా వారికి కేటాయించిన నీటికంటే ఎక్కువ నీరు వాడుకొంటున్నందువల్ల మన ప్రాజెక్టులకు సక్రమంగా నీరు రాలేదు. మ. 12-40

ఈ పరిస్థితిని గురించి మన ముఖ్యమంత్రిగారు ఏ రోజయినా కర్నాటక వాళ్లతో చర్చించినారా? లేదు. కానీ కర్నాటక ప్రభుత్వంవారు మన రాష్ట్రంలో వున్న నీటిని దుర్వినియోగం చేసే వారి ఇష్టప్రకారంగా వాడుకొంటున్నారు. మన ఇంజనీర్స్ వెళ్లితే వాళ్లకు పోలీస్ ప్రొటక్షన్ ఇవ్వమంటే ఇవ్వలేదు. మన ముఖ్యమంత్రిగారికి ఏమయినా చీమ కుట్టినట్లు వుందా అంటే లేదు. మొన్ననే తుంగభద్రా జలాశయం నుంచి నీరు రావలసివుంటే కర్నాటక రైతులు పోయి డామ్ దగ్గర నీరు రాకుండా తూములు బిగిస్తూ వుంటే అక్కడ పోలీసులు లేరు. బోర్డు లేదు. సెక్రటరీ లేరు. ఇంజనీర్లు లేరు. అంతా నిద్రపోయినారు. మన ముఖ్యమంత్రిగారు కనీసం ఆ ముఖ్యమంత్రి గారికి ఫోన్‌చేసి ఏమిటయ్యా ఇది అన్యాయం, మా రాష్ట్రానికి రావలసిన నీటిని వదలకుంటే ఎలా? కనీసం మా నీటిని మాకు వదలమని అడిగే హక్కు మాకు లేదా అని ఎందుకు అడగలేదు? ఆత్మగౌరవం అని ఆంధ్రప్రదేశ్ అందలం ఎక్కిన రామారావుగారు కేవలం రాజకీయ పదవికోసం ఢిల్లీలో పీఠం ఎక్కాలని కర్నాటక ముఖ్యమంత్రితో లాలూచీపడి ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవాన్ని కర్నాటక వారికి తాకట్టు పెడుతున్నారు. ఈ పరిస్థితులు ఇలా వుంటే నిన్నగాక మొన్న ఒక పత్రికలో స్టేట్‌మెంట్ వచ్చింది. తుంగభద్రలో నీరు తగ్గిపోయింది కాబట్టి వున్న 5 టి.ఎం.సి. నీరు కూడా మేము వాడుకొంటాము, మేము ముఖ్యమంత్రి గారితో మాట్లాడుతామనిచెప్పి మరల ఒక మంత్రి వస్తున్నారు. ఉన్న నీటిని కూడా తన్నుకుపోవడానికి మన నీరు మనకు రానియ్యలేదు. మరల మనకు రావలసిన కోటాలో కూడా కావాలంటే పాపం మన ముఖ్యమంత్రిగారు రాజకీయ అధికారం కోసం ఇచ్చినా, ఇస్తారు. వారి నుంచి ఖచ్చితంగా మన కోటా మనకు వచ్చేటట్లు చూస్తారా? మీడియం ఇరిగేషన్ విషయం గురించి చెప్పవలసిన అవసరమే లేదు. నిధుల కేటాయింపు సరిగా లేక ఈ ప్రాంతంలో పెద్ద పనులు చేపట్టలేక పోయారు. చిన్న పనులన్నా చేపట్టి తొందరగా ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయవలసిన అవసరం ఉన్నది. 26 ప్రాజెక్టుల క్రింద ఆన్ గోయింగ్ స్కీమ్స్ వున్నాయి. ట్రైబల్స్ అప్ ల్యాండ్ క్రింద 6 స్కీములు వుంటే, న్యూ స్కీమ్స్ 13, 7వ ప్లాన్‌లో అనుకొన్నారు. ఈ ప్రాజెక్టులకు అయినా నిధులు కేటాయించలేక 20 సంవత్సరాలయినా మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కంప్లీట్ కాలేదు. ఉదాహరణకు చెయ్యేరు ప్రాజెక్టు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్. 20 సంవత్సరాలు అవుతూవున్నా పూర్తి కాలేదు. ఏమయినా అంటే సాంకేతిక లోపాలు అయ్యా అని కాకమ్మ కథలు చెబుతారే కానీ దానిని పూర్తి చేయడానికి మాత్రం ప్రయత్నం చేయడం లేదు. మైనర్ ఇరిగేషన్‌కు 60 కోట్ల రూపాయలు కేటాయించినారు. ఇది బావిలో వేసినట్లే లెక్క. పంచాయతీరాజ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఐ. డి. సి. ఈ మొత్తం నాలుగు డిపార్ట్‌మెంటులు ప్రాజెక్టులకు పప్పులు, బెల్లం పంచినట్లు పంచినారు. ప్రజలు ఇంజనీర్స్ దగ్గరకు రావడం ఇంజనీర్సు ఈ డిపార్ట్‌మెంట్‌కు ఆ డిపార్ట్‌మెంట్‌కు త్రిప్పడం, ప్రజలు వెనక్కుపోవడం

జరుగుతున్నది. ఇంజనీర్లు మాత్రం ఎక్కడయితే కాంట్రాక్టర్‌కు ఇస్తే డబ్బులు ఎక్కువ వస్తాయో ఆలోచన చేసి అక్కడ చెక్ డ్యాములు, ఊట చెరువులు, ఊట కాలువలు త్రవ్వుతున్నారే కానీ నిజంగా ఇరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేసే మైనర్ ఇరిగేషన్ స్కీములు లేవు. ఒకవేళ ఉంటే ఒకటి మంచి స్కీము చూపిస్తే చూచి ఆనందిస్తాము. బావులలో ఊటలు పెరగడం లేదు. చెక్ డ్యాములు మాత్రం కాంట్రాక్టర్స్ జేబులలో, ఇంజనీర్ల జేబులలోను డబ్బుల ఊటలు పెంచుతున్నాయి తప్ప అంతకుమించి ఏమీ జరగడం లేదు. మెయిన్‌టినెన్స్ గ్రాంట్ హెక్టార్ ఒక్కింటికి 50 రూపాయలు చొప్పున కాలువలు, లాకుల రిపేరీలకు ఇస్తున్నారు. అది ఎక్కడికీ చాలదు. కేవలం ఆ డబ్బు ఇంజనీర్లను మెయిన్‌టైన్ చేసే దానికి సరిపోతుంది. అంతకు మించి జరగదు. 9వ ఫైనాన్స్ కమీషన్ 120 రూపాయలు రెకమెండ్ చేస్తే ఇంతవరకు దీనిని గురించి పట్టించుకోలేదు. ఆఫీసర్స్ ఆన్ స్పెషల్ డ్యూటీ అన్నారు. I can say that these Officers are 'Officers on Sarkari Duty'—అంటే ప్రభుత్వాన్ని తప్పుడు దోవ పట్టించే దానికి ఈ శివరామకృష్ణయ్య, హనుమంతరావు, రంగనాథం, మదన్ గోపాల్, ప్రభాకరరావు వున్నారు. మరి ఒక సస్పెండ్ అయిన ఇంజనీర్‌కు పెన్షన్‌కూడా రాకున్నా స్పెషల్ డ్యూటీ అని మా రాయలసీమ కొంప ముంచుతున్నారు ఆయన రక...లుగా వున్నారు. చీఫ్ సెక్రటరీగారు కాబట్టి మెమో ఇచ్చారు, నిన్నగాక ...న్న 1535 మెమో ప్రకారం ఎక్స్‌టెన్షన్ ఇచ్చిన వాళ్లను 5 రోజులలో తీసి వేయుమని అన్నారు. According to Memo No. 1535 action with regard to the termination of the services of the Officers and executi...s and re-employment should be completed within a week and n...newise particulars of the Officers, whose services have been terminated, should be sent to the Finance Department. అది ఇంతవరకు తీసుకొన్నట్లు లేదు. పాపం ఏదో కె. ఇ. కృష్ణమూర్తి మనిషి అని చెప్పి మదన్ గోపాల్‌ను ఇంటికి పంపించినట్లు వున్నారు కానీ మిగతా వారిని మాత్రం అలాగే పెట్టుకొన్నారు.

మరి కరప్షన్ విషయంలో డబ్బులు లేవని ఒక ప్రక్క ప్రాజెక్టులు కట్టకుండా, ఒక ప్రక్క ఏమో వాగ్దానాల వర్షం కురిపిస్తూ మరో ప్రక్క కరప్షన్ గురించి చెప్పవలసిన అవసరమే లేదు. జీ. ఒ. లే ఇచ్చి ప్రభుత్వం డబ్బులు తీసుకుపోతున్నారు. జీ.ఒ.ఎంఎస్ నెం. 124 ప్రకారం కంట్రాక్టర్లు సాంబయ్య, కోటేశ్వరరావు లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ఎత్తిపోతల సొరంగం అనే లిటిగేషన్ పెట్టినారని చెప్పానే—దానికి 100 కోట్ల రూపాయలు అని 5 కోట్ల రూపాయలే ఖర్చు పెట్టారు. 5 కోట్ల రూపాయలు కూడా దిగమ్రింగుతున్నారు. ఆ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ క్రింద కోటేశ్వరరావు, ప్రకాశం డిస్ట్రిక్ట్, మార్టూర్ కాన్స్టిట్యుయెన్సీ. సాంబయ్య పాపం ప్రెసిడెంట్ ఆఫ్ బసవ తారక రామారావు డిగ్రీ కాలేజ్. వీరిద్దరూ కలిసి ఒకరేమో కోటి 50 లక్షల రూపాయలు, ఇంకొకరేమో కోటి 37 లక్షల రూపాయల వర్క్స్ తీసుకొన్నారు. 25 నుంచి 27

కిలోమీటర్లు, 27 నుంచి 30 కిలోమీటర్లు, 43 నుంచి 45, 30 నుంచి 33/35 35/37 కిలోమీటర్ల వరకు 15 శాతం నుంచి దాదాపు 28 శాతం వరకు లెస్ కోడ్ చేసినారు. ఈ పనులు 9 నెలలలో అయిపోవాలి. 9 నెలలలో వారు చేయకుండా ఖాళీగా కూర్చున్నారు. ఎవరయినా వర్క్స్ చేయకపోతే కాన్సిల్ చేస్తారు కానీ, వీళ్లకు మాత్రం ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. సరే పోనీలె ఏదో ఎక్స్‌టెన్షన్ మామూలుగా ఇచ్చారని అనుకొంటే ఎక్స్‌టెన్షన్ ఇచ్చి రేట్లను రివిజన్ చేసినారు. ఇది ఏమి న్యాయమో? పనిచేయకపోతే కాన్సిల్ చేయాలి. పనిష్మెంట్ ఇవ్వాలి. నాగార్జునసాగర్ క్రింద కూడా వారు పొరపాట్లు చేసి వుంటే కాన్సిల్ చేసినారు. అలాంటి కాంట్రాక్టర్లను కాన్సిల్ చేయకుండా ఎక్స్‌టెన్షన్ ఇచ్చి రివిజన్ చేసినారు. దానివలన ప్రభుత్వానికి దాదాపు 60 లక్షల రూపాయల నష్టం వచ్చి వుంటుంది. మరి ఎవరయ్యా ఈ తతంగం చేశారంటే పాపం ఇరిగేషన్ మంత్రికి తెలియకుండానే మామూలుగా ముఖ్యమంత్రిగారి ముద్దుల అల్లుడు, పెద్ద అల్లుడు మంత్రిగారిని బైపాస్‌చేసి ఆ ఫైలును పట్టుకొని రామారావు గారితో స్వయంగా సంతకాలు పెట్టించి తన శిష్యులకు రూ. 60 లక్షల ఆదాయం వచ్చేటట్లు చేసినారు. వారు ఈ జి. ఒ. నే ఇష్యూచేసి ప్రభుత్వం దగ్గర నుంచి డబ్బులు తీసుకు పోతున్నారు. ఇంతకంటే ఘోరాలు చేస్తున్నారు. ఈ డిపార్ట్‌మెంట్‌లో అని చెప్పవలసిన అవసరం లేదు. ఇవన్నీ తమరి దగ్గరకు పంపిస్తాను చూడండి.

ఛైర్మన్ :— మైసూరారెడ్డిగారు సమయం అయిపోయింది. ముగిస్తే బాగుంటుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :— ఇన్షియేట్ చేస్తున్నారండి. ఇంకా మాట్లాడవలసినవి వున్నాయి. అప్పుడే కూర్చోమంటే ఎలాగండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎన్.జీ.ఒ. లు అసెంబ్లీ ప్రెమిసెస్ హాల్ గేటు దగ్గరకు వచ్చి కూర్చున్నారు. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు వస్తామని వాళ్లకు సమయం ఇస్తామని చెప్పారట. వాళ్లు రాలేదని మన గేట్ల దగ్గరకు వచ్చి కూర్చున్నారు. స్పీకర్‌గారిని, ముఖ్యమంత్రిగారిని పిలిపించండి. ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. 2 లక్షల మంది మన గేట్ల దగ్గరకు వచ్చి కూర్చున్నారు.

ఛైర్మన్ :— మీరు సభ దృష్టికి తీసుకువచ్చారు. దాని గురించి పరిశీలిస్తాము. ఇప్పుడే చెప్పి పంపిస్తున్నాను.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— ముఖ్యమంత్రి రామారావు గారు ఫోటోతో ఒక పాంప్లెట్ వేసుకొన్నారు. నిరుటి సంవత్సరంలో 'తెలుగు నాడు తెలుగు వెల్లువలు' అన్నారు. పాపం తెలుగునాడు ఈ రోజు చీకటి వెల్లువలు అధ్యక్షా. 'కోత నిన్నటి మాట' అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో విద్యుత్ కోత అనే మాట వినిపించడం మానివేసిందని

చెబుతున్నారు. పాపము రాజయ్యగారికి ముళ్ళ కిరీటం మీద కూర్చునట్లు వుంటుంది. కరెంటును గురించి చెబుతూ వుంటే విద్యుత్ ఘాతాలు తగులుతూ వున్నాయి.

శ్రీ ఎం. రాజయ్య :— ధన్యవాదాలు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— ధన్యవాదాలు అంటే సరే. ముళ్ళు పీఠం. ముల్లు గుచ్చుకుంటే ఏమిటే అంటే మేము ఏమీ వద్దనము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రంగానికి నిధులు ఎలా కేటాయించారంటే ఇంతకు మునుపు కేటాయించిన ప్రణాళిక నిధులను ఒక సారి చూడండి. అప్పటి యాన్యువల్ ప్లాన్స్ 1966 వ సంవత్సరం నుంచి 1969 వ సంవత్సరం వరకు 41.8 శాతం, 4వ ప్లాన్‌లో 42.5 శాతం, 5వ ప్లాన్‌లో 38 శాతం రెండు యాన్యువల్ ప్లాన్స్‌లో 33 శాతం, 6వ ప్లాన్‌లో 25 శాతం కేటాయిస్తే మొత్తం అప్పుడు ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసే దశలో వున్నాము. ఒక రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రం ఈ రోజు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి బిచ్చం ఎత్తుకోవలసిన దశ ఎందుకు ఏర్పడిందంటే 7వ ప్లాన్‌లో మన వాళ్లు తెలుగు బల్బుకు కేటాయించిన నిధి కేవలం 21 శాతం మాత్రమే. వార్షిక ప్రణాళికలో కేటాయించిన నిధుల పర్సంటేజ్ చూడండి. 1979-80 లో 34 పర్సంట్, 1980-81 లో 29 పర్సంట్, 1981-82 లో 31 పర్సంట్, తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తనువాత 1983-84 లో 16 పర్సంట్‌కు పడిపోయింది. 1984-85 లో 19 పర్సంట్, 1985-86లో 17 పర్సంట్, 1986-87 లో 14 పర్సంట్, 1987-1988 లో 16 పర్సంట్, 1988-89లో 17 పర్సంట్ వుంది. రెండు సంవత్సరాలు పవర్ కట్ అంటూనే దీనికి ఎట్లా అదనంగా నిధులు కేటాయించాలనే విషయాన్ని ఆలోచించడం లేదు. కేటాయించిన నిధులు కూడా సరిగా ఖర్చు పెట్టడం లేదు. బడ్జెటులో చూపేది ఒకటి, ఖర్చు పెట్టేది వేరొకటిగా వుంటున్నది. 1982-83 లో రు. 173 కోట్లు కేటాయిస్తే రు. 140 కోట్లు ఖర్చు పెట్టారు. 1983-84 లో రు. 146 కోట్లు కేటాయిస్తే 143 కోట్లు ఖర్చు పెట్టారు. 1984-85 లో రు. 200 కోట్లు కేటాయిస్తే 163 కోట్లు ఖర్చు పెట్టారు. 1985-86 లో రు. 180 కోట్లు కేటాయిస్తే 160 కోట్లు ఖర్చు పెట్టారు. 1986-87 లో రు. 188 కోట్లు కేటాయిస్తే 180 కోట్లు ఖర్చు పెట్టారు. అంటే 1987 వరకు కేటాయించిన డబ్బులో వందకోట్లు వరకూ ఖర్చు పెట్టలేదు. దీనిని బట్టి విద్యుచ్ఛక్తి రంగం ఎలా నడుస్తున్నదో అర్థం అవుతున్నది. కేటాయింపులు ఇలా వున్నప్పుడు పవర్ కట్ రాదా అని అడుగుతున్నాను. ఇతర రాష్ట్రాలలో విద్యుత్తుకు ఎంత కేటాయించారనేది చూస్తే seventh plan లో మహారాష్ట్రలో 30 పర్సంట్, యు.పి. లో 33 పర్సంట్, ఎమ్.పి. లో 38 పర్సంట్, తమిళనాడులో 35 పర్సంట్, వెస్ట్ బెంగాల్‌లో 31 పర్సంట్, పంజాబులో 50 పర్సంట్, కర్నాటకలో 23 పర్సంట్ అయితే మన రాష్ట్రంలో 21 పర్సంట్ కేటాయించారు. ఈనాడు మనం ఇతర రాష్ట్రం నుండి విద్యుత్ కొనుక్కోవలసిన స్థితిలో వున్నాము. పవర్ కోత పెడుతున్నాము. మేడి పండు

మ॥ 12-5

చూడ మేలిమై యుండును లోన విప్పి చూడ పురుగులుండు అన్నట్లు ప్రభుత్వం చెప్పే మాటలు కూడా అలా ఉన్నాయి. ఉత్పత్తి చూస్తే 1983-84 లో 2,830 మెగావాట్లు వుంటే 1987 కి 3,605 మెగావాట్లకు పెరిగింది. దీనిని మహాఘనతగా చెప్పుకొంటున్నారు గాని నాగార్జున డ్యామ్ క్రింద శ్రీశైలం పవర్‌హౌస్ దగ్గర ఇన్‌స్టాల్ కెపాసిటీ పెంచాము. అంకెలు చూపటానికి పనికి వస్తుంది తప్ప అక్కడ ఉత్పత్తి అయ్యేది ఏమీ లేదు. పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగుతూ ఎవరూ చూడటం లేదని అనుకున్నట్లుంది వీరి సమాచారము. ఒక ప్రక్క పవర్ కట్‌తో ప్రజలు ఇబ్బంది పడుతూవుంటే విద్యుత్ రాష్ట్రంలో వుందని చెప్పడం ఆశ్చర్యంగా వుంది. పవర్ కట్ అని ఒప్పుకోకుండా లోడ్ సెట్టింగ్ అనే పేరు పెట్టారు. ఈ రోజు పవర్ కట్ 30 పర్సెంట్ వుందని ప్రభుత్వం చెబుతున్నా ఏ గ్రామాలలో చూసినా, ఏ పరిశ్రమలలో చూసినా 40 పర్సెంట్ పైననే పవర్ కట్ వుంది. జనరేషన్ స్టేషన్స్‌లో 50 సైకిల్స్ పెట్టవలసింది 45 సైకిల్స్ పెట్టటంవల్ల విద్యుత్ సరిగా రాక మోటార్లు, ఇతర పనిముట్లు కాలిపోతున్నాయి. కావాలని ఓల్టేజ్ తగ్గిస్తున్నారు. ఎంత పవర్ కట్ వుందో రికార్డ్సు మైన్‌టైన్ చేయడం లేదు. ఇలాంటి పనులు చేస్తున్నారు. పొమ్మనలేక పొగపెట్టిన పద్ధతుల్లో వ్యవహరిస్తున్నారు. మన రాష్ట్రాన్ని ఎన్. టి. అర్. గారు (నార్ల తాతారావు) ఏలుతుంటే ఎలక్ట్రిసిటీ బోర్డును నిన్న మొన్నటి వరకు మరో ఎన్. టి. రామారావు ఏలారు. తన స్వంత జాగిరుగా ఏలాడు. నిరుడు పవర్ కట్ గురించి అడిగితే వర్షాభావం వల్ల పవర్ కట్ వచ్చిందని చెప్పారు. ఈ సంవత్సరం ఎందుకు వచ్చిందంటే కన్స్యూమర్స్ పది పర్సెంట్ పెరిగారని చెప్పారు. జనరేషను-వాడకమునకు మధ్య పెద్ద గ్యాప్ వచ్చిందన్నారు.

Is it not the statutory obligation for this Government to give ten per cent connection to the ryots and industrialists? పది శాతం ఉత్పత్తిదారుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే వుంటుంది. గ్రామాలలో రైతులు, బావుల క్రింద వ్యవసాయం చేసుకునేవారు విద్యుత్తు సరిగా సరఫరా కాక చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి భార్యలు వున్నారో లేరో గాని రాత్రులు పొలాలలోనే పడుకుంటున్నారు. కరెంట్ రాగానే మోటారు వేసుకుంటారు. కాసేపు నీళ్లు రాగానే కరెంట్ ఆఫ్ అయిపోతుంది. నీరు వచ్చింది లేదు, పారింది లేదు. ఏ.సి.గదుల్లో కూర్చుని ఆలోచించే వారికి రైతుల
మ॥ 1-00 ఇబ్బందులు తెలియవు. సాయంత్రం 6 గంటల నుండి 11 గంటలవరకు 2 ఫేజులు, 11 గంటల నుండి 6 గంటలు వరకు 3 ఫేజులు, 6 నుండి సాయంత్రం 2 గంటల వరకు 3 ఫేజులు, రెండు నుండి 6 గంటలవరకు కరెంటు లేదు. ఇక్కడ చెప్పేది నాలుగైదు గంటలు కరెంటు వుండదని. కాని అవి అన్ని కలిపి తీస్తే 8 నుండి 10 గంటల వరకు పవర్ కట్ వుంటుంది. ఇటువంటి పరిస్థితుల నుండి బయట పడడానికి ప్రయత్నించేసి బదులు గుడిశెలో కూర్చుని వూరకనే ఉంటే ఎట్లా? ఇది ఎందుకు వచ్చిందంటే థర్మల్ స్టేషన్సుతో హ్యారటి 60:40 మైన్‌టైన్ చేయవలసింది యింతవరకు మైన్‌టైన్ చేయలేదు. థర్మల్ స్టేషన్సు

నిర్మించాలనే ఆలోచన వారికి లేనందున ఇటువంటి పరిస్థితులు వస్తున్నాయి. పరిశ్రమల వాడకందార్ల విషయం వచ్చేసరికి, ఎన్ని మూసివేయబడుతున్నవో చెప్పనవసరం లేదు. పాత పరిశ్రమలు వారే బయటకు పోవాలనుకుంటుంటే నాకేదో టి. వి. ట్యూబుల ఫ్యాక్టరీ కావాలంటున్నాడు, కరంటు లేనిదే ఏమి చేసుకుంటారు టి. వి. ట్యూబ్స్ ఫ్యాక్టరీ. పోతే హై కాస్ట్ పవర్ అని ఈ ప్రభుత్వము అమ్ముతున్నది. ఇతర రాష్ట్రాలనుండి మేము పవర్ కొంటున్నాం, యిది రాత్రిపూట మీకు వస్తుంది. మీ పరిశ్రమదారులకు రాత్రిపూట యిస్తామని చెప్పారు. లెటరు కూడా వ్రాశారు, ఆ లెటరు మీకు పంపిస్తున్నాను-రాత్రిపూట కరంటు యిస్తామని-రాత్రిపూట కరంటు వచ్చేదానికి మేము అక్కడి నుండి కొంటున్నాము అని చెప్పి లైన్ ఛార్జెస్ వేసి 1 ½ టైమ్స్ ఎక్కువ అమ్ముతున్నారు. అంటే ఈ ప్రభుత్వం పవర్ కట్‌ను అడ్డం పెట్టుకొని వ్యాపారం సాగిస్తున్నది. పల్లెటూళ్లలో అయితే దీనిని బ్లాక్‌మార్కెటింగ్, బ్లాక్ హోల్డింగ్ అంటారు. అయితే బ్లాక్‌మార్కెట్ టికెట్స్ అమ్మించుకునే వారికి యింతకంటే మంచి ఆలోచన మరొకటి రాదు. అదే చేస్తున్నారు. కనీసం ఆ పవర్ సప్లయి అయినా చేశారా అంటే లేదు. పారిశ్రామికదారులను ప్రైవేట్ అనే మీటరును కొనుక్కోమన్నారు. మీటర్స్ కొనుక్కోమన్నారు-ఆ ప్రైవేట్ మీటర్స్ కొనుక్కునేదానికి ప్రైవేటు మీటర్స్ కంపెనీస్ పేర్లను కూడ మెన్షన్ చేశారు. ఇండియా మీటర్స్ లిమిటెడ్, మదరాసు, ఇండస్ట్రియల్ మీటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి అనే కంపెనీల పేర్లు కూడ ఇచ్చారు. అక్కడకు పోతే ఎక్కువ రేట్స్‌కు అమ్మారు. కాని ఈ మీటర్స్ తెచ్చుకున్న తరువాత మేము పవర్ యివ్వలేము, మాకు రావడం లేదంటున్నారు. ఇంకొకటి ఏమి చేస్తున్నారంటే, ఒక ఫోన్‌చేసి లోడ్ రిలీఫ్ యివ్వండి అని అడుగుతున్నారు. లెటరు వ్రాసి వారికి ఎక్కువ ధరకు కరంటు యిస్తామని చెప్పి లోడ్ రిలీఫ్ యిమ్మని ఫోన్ చేస్తున్నారంటే అంతకంటే ఘోరం ఇంకొకటి లేదు. ఇది ఎ.పి.ఎస్.ఇ. బోర్డు కాదు, బ్లాక్ మార్కెటర్స్ బోర్డు. ఇక లో-ఓల్టేజ్ విషయానికి వస్తే పవర్ కట్ బ్లాక్ కట్ అయితే లో-ఓల్టేజ్ బ్రౌన్ కట్. రాష్ట్రమంతటా ఈ పవర్ కట్ విశృంఖలంగా రాజ్యం ఏలుతున్నది. లో-ఓల్టేజ్ వల్ల లోడ్ షెడ్డింగ్ చేయవలసి వచ్చిందని మన ప్రభుత్వమువారు అధికారికంగా ప్రకటించారు. ఎందుకు వచ్చింది? తగినటువంటి ట్రాన్స్‌మిషన్ లైన్స్‌కు, ట్రాన్స్‌ఫార్మర్స్‌కు సబ్‌స్టేషన్స్‌కు నిధులు కేటాయించనందున, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను నెగ్లెక్ట్ చేయడం వల్ల ఈదినం ఈ రాష్ట్రములో లో-ఓల్టేజ్ సమస్య వుంది. లో-ఓల్టేజ్ వల్ల పారిశ్రామికులుగాని రైతులుగాని నష్టపోతే, వారు కోర్టుకు పోతే ఈ బోర్డు గతి అధోఃగతి అవుతుంది. థర్మల్ స్టేషను విషయానికి వస్తే వి. టి. ఎస్-2 లో వర్టికల్ బాయిలర్ కావాలని మూడు ఏండ్లు రీసర్చ్ చేసి కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా నైవేలిలో వున్న వర్టికల్ బాయిలర్ లాంటివి తెచ్చిపెట్టారు. ఈ పవర్ కట్ ఎప్పుడో బాగుపడవలసి వుండినది. 1982 లో ఈ ప్రాజెక్టుకు ఇందిరాగాంధీగారు ఫౌండేషను స్టోన్ వేస్తే దానితో పాటు పంజాబులో పెట్టిన రోజర్ ప్రాజెక్టు ఏడవ ప్లానులో పూర్తి అయింది కాని

మన ప్రాజెక్టు మాత్రం పూర్తి కాలేదు. కె. టి. ఎస్. లో ఇన్‌స్టాల్ కెపాసిటీ 100 మెగావాట్లు తక్కువ ఉత్పత్తి అవుతున్నది. దానికి కోల్ హ్యాండిలిం ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసి వుంటే ఆనాడు పది కోట్ల రూపాయల ఖర్చు అయివుండేది. వారి వారికి టెండర్సు రాలేదని, ఆ టెండర్సును క్యాన్స చేసినందున మూడు సంవత్సరాలు అలస్యం చేసినందున 40 కోట్ల రూపాయ నష్టం. ఆ 100 మెగావాట్లు రాకుండా పోయింది.

(ఇంటరప్షన్)

ఇక గ్యాస్ టర్బాయిన్స్ గురించి చెప్పాలంటే, ఎన్.టి.పి.సి. వారికి ఇచ్చాము సరిగా చేయనందున, ఆ ప్రాజెక్టు గురించి కేర్ చేయునందున-జాయిం వెంచర్ అని చెప్పారు. ఇక ముద్దనూరు థర్మల్ స్టేషన్ విషయంలో నిన్న సత్యదూరమైన విషయాలుచెప్పారు. టారిఫ్స్ పెంచారు. ఎయిడ్ మెమోరీస్ ఎ.డి.బి. వారు అడిగారు. ఎ.డి.బి. వారు యిచ్చిన ఎయిడ్ మెమోరీస్ మీ
మ॥ 1-10 పంపిస్తాను. దీనికంత కారణం పాత ఛైర్మన్ శ్రీ తాతారావు గారు. ఇప్పుడ వచ్చిన టి. ఎల్. శంకర్ గారు ఏమైనా చేస్తారా ? నాకు తెలిసినంతవర టి. అంటే ట్రాన్స్‌ఫర్సు, ఎల్. అంటే లెక్చర్సు ఇచ్చే శంకర్‌గారు అ చాలామంది అంటూ ఉంటారు. ఆ పరిస్థితులలో-అనాలోచిత చర్యల వ పవర్ కట్ వచ్చిందని మనవి చేస్తున్నాను. ఊహలు ముఖ్యమంత్రులందరి వస్తూ ఉంటాయి, రాకుండా ఉండవు. కాని ఆ రోజులలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ బట్టి వారు రెండు రంగాలకు అత్యధికంగా నిధులు కేటాయించడం వల్ల వా ఊహలకు కళ్లెములు వేసుకున్నారు. కాని మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి రామారావుగారికి దూరాలోచన లేదు కాని దురాలోచన మాత్రం ఉంద ఆయన ఊహలకు కళ్లెములు లేవు. ఈ రెండు రంగాలకు నిధులు సరి కేటాయించనందువల్ల నిర్వీర్యమై, నిస్తేజమై అనాదరణకు గురై ఈ రోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అయిందనేది గుర్తుంచుకోవాలి. ఈరోజు రాజకీయ అస్థిరతను సృష్టించి దానిని అధిగమించలేక చేతులు ఎత్తుకొ కూర్చున్నారు. అధ్యక్షా! ఒక శ్లోకం చెప్పి నా ఉపన్యాసం ముగిస్తాను.

రాజారాష్ట్ర కృతఃపాపం
రాజపాపం పురోహితః
భర్త చ స్త్రీకృతం పాపం
శిష్యపాపం గురుర్వ్రజేత్ అంటే

King must answer for his people's sins
Priest must answer for his King's sins.
Husband must answer for the wife's sin;
And Guru must answer for his disciple's sins.

ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు మీకు సర్వమంగళం పాడతారని మనవిచేస్త సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. నరసింహారెడ్డి (జనగాం) :—అధ్యక్షా ! అత్యంత ప్రధానమైన ఇరిగేషన్ పద్దు క్రింద 1989-90 సంవత్సర బడ్జెటులో 746 కోట్ల 49 లక్షల 98 వేల రుపాయులు కేటాయింపును ప్రతిపాదించారు. ఈ మొత్తం కేటాయింపు ఇంతక్రితం ప్రకటించిన స్కీములను ప్రారంభించుటకుగాని యిప్పటికే చేపట్టబడిన స్కీములను పూర్తి చేయుటకుగాని దోహదపడదని అభిప్రాయపడుచున్నాను.

మన రాష్ట్రములో వర్షపాతమునుబట్టి సాగు ఉంటుంది. రాష్ట్రములో నీటిపారుదల సౌకర్యముతో 353.831 లక్షల హెక్టార్లు మాత్రమే సాగు అవుతుంది. ఇది మొత్తం భూమిలో 28 శాతము మాత్రమే. వేరే రాష్ట్రాలు-రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లతో పోల్చిచూస్తే మన రాష్ట్రము నీటిపారుదల సౌకర్యాలు కల్పించుటలో చాలా వెనుకబడి ఉన్నది.

మన రాష్ట్రములో మేజరు ప్రాజెక్టులు అయిన నాగార్జునసాగర్ ప్రారంభించబడి 30 సంవత్సరములు, పోచంపాడు ప్రాజక్టు ప్రారంభించబడి 20 సంవత్సరములు గడిచినా ప్రాజెక్టులు పూర్తిగావించబడలేదు. కారణములు ఏమయినప్పటికి నిర్మాణములో జాప్యము జరుగుతున్నది. నీటి ప్రాజెక్టులను శీఘ్రంగా సకాలంలో పూర్తిచేసి సాగు నీటి సౌకర్యాలను నిర్దిష్ట కాలములో అందిస్తామనే ప్రభుత్వ హామీని ఆచరణలో చూపవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజక్టు క్రింద దాదాపు 2 లక్షల ఎకరాలకు పైగా నీరు అందించవలసి ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అంచనా 683 కోట్ల 75 లక్షల రూపాయులు కాగా యిప్పటివరకు 625 కోట్ల 29 లక్షల రూపాయల ఖర్చు పెట్టబడింది. ఇంకా 90 వేల హెక్టార్లు సాగులోకి తీసుకురావలసి ఉంది. టాలెండు భూములకు నీరు అందించుటకు ప్రాధాన్యత ఇచ్చి నిర్మాణము పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలి.

శ్రీరామసాగరు కాలువపై ప్రతిపాదించిన లిఫ్ట్ యిరిగేషను స్కీములను ప్రారంభించకుండా పెండింగులో ఉన్నాయి. కాకతీయ కాలువ రెండవ దశకు ఇంతవరకు కేంద్రముయొక్క అనుమతి లభించలేదు. అనుమతి లభించక పోయినా నిధులు సమకూర్చి రెండవ దశను ప్రారంభించి రెండు లక్షల ముప్పది వేల హెక్టార్లకు నీరు అందించుటకు సత్వర చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

కాకతీయ కాలువ పని 234 కిలోమీటర్ల వరకు పూర్తి అయినది. 234-280 కిలోమీటర్ల మధ్యన పని జరుగుచున్నది. కాలువను 284-347 మీటర్ల వరకు పూర్తి చేస్తే దీనితో 1,98,000 హెక్టార్లకు సాగునీటి సౌకర్యము కలుగుతుంది. శ్రీరామసాగర్ కాలువ కమాండ్ ఏరియా అభివృద్ధి పనులు శీఘ్రగతిని పూర్తి చేయవలసి ఉంటుంది.

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ నిర్మాణము త్వరితగతిని పూర్తి చేయాలి. దీనిని పూర్తి చేయడం ద్వారా రెండు విధముల ఉపయోగం ఉంటుంది. హైదరాబాదు పట్టణానికి మంచినీటి సప్లయి మరియు నల్గొండ జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీటి పారుదల సౌకర్యము ఏర్పడుతుంది. తీవ్ర దుర్భిక్షానికి గురి అవుతున్న మహబూబ్‌నగర్ మెట్ట ప్రాంతాలకు నీరు అందించుటకు జూరాల ప్రాజక్టు నిర్మాణమునకు అదనంగా నిధులు కేటాయించాలని మనవిచేస్తున్నాను.

వరంగల్ జిల్లా వరంగల్ సబ్‌డివిజన్‌లోని మెట్టభూములు-జనగామ, స్టేషన్ ఘనపురం, లింగాల ఘనపురం, బచ్చన్నపేట, మద్దూరు, నర్మెట, చేర్యాల ప్రాంతాలు మరియు నల్గొండ జిల్లాలోని ఆలేరు మరియు భువనగిరి ప్రాంతాలు ఎలాంటి సాగునీటి సౌకర్యాలులేక వర్షాభావముచే గత 15-20 సంవత్సరాల నుండి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. వర్షాభావంవల్ల ఈ ప్రాంతాలు ఎడారిగా మారుచున్నాయని శాస్త్రజ్ఞులు పదే పదే హెచ్చరిస్తున్నారు. ఈ ప్రాంతాలలో తుఫాను వర్షాలు కురిస్తేనే పంటలు పండే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రములో కరువు పరిస్థితులను పరిశీలించుటకు పరిశీలక బృందాలు గ్రామాలలోనికి వెళ్లకుండా జాతీయ రహదారుల వెంట ఉన్న ప్రాంతాలు, చెరువులు మరియు కుంటలను చూడడం కలెక్టర్లు సమర్పించిన నివేదికలను స్వీకరించడము జరుగుచున్నది. 1984లో రాష్ట్రములో ధారుణమైన కరువు పరిస్థితులు ఉన్నప్పుడు దుర్భిక్ష పరిస్థితులను పరిశీలించడానికి గౌరవ ముఖ్యమంత్రితో బాటు స్వర్గీయ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ జనగామకు వచ్చి కొన్ని ప్రాంతాలను పరిశీలించి నీరుకొండ గ్రామములో జరిగిన సభలో శ్రీరాంసాగర్ నుండి ఎత్తిపోతల పథకమును మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. సర్వే జరిపి నివేదికలను జలవనరుల కమిటీకి పంపవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును ఆదేశించింది. ప్రధానమంత్రి ఆదేశమును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం రు. 656 కోట్ల ఎస్టిమేషనుతో ఎగువ ప్రాంతాలకు నీటిపారుదల ప్రతిపాదనలు తయారుచేసి కేంద్ర జలవనరుల సంఘమునకు పంపింది. ఈ పథకము ద్వారా కరీంనగర్‌లో 30 వేల ఎకరాలకు, హుస్నాబాదులో 41 వేల ఎకరాలకు, జనగామలో 30 వేల ఎకరాలకు ఆలేరు మరియు భువనగిరిలో 60 వేల ఎకరాలకు ఉపయోగపడే విధంగా ప్రాజక్టు నమూనా రూపొందించబడింది. పై సాగు భూమిగాక ప్రాజక్టు పూర్తి అయినచో మరో 60 వేల ఎకరాలకు నీరు అందించవచ్చునని తెలుపబడింది.

ఈ ప్రాజక్టు నమూనాను ఈ దిగువ విధంగా ప్రతిపాదించారు.

1. శ్రీరాంసాగర్ తీర ప్రాంతములో హెడ్ రెగ్యులేటరును నిర్మాణము చేయాలి. వరదలు వచ్చినప్పుడు ఈ హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు ప్రవహిస్తుంది.

2. పై హెడ్ రెగ్యులేటరు నుండి 15,467 క్యూసెక్కుల ప్రవాహక శక్తి కలిగిన కాలువను 9 కిలోమీటర్ల దూరములో గల పెద్దవాగు వరకు త్రవ్వాలి.

3. పెద్దవాగుపై పాలెం గ్రామము వద్ద 10.7 టి. యం. సి. నీరు నిలువ చేయగల శక్తిగల బాలెన్సింగు రిజర్వాయరును నిర్మాణము చేయాలి. పెద్దవాగు రిజర్వాయరు నుండి 13 వేల క్యూసెక్కుల ప్రవాహక శక్తి కలిగిన ప్రధాన కాలువను 95 కిలోమీటర్ల వరకు త్రవ్వాలి.

4. పై కాలువ త్రవ్వగా మానేరు నది వరకు వస్తుంది. మానేరు నదిపై కరీంనగరు జిల్లాలోని మల్లాపూరు గ్రామము వద్ద 24.10 టి. యం. సి. నిలువ శక్తిగల రిజర్వాయరును ఏర్పాటు చేయాలి.

5. మానేరు రిజర్వాయరు నుండి 50 కిలోమీటర్ల ప్రధాన కాలువను త్రవ్వి దేవరపల్లి వద్దగల మహదమాడ వాగుపై రిజర్వాయరును నిర్మించాలి.

6. మహదమాడ వాగుపై కట్టబడు రిజర్వాయరు నుండి 150 మీటర్ల ఎత్తు లిఫ్ట్‌ను సూచించారు. లిఫ్ట్ 7 వరుసలు గలిగిన పైపులు (ఒక్కొక్కటి రెండున్నర మీటర్లు వ్యాసము కలిగిన) 41 కిలోమీటర్లు గుబ్బెడ గ్రామము వరకు వేయాలి. అక్కడ నుండి తిరిగి కాలులద్వారా ఘనపురం, ఆలేరు మరియు జనగామ, భువనగిరి ప్రాంతాలకు అందించాలి.

7. ఎత్తిపోతల పథకమునకు 68.5 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కావాలి. ఈ మొత్తం పథకము ద్వారా 2.20 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోతల పథకమునకు సంబంధించి సర్వే మరియు ఫీజిబిలిటి రిపోర్టును కేంద్రమునకు పంపించింది. ప్రాజెక్టు వ్యయం ఎక్కువ అవుతుంది అని కొన్ని వివరాలను కోరుతూ వ్యయం తగ్గించుకొంటూ ప్రత్యామ్నాయ పథకమును రూపొందించమని కేంద్రం ఆమోదించకుండా త్రిప్పి పంపించిందని మనవిచేస్తున్నాను.

సెంటరు సూచనను అనుసరించి ప్రభుత్వం ప్రాజెక్టు వ్యయమును రు. 450 కోట్లకు తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పథకాన్ని రూపొందించింది. ఈ ప్రత్యామ్నాయ పథకమువల్ల ప్రాజక్టు ఉద్దేశింపబడిన ప్రాంతాలు-జనగామ, రఘునాథ్‌పల్లి, ఆలేరు, భువనగిరి ప్రాంతాలకు నీరు రాకుండా మళ్లించారు అని మనవిచేస్తున్నాను.

తగ్గించిన ప్రాజెక్టు వ్యయం రు. 450 కోట్లతో మొదట ఉద్దేశించిన ప్రకారంగా జనగామ, ఆలేరు ప్రాంతాలకు నీరు తీసుకొని రావడానికి అవకాశం వుందని అనుభవజ్ఞులు అయిన ఇంజనీర్లు తెలుపుతున్నారు. ఈ ప్రాజెక్టు పరిశీలనలో వుందని బడ్జెట్‌లో తెలుపబడినది. కరువు కాటకాలకు గురి అవుతున్న రైతుల అభివృద్ధిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని మనవిచేస్తున్నాను. ప్రాజెక్టు నిర్మాణమును మొదట వుద్దేశించిన ప్రకారంగా అమలు జరుపుటకు నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :— అధ్యక్షా ! ఈ రోజు చర్చింపబడుతున్న డిమాండ్లు మన రాష్ట్రానికి, ప్రజలకు ప్రాణప్రదమైనటువంటివి ఈ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే - ప్రధానంగా మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. వ్యవసాయం అభివృద్ధి కావాలంటే విద్యుచ్ఛక్తి, నీరు ఈ రెండూ ప్రాణప్రదమైనటువంటివి. వీటిపై చర్చించే సందర్భంలో - కొన్ని విషయాలు కూలంకషంగా పరిశీలిస్తే - మనం ఎటువైపు వెళ్లుతున్నాము అర్థమవుతుంది ఇప్పటివరకు బచావత్ ట్రిబ్యునల్ పరిధిలోకి వచ్చినవి, ఇతర రాష్ట్రాల పరిధిలోనికి వచ్చిన వాటిని దృష్టిలో పెట్టుకుని నిర్మించుకోవలసిన ప్రాజెక్టుల విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చి, కొన్ని ప్రాజెక్టులకు ఎస్టిమేట్లు తయారుచేసి, ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పడం జరుగుతున్నది. కన్ని ప్రణాళికాబద్ధమైన ఎస్టిమేట్స్ చూస్తే - ఈ బడ్జెటు చూస్తే - రు. 7620 కోట్లు అంచనావేసి, ఈ అంచనాలో ఈ సంవత్సరమునకు రు. 308 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రు. 308 కోట్ల కేటాయింపును ప్రధానంగా - 45 మధ్య తరహా ప్రాజక్టులు, 18 పెద్ద బహుళార్థ ప్రాజెక్టులు కలిపి ఈ రు. 308 కోట్లు కేటాయించడం జరిగింది. రు. 308 కోట్లు అంటే - రు. 7600 కోట్లు అంచనా వేసుకున్నవి, ఇంకా మనం అంచనా వేసుకోనటువంటివి కూడా కలుపుకొని చూస్తే చాలా తక్కువ అని తెలుస్తుంది. మనకు ఒక గమ్యం ఉండాలి - ఆ గమ్యం లేకుండా - గమ్యం లేనటువంటి సాధనకు మన ప్రభుత్వం కార్యక్రమాలు ప్రారంభిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ పుణ్యమా అని, ద్రవ్యోల్బణం ఏర్పడి, రూపాయి విలువ తగ్గిపోతున్న దృష్ట్యా - అయిదు సంవత్సరాలు లెక్కకట్టినా రు. 8000 కోట్లతో ప్రణాళికాబద్ధమైన ప్రాజెక్టులు పూర్తి చేసే అవకాశం ఉంటుంది. గతంలో కేటాయించిన మొత్తాలను కూడా పూర్తిగా వినియోగించుకోలేక పోయామని గత రెండు, మూడు సంవత్సరాల అనుభవం చూస్తే తెలుస్తుంది. ఇటువంటి కేటాయింపులు చేయడం - ప్రణాళికాపరమైన ప్రాధాన్యతలు పెట్టకుండా ఈ రు. 308 కోట్లు కేటాయింపుతో ఎట్లా పూర్తిచేయగలుగుతాము? డిపార్టుమెంట్స్ ఖర్చులుకూడా వున్నాయి - వాహనాల రిపేర్లు ఖర్చులుకూడా వున్నాయి - భవనాల అద్దెలు వున్నాయి - ముంపు భూముల చెల్లింపులు వున్నాయి - కంట్రాక్టర్ల ఇతర కార్యక్రమాలు వున్నాయి - కాబట్టి ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటే ఈ రూ. 308 కోట్లలో భౌతికంగా పనులమీద పెట్టేది రు. 100 కోట్లు కూడా వుండదు. కనీసం ఆ రు. 100 కోట్లుకూడా ఖర్చుపెట్టి దాని ఫలితాలు ప్రజలకు చెందేటట్లు చూస్తున్నామా అంటే - దాదాపు క్రిందటి సంవత్సరం రు. 10 కోట్లు ఖర్చుపెట్టలేక పోయాము - ఎలా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాము? ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోకపోతే - ప్రజలకు సేవచేసే ప్రభుత్వానికి నిర్వచనం ఎట్లా చెప్పాలి? మనం చూస్తున్న వాస్తవ విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కార్యక్రమాలు చేయాలి. ఇందులో లేనటువంటి - నగిరి కాల్వకు - సుజల, సుఫలలాంటి వాటికి కేటాయిస్తే

అభ్యంతరం లేదు. పోలవరంకు రు. 100 కోట్లు అంచనా వేశాము - కానీ ఇందులో ఒక్క పైసాకూడా లేదు. ఇచ్ఛాపురం ఎస్టిమేటు అయిపోయింది, దానికి ఏమీ లేదు, నగిరి కాల్వకు కేటాయింపు ఇచ్చాము. ఇచ్ఛాపురం అవసరం లేదా? దానికి 360 కోట్ల రూపాయలు అంచనా వేస్తే ఒక్క పైసా కూడా ఇందులో పెట్టలేదు. భీమా ప్రాజెక్టు అవసరంలేదా? రు. 35 కోట్లు అంచనా వేశాము - ప్లాన్‌లో వుంది - మొత్తం కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే ప్రాజెక్టుపైన ఒక్క పైసాకూడా కేటాయించకపోవడానికి కారణం ఏమిటి? ఇచ్ఛాపురం, కరీంనగర్, హైదరాబాదులకు నీరు అందించేది ఇటువంటి ప్రాజెక్టులకు కేటాయింపులు లేవంటే - మనం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామా, వెనక్కు తీసుకుపోతున్నామా? కేటాయించింది ఖర్చుపెట్టము, కేటాయించి చేయవలసిన చోట కేటాయించము. ఈవిధంగా చేస్తే మీరు పూర్తిచేయవలసిన ప్రాజెక్టులు ఇంకో అయిదేళ్ళయినా పూర్తికావు. నాగార్జున సాగర్ - బ్రహ్మానందరెడ్డి శంఖుస్థాపన చేసింది ఇప్పటివరకు పూర్తిచేయలేకపోయాము. శ్రీరాంసాగర్ పూర్తిచేయలేకపోయాము - వేల కోట్ల రూపాయాలు ఖర్చుపెట్టినా పూర్తికావడం లేదు. కారణం - ఈనాడు రాష్ట్రంలో వున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరల మూలంగా పూర్తిచేయలేకపోతున్నాము. ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తిచేయడానికి గానీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి గానీ చిత్తశుద్ధితో ఆలోచించడం లేదని అనిపిస్తున్నది. మనంచేస్తున్న కార్యక్రమాలలో చాలా ముమ్మరమైన కార్యక్రమం అయినటువంటి మధ్యతరహా ప్రాజెక్టులు-45 ప్రాజెక్టులకు రు. 50 కోట్లు ఇస్తే రు. 10 కోట్లు ఖర్చుపెట్టాము. మురుగునీరు పథకాలకు రు. 7 కోట్లు ఖర్చుపెట్టాము. పారుదల ప్రాంతాలకు రు. 8 కోట్లు ఖర్చుపెట్టాము. ఈ విధంగా అవసరాలకంటే ఎంతో తక్కువగా ఖర్చుపెట్టడంతో ప్రజలలో వైరాశ్యం ఏర్పడుతున్నది. శ్రీశైలం ఎడమ కాల్వ గురించి మిత్రులు మాట్లాడారు - దానికి సొరంగం ద్వారానా లేక లిఫ్ట్ ద్వారానా అంటూ రెంటి మధ్యా కొట్టుమిట్టాడుతున్నాము. లిఫ్ట్ అయినా సొరంగం అయినా అసలు దానికి డబ్బు అంటూ కేటాయించకపోతే ఎప్పుడు పూర్తిచేస్తాము? దానిని సొరంగం ద్వారా చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే లిఫ్ట్ అంటే ఇంకొక ఇబ్బంది వచ్చే అవకాశం వుంది....

చైర్మన్:— చిన్నమల్లయ్యగారూ, మీరు మాట్లాడవలసింది ఇంకా వుందా?

శ్రీ డి. చిన్నమల్లయ్య:— ఇంకా వుందండి.

చైర్మన్:— అయితే రేపు కంటిన్యూ చేయండి.

సభను రేపు ఉదయం 8.30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1-30 p.m. till 8-30 a.m. on Friday, the 17th March, 1989)